fmpb

# మిత్రుల మిషనరీ సమాచారం

Volume 14 | Issue 9 | సెప్టెంబర్ 2024

కాబట్టి ప్రభువైన యేసు క్రీస్తునందు విశ్వాసముంచిన మనకు అనుగ్రహించినట్లు దేవుడు వారికి కూడ సమానవరము అనుగ్రహించి యుండగా, దేవుని అడ్డగించుటకు నేను ఏపాటివాడను.. అ.కా. *11:17*

## దేవుడు పరిశుద్ధీకరించు అగ్ని



నేనెంతటివాడను
2 సమూ 7:18

### పరిశుద్ధాత్మ క్రియల్ని అడ్డగించుటకు నేను ఏపాటి వాడను ?



# ప్రథమ పంక్తి

## పరిశుద్ధాత్మ చేత నడిపించబడు

"నాపట్ల దేవుని ప్రణాళిక ఏమిటి? నా జీవితంలో, దేవుని ఉద్దేశాలను నెరవేర్చటానికి ప్రయత్నిస్తున్నప్పుడు అనేక అడ్డంకులు ఎందుకు ఎదురవుతున్నాయి? దేవుడు నాకు ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయడానికి నాకు సహాయం చేసేవారు ఎవరైనా ఉన్నారా?" అని నీకు ఎప్పుడైనా అనిపించిందా? ఆత్మీయ ప్రయాణంలో కొనసాగుతున్న మనలోని అనేకమందికి ఏదో ఒక దశలో ఇటువంటి ప్రశ్నలు తలెత్తి ఉంటాయి.

పాత నిబంధన సమయంలో, పరిశుద్ధాత్మ దేవుడు - కొంతమంది వ్యక్తులు, నాయకులు, ప్రవక్తలు, న్యాయధిపతుల పైకి దిగివచ్చి వారి ద్వారా తన ప్రణాళికలను, కార్యాలను జరిగించుకున్నారు (సంఖ్యా 11: 17,25; 27: 18; న్యాయా 15:14; 1 సమూ 10:6,10; 16:13-14). అలాగే, క్రొత్త నిబంధన సమయంలో- మరియ, స్తెఫను, పౌలు, పేతురులు కూడా పరిశుద్ధాత్మతో నింపబడ్డారు అని మనం చదవగలం. ఎప్పుడైతే పరిశుద్ధాత్మ దేవుని నింపుదుల కలుగుతుందో, అప్పుడే ఆ వ్యక్తి గొప్ప కార్యాలను చేయగలడు. లూకా 24:49లో, యోహాను 16:7-8 లలో మనల్ని ప్రోత్సహించడానికి, ధైర్యపరచడానికి సర్వ సత్యంలోనికి నడిపించడానికి, పాపాల గురించి ఒప్పింపజేయడానికి, నీతి మార్గంలో నడిపించడానికి, తీర్పు కొరకు సిద్ధపరచడానికి పరిశుద్ధాత్మను పంపిస్తారని యేసుక్రీస్తు వాగ్దానం చేశారు. అయితే దేవుని ప్రణాళిక నెరవేరకుండా ఆపడానికి అనేకమంది వ్యక్తుల ద్వారా సాతాను కూడా ప్రయత్నం చేస్తూ ఉంటాడు. అయితే దేవుని పిల్లలు పరిశుద్ధాత్మ శక్తి పొందినవారై ముందుకు కొనసాగుతూ ఆయన ప్రణాళికలను పూర్తి చేస్తారు.

మోషేని చంపాలి అనుకున్న ఫరో నుండి దేవుడు అతన్ని కాపాడి ఇశ్రాయేలు ప్రజల కోసం అతన్ని గొప్ప నాయకుడిగా తయారు చేశాడు. ఇశ్రాయేలు జాతి మొత్తానికి గొప్ప ఆశీర్వాదం అయ్యే గొప్ప జీవిత ప్రణాళిక కలిగిన యోసేపును ఆ ప్రణాళిక నుండి తప్పించడానికి అతని సొంత అన్నలే అడ్డంకులు సృష్టించారు, అయితే దేవుడు వాటిని తప్పించి అతనిని తన ప్రణాళిక చొప్పున వినియోగించుకున్నారు. దావీదు పాపం చేసినప్పుడు, పరిశుద్ధాత్మ అతన్ని గద్దించగా అతడు తనని తాను సరి చేసుకున్నాడు, తద్వారా దేవుడు అతన్ని ఆశీర్వదించగా మన రక్షకునికి అతను పితరుడయ్యాడు. ఇక్కడ, యేసుక్రీస్తు కొరకు దేవుని ప్రణాళికకు సాతాను అడ్డుతగిలినా పరిశుద్ధాత్మ శక్తి ద్వారా దేవుని క్రియలు సుసంపూర్ణం చేయబడ్డాయి. తద్వారా ప్రపంచం మొత్తానికి క్రీస్తు ఆశీర్వాదకరం అయ్యాడు.

నేడు మన మిషన్ ఫీల్డ్‌లలో కూడా అనేక అడ్డంకులు, అవరోధాలు ఎదురవుతూ ఉన్నాయి. దేవుని ప్రణాళికను అడ్డుకోవడానికి సాతాను అనేక పరికరాలని వినియోగిస్తున్నాడు. అయితే మనం, మనకు అవరోధులు కలిగించే వారి పట్ల ద్వేషాన్ని కలిగియుండక వారి కోసం ప్రార్థించినప్పుడు పరిశుద్ధాత్మ మనకు విజయాన్ని చేకూరుస్తారు. యుద్ధభూమి వంటి పరిస్థితుల్లో పరిచర్య చేస్తున్న మన మిషనరీలు కొరకూ, వారు తాము ఎదుర్కొంటున్న అవరోధాలు సవాళ్ళను అధిగమించి విజయాన్ని పొందడానికీ, వారి కొరకు ప్రార్థించడం మన కర్తవ్యం. అపవిత్రమైన పాత్రని దేవుడు వినియోగించుకోరు. ఎప్పుడైతే మనల్ని మనం దేవుని కృపకు అప్పగించుకుంటూ, పరిశుద్ధాత్మ దేవుని ద్వారా పవిత్రీకరించబడతామో అప్పుడు దేవుడు మన దేశం, మన జీవితాల పట్ల ఉన్న తన ప్రణాళికలను నెరవేరుస్తారు. పరిశుద్ధాత్మ దేవా! మమ్మల్ని మీ పరిశుద్ధ హస్తాలతో పవిత్రీకరించు. పరిశుద్ధీకరించు.

**- మెర్సీ సెల్విన్**, సమాచార విభాగం

ఆదరణకర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయును.
యోహాను 14:26

**పరిశుద్ధాత్మతో నింపబడాలంటే, ముందుగా స్వయాన్ని తప్పక ఖాళీ చేసుకోవాలి.**

మీరు పరిశుద్ధాత్మశక్తి పొంది, విస్తారముగా నిరీక్షణ గలవారగుటకు నిరీక్షణకర్తయగు దేవుడు విశ్వాసము ద్వారా సమస్తానందముతోను సమాధానముతోను మిమ్మును నింపునుగాక. రోమా 15:13

**పాప ప్రక్షాళనకే మనం పరిమితం కాకూడదు. మనం తప్పక ఆత్మ నింపుదలను పొందాలి. జాన్ ఫ్లెచర్**

సులభమైన పనులు చేయడానికి మనం పరిశుద్ధాత్మతో నింపబడలేదు. అసాధ్యమైన పనులు చేయడానికే ఆయన తన ఆత్మతతో మనల్ని నింపుతారు. - జాయ్స్ మేయర్

## FRIENDS FOCUS

### Our Vision:

స్నేహితుల సౌవార్తిక ప్రార్థనా దళం ఒక స్వదేశీ సంస్థ. భారతదేశంలో సువార్త అందని ప్రజలకు ప్రభువైన యేసు సువార్తను ప్రకటించే ఒక మిషనరీ ఉద్యమం.

### Our Mission:

దేశమంతటా క్రైస్తవ సంఘం పక్షంగా సంఘ స్థాపనకై ఎఫ్.ఎమ్.పి.బి. కృషిచేస్తుంది. ఎఫ్.ఎమ్.పి.బి. వివిధ ప్రజా జాతులకు సంపూర్ణంగా సువార్త ప్రకటన చేస్తుంది. ఈ బృహత్తర లక్ష్యాన్ని సాధించడానికై సంఘాల, సంస్థల, కుటుంబాల, వ్యక్తుల ప్రార్థనా, ఆర్థిక సహకారాన్ని ఎఫ్.ఎమ్.పి.బి. ఆపేక్షిస్తుంది.

For remarks, recommendations and requests
feedbackfmpb@fmpb.org

FRIENDS FOCUS
*A monthly blossom of FMPB*

*Publisher & Editor*
**S. John Berlin**

| SUBSCRIPTION | INDIA | FOREIGN |
|---|---|---|
| Annual | Rs.100 | Rs.600 |
| Life | Rs.1500 | Rs.5,000 |

H.Q: 29, High School Road, Ambattur, Chennai - 600 053
Tel: +91-44-2657 0404 Fax: 2657 3353
Cell: 9444394342
E-mail: info@fmpb.org
Web site: www.fmpb.co.in

**Layout and Preparation:**
Communication Dept., fmpb



# ప్రధాన కార్యదర్శి కలం నుండి...

సువార్త అందని వారికి సువార్త అందించే పరిచర్యలో నాతోటి భాగస్వాములైన మీ అందరికీ శుభాలు

నా ఫోను లో సమయం తెల్లవారుజాము 1:32 అని సూచిస్తూ ఉండగా, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర దివ్యపూర్ మిషను ఫీల్డు నుండి ఈ సంపాదకీయం వ్రాయడాన్ని మొదలు పెడుతున్నాను. ఉదయం నుండి ఇప్పటివరకు 4 మిషన్ ఫీల్డ్‌లను సందర్శించడానికీ గోండా నుండి దివ్యపూర్ వరకు ఉన్న మిషనరీలను కలవడానికీ దేవుడు నాకు కృప చూపారు. ప్రయాణం, ఇతర కార్యక్రమాల ఒత్తిడి ఎంతో ఉంటున్నప్పటికీ మన మిషనరీలను, వారి కుటుంబాల్ని కలిసి వారి యోగక్షేమ,ఇతర సమాచారాన్ని వినడం ఎంతో ఆహ్లాదాన్ని, సంతోషాన్ని కలుగజేసింది.

ప్రతీ సంవత్సరం సెప్టెంబర్ 5వ తారీఖున మనం మన జీవితాలకు దిశానిర్దేశం చేయడంలో ఎంతో కీలక పాత్ర పోషించిన ఉపాధ్యాయుల్ని స్మరించుకుంటూ ఉపాధ్యాయ దినోత్సవాన్ని జరుపుకుంటాం. ఎఫ్ఎంపిబి తొలినాళ్లకు చెందిన ఎక్కువ శాతం నాయకులందరూ ఉపాధ్యాయ వృత్తికి చెందినవారే. వారు ఈ దేశంలోని ప్రతి మూలకూ ఎఫ్ఎంపిబి దర్శనాన్ని తీసుకువెళ్లారు. యవ్వనస్థుల మదిలో యేసుక్రీస్తుతో బంధాన్ని పెంపొందింపజేస్తూ, సువార్తని చేతబట్టి భారతదేశంలోని వివిధ భాగాలకు చేరుకున్నారు ఈ నాయకులు. భారతదేశ అభ్యున్నతికి, ఆత్మీయ రూపాంతరతకు ఇతోధిక కృషి చేసిన ఈ ఉపాధ్యాయులందరికీ ఎఫ్ఎంపిబి కృతజ్ఞతలు తెలియజేస్తోంది. సామెతలు 22: 6 – “బాలుడు నడవవలసిన త్రోవను వానికి నేర్పుము, వాడు పెద్దవాడైనప్పుడు దాని నుండి తొలగి పోడు” అని తెలియజేస్తోంది.

### బెంగళూరు విబిఎస్ పరిచర్యా బృందంతో భేటీ

బెంగళూరు విబిఎస్ పరిచర్య కు చెందిన డైరెక్టర్ గారు మన కార్యాలయానికి విచ్చేసి, మన విశ్వాసులు వారి పిల్లలు విబిఎస్ వనరులను వినియోగించుకునే విధానం గురించి మనతో చర్చించారు.

### ఐఎంఎస్ నాయకులతో భేటీ

ఇండియా మిషనరీ సొసైటీకి చెందిన బోర్డు సభ్యులు మరియు వారి 12 మంది నాయకులు మన కేంద్ర కార్యాలయాన్ని దర్శించి, మన పరిచర్యకు సంబంధించిన వివిధ విభాగాలలో కలిసి పని చేసేందుకు గల సాధ్యాసాధ్యాయాల గురించి చర్చించారు. ఈ భేటీ ఎంతో ఆశీర్వాదకరంగాను ఫలభరితంగానూ జరిగింది.

### మన మిషనరీల గ్రాడ్యుయేషన్

2024 జులై 29వ తారీఖున, ఝాన్సీలో ఉన్న ఎన్ఐఎం నుండి మిషనరీ శిక్షణ పూర్తి చేసుకున్న 10 మంది మిషనరీలు పట్టా తీసుకున్నారు. వివిధ డినామినేషన్ల నాయకులు, విశ్వాసులు మధ్య వీరి స్నాతకోత్సవం జరిగింది. ఈ కార్యక్రమానంతరం ఆయా మిషనరీలు తమకు కేటాయించిన ప్రదేశాలకు వెళ్లి సువార్త ప్రచురించడం ప్రారంభించారు. వీరందరినీ మీ ప్రార్థనల్లో జ్ఞాపకం చేసుకోగలరు.

### నూతన బృందానికి సిసిసి శిక్షణ

శిక్షణ తీసుకుంటున్న మిషనరీ అభ్యర్థులకు చిట్టచివరి బోధనాంశాన్ని తీసుకోవడానికి, వారితో మంచి సమయాన్ని గడుపుతూ వారిని మరింత లోతుగా అర్థం చేసుకోవడానికి నాకు ఎంతో సమయం దొరికింది. ఎఫ్ఎంపిబి పరిచర్య, మన విలువలు, విధివిధానాల గురించి వారితో మరింత లోతుగా మాట్లాడటం జరిగింది.

### మధురైలో ఎన్ఎంసి భేటీ

మధురైలో నాలుగు రోజుల పాటు “ద నేషనల్ మిషన్ కన్సల్టేషన్” వారి ప్రార్థనా సదస్సు నిర్వహించబడింది. వివిధ మిషను సంస్థలకు చెందిన అనేక మంది నాయకులు

అక్కడికి వచ్చి, భారత దేశంలో మిషను పరిచర్యలో నేడు ఎదురౌతున్న సవాళ్లు- తరుణోపాయాల గురించి చర్చించారు.

### అనారోగ్య మిషనరీల సందర్శన

సిఎంసి వెల్లూరులో, అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స తీసుకుంటున్న మిషనరీలను నేను సందర్శించాను. ఈ మిషనరీలందరి కొరకూ నిరంతరం ప్రార్థించవల సిందిగా మిమ్మల్ని కోరుతున్నాను. వీరిలో కొంతమందికి ప్రాణాంతకమైన క్యాన్సర్ వంటి వ్యాధులు కూడా ఉన్నాయి. వీరందరూ, తీసుకోవాల్సినంత చికిత్స తీసుకున్నా, స్వస్థత కనుచూపుమేరలో కనబడటం లేదు. దేవుడు వీరందరినీ ముట్టి స్వస్థపరచునట్లు ప్రార్థించగలరు.

### ఎఫ్ఎంపిబి - యుఎస్ వారి త్రైమాసిక కూడిక

జూమ్ ద్వారా నిర్వహించబడిన ఈ ప్రార్థనా కూడికలో 14 మంది ఎఫ్ఎంబిపి ప్రార్థనా నాయకులు పాల్గొన్నారు. ప్రస్తుతం కొనసాగుతున్న, భవిష్యత్తులో నిర్వహించబోతున్న వివిధ కార్యకలాపాలు, ప్రణాళికల గురించి ఈ సమా వేశంలో చర్చించడం జరిగింది.

### కాన్పూర్ ప్రాంత సందర్శన

కాన్పూర్ ప్రాంతంలోని మిషనరీలను వారి వారి గృహాల వద్ద కలుసుకునే కార్యక్రమంలోని చివరి అంకంలో నేను ఉన్నాను. ఉత్తర ప్రదేశ్ లో పరిచర్య చేస్తున్న మిషనరీలకు భయంకరమైన సవాళ్లు ఎదురవుతున్నాయి. అయినా మన మిషనరీలు ఎంతో అత్యుత్సాహంతో పరిచర్యను కొనసాగి స్తున్నారు. మన పరిచర్య వృద్ధి కోసం తీసుకోవాల్సిన కొన్ని వ్యూహాత్మకమైన నిర్ణయాలు, వివిధ ప్రాంతాల్లో చేయవల సిన మార్పులు వంటి అంశాల గురించి నేను మన మిషనరీలతో చర్చించడం జరిగింది.

### విశ్రాంత మిషనరీలు, గొండా హోం పరిచారకులు సందర్శన.

కాన్పూర్ ప్రాంతాన్ని సందర్శిస్తున్నప్పుడు ఉత్తర భారత దేశంలోని బస్తీలో పరిచర్య చేసిన మన మొట్టమొదటి మిషనరీని కలవడం నాకు ఎంతో సంతోషాన్ని కలిగి ంచింది. నేను మన కార్యాలయంలో హిందీ భాషా శిక్షణను తీసుకున్న తర్వాత, 1989 లో ఈ ప్రాంతాన్ని సందర్శించి అక్కడి జీపు పరిచర్యలో పాల్గొన్నాను. ఈ ప్రాంతంలో పనిచేసిన విశ్రాంత మిషనరీలైన రెవ. పీటర్ హరిరాం దంపతులను బస్తీలోని వారి ఇంటి వద్ద కలిసి వారితో ప్రశస్త సమయాన్ని గడిపాను. అలాగే గోండాలో సుదీర్ఘ కాలం పాటు వాలంటీర్ గా పరిచర్య చేస్తున్న శ్రీ సుందర్ గారిని కూడా కలవడం జరిగింది. నేను సుందర్ గారిని మొట్టమొదటిసారిగా 1988లో చూశాను, అప్పటి నుండి ఆయన మన పరిచర్యలోనే కొనసాగుతూ ఉన్నారు. ఎంతో నిబద్ధతతో పరిచర్య చేస్తున్న ఈ సేవకులందరిని బట్టి దేవుని స్తుతిస్తున్నాను.

### సెప్టెంబర్ నెలలో నిర్వహించబోతున్న కార్యక్రమాల కొరకు ప్రార్థించమని కోరుతున్నాను

మిషనరీల ప్రతిష్టాపనా కార్యక్రమం

సెప్టెంబర్ 2వ తారీఖున, దేవుని కృప వలన గౌరవనీ-యులైన గుజరాత్ సిఎన్ఐ డయోసెస్ బిషప్పు గారు మన మిషనరీలను, సువార్తికులను దైవ పరిచర్యకై ప్రతిష్టించబోతున్నారు. అలాగే డిసెంబర్ 8వ తారీఖున జార్ఖండ్ లో, ఎన్ఇఎల్సి మోడరేటర్ గారు మన మిషనరీల ను, సువార్తికులను దైవ మహిమార్థం ప్రతిష్టించడానికి ముందుకు వచ్చారు. మన పరిచర్యకు ఇతోధిక సహాయ సహకారాలు అందిస్తున్న ఇటువంటి సంఘ నాయకుల ను బట్టి దేవుని ఎంతగానో స్తుతిస్తున్నాను. ఈ రెండు కార్యక్రమాల కొరకు దయతో ప్రార్థించగలరు.

### ఛత్తీస్ఘర్ ఫీల్డు సందర్శన

దేవుని చిత్తమైతే, ఈ నెల మొదటి వారంలో ఛత్తీస్ఘర్ ప్రాంతంలోని మిషనరీలను సందర్శించాలనుకుంటున్నాను.

### అస్సాం సందర్శన

అస్సాం మొబిలైజేషన్ వారు, మన పరిచర్యకు అనేక విధాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నారు. ఈ నెల రెండో వారంలో వారు నిర్వహిస్తున్న ప్రార్థనా కూడికలో మూడు రోజులపాటు ఉండి అక్కడి బోరో బాప్టిస్ట్ చర్చి అసోసియేషన్ వారితో మన సంస్థతో సంబంధ బాంధవ్యాల అవగాహన ఒప్పందాల పై సంతకాలు చేయనున్నాం.

కార్యనిర్వాహక కమిటీ మరియు సర్వసభ్య సమావేశం

ఈ రెండు కార్యక్రమాలు సెప్టెంబర్ 21, 22 తారీకులలో ఒకదాని తర్వాత ఒకటి జరగబోతున్నాయి. ఎంతో

ముఖ్యమైన ఈ రెండు ప్రార్థన్న కూడికల కొరకు దయతో ప్రార్థించగలరు.

### విభాగాధిపతుల ప్రార్థనా కూడిక

సెప్టెంబర్ 24 నుండి 27 తారీకులలో వివిధ విభాగాధిపతుల త్రైమాసిక ఉపవాస ప్రార్థనా కూడిక ఉండబోతోంది.

### ఉన్నత విద్యా కమిటీ వారితో భేటీ


సెప్టెంబర్ 28వ తారీఖున ఉన్నత విద్యా కమిటీ వారు కలుసుకొని మన మిషనరీలలో ఉన్నత విద్యకై దరఖాస్తు చేసుకున్న వారి గురించి నిర్ణయం తీసుకోనున్నారు.

### అన్వేషక కమిటీ

అన్వేషక కమిటీ వారు, దేవుడు చూపించబోయే తదుపరి అధ్యక్షుడు,ఉపాధ్యక్షుడు, నూతన కార్యవర్గ సభ్యులు మరియు 50 క్రొత్త సర్వసభ్య కమిటీ నాయకులకు కోసం కనిపెట్టుకొని ఉన్నారు. అలాగే ఈ కమిటీ వారు వివిధ విభాగాలలో పనిచేసే ఆఫీస్ బేరర్లు కొత్త కార్యనిర్వాహ కమిటీ 50 మంది జనరల్ బాడీ సభ్యుల కోసం ప్రార్థనాపూర్వకంగా పరిశ్రమిస్తున్నారు. సెప్టెంబర్ 22 వరకు జరిగే ఈ నిరంతర ప్రక్రియ ద్వారా దేవుడు తాను ఎంచుకున్న పాత్రను ఆయా ముఖ్యమైన భూమికలు నిర్వహించడానికి, మన సంస్థకు దేవుడిచ్చిన దర్శనాన్ని ముందుకు తీసుకువెళ్లే సభ్యుల ఎంపిక కొరకూ భారంగా ప్రార్థించవలసిందిగా కోరుతున్నాను.

ఎఫ్ఎంపిబి పరిచర్యకు ప్రార్థన మరియు ఇతోదిక సహాయ సహకారాలు అందిస్తున్న మీ అందరికీ వందనాలు తెలి-యజేస్తున్నాను. మిమ్మల్నందరినీ మా ప్రార్థనలో జ్ఞాపకం చేసుకుంటూ ఉన్నాం. సువార్త అందని భారతీయులందరికీ సువార్త అందించేందుకు మీ ప్రార్థనలు మాకు ఎంతో సహాయం చేయగలవు. దేవుడు మీ అందరితో ఉండును గాక.

ప్రభువు పరిచర్యలో మీ సహపరిచారకుడు



**రెవ జాన్ బెర్లిన్ ఎస్.**

# FINANCE DEPARTMENT




## FMPB Bank Account details for sending the offering through online transaction

A/c Name: **FRIENDS MISSIONARY PRAYER BAND**

ICICI - A/c No. 602701216912 - IFS Code ICIC0006027 - Branch: Anna Nagar

**ICICI Bank UPI ID: fmpb01@icici**

SBI - A/c No. 10402752621 - IFS Code SBIN0000987 - Branch: Ambattur

Indian Bank - A/c No. 406157474 - IFS Code IDIB000A599 - Branch: Vijayalakshmipuram, Ambattur

Kindly contact us: **finance@fmpb.org, WhatsApp: 7904648270**

# BARCODE

## facilities to send your offertory

Kindly avail the BARCODE facility also to send your offertory to the ministries of FMPB.

# మానవజాతి అంతటికి దేవుని రక్షణ



*కాబట్టి ప్రభువైన యేసుక్రీస్తు నందు విశ్వాసముంచిన మనకు అనుగ్రహించినట్టు దేవుడు వారికి కూడా సమాన వరము అనుగ్రహించియుండగా దేవుని అడ్డగించుటకు నేను ఏ పాటి వాడనని చెప్పెను - అ. కా. 11: 17*

సున్నతి పొందని అన్యులు పేతురు ద్వారా సువార్త విన్నారని తెలుసుకున్న యెరుషలేములోని అపోస్తలులు, క్రైస్తవులు మొదట కోపోద్రిక్తులయ్యారు (అ.కా. 11:1-3) . ఎప్పుడైతే పేతురు పరిశుద్ధాత్మ ద్వారా తాను పొందిన దర్శన అనుభవాన్ని వివరించి, పరిశుద్దాత్మ కైసరియలో ఉన్న కొర్నేలి ఇంటి వద్ద చేరుకున్న వారి పట్ల తన కార్యాన్ని జరిగించి వారికి బాప్తిస్మం ఇప్పింప చేశారని తెలుసుకుని ఆ సత్యాన్ని వ్యతిరేకించలేక, దేవుని మహిమపరిచారు (అ. కా.11:18). ఆ తర్వాత వారు, అన్యుల పట్ల కూడా దేవుని రక్షణ ప్రణాళికను గ్రహించి దాన్ని స్వీకరించి దేవుని ఆ ప్రణాళికను నెరవేర్చడం కోసం తమ ప్రాణాలను సైతం అప్పగించుకున్నారు. తత్ఫలితంగా అపోస్తుల కార్యాలలో చెప్పబడినట్లుగా సువార్త ప్రపంచమంతటా అతివేగవంతంగా విస్తరించింది.

### దేవుని ప్రణాళికల నెరవేర్పుకై అడ్డుబండల్ని పెకలించడం

మొట్టమొదటి దినాలలో మన పథనిర్దేశక మిషనరీలు జార్ఖండ్ రాష్ట్ర మాల్టోలు, సంతాళుల మధ్య పరిచర్యని ప్రారంభించినప్పుడు, అక్కడి వారి జీవితాలు మార్పు చెందటం ప్రారంభమయ్యాయి. మొదట్లో ఈ మిషనరీలు బాప్తిస్మాలు కోరుకుంటున్న సంతాళులకు బాప్తిస్మాలు ఇవ్వడానికి సంకోచించారు. ఎందుకంటే, వారి ప్రాథమిక ఉద్దేశ్యం సంతాళులకు సువార్త అందించడం మాత్రమే. అయితే పరిశుద్ధాత్మ దేవుని ఆజ్ఞకు, నడిపింపుకు విధేయత చూపి దేవుని విశాల ప్రణాళికను అర్థం చేసుకుంటూ మన మిషనరీలు సువార్తికరణతో పాటు, బాప్తిస్మాలు ఇవ్వడం కూడా ప్రారంభించారు. నేటికి 120000 మంది సంతాళులు దేవుని అంగీకరించి, దేవుని గొప్ప కార్యానికి సాక్షులుగా నిలిచారు.

పేతురుకు కలిగిన పవిత్రమైన, అపవిత్రమైన జంతువుల దర్శనం ఎంతో లోతైన ప్రాధాన్యత కలిగినది. యూదులకు - అన్యులకు మధ్య గొప్ప విభజన ఉన్న ఆ రోజులలో, దేవుడు అందరిపై తన పరిశుద్ధాత్మను కుమ్మరిస్తూ విభజన అనే అడ్డంకిని తొలగించారు. పరిశుద్ధాత్మ దేవుని గొప్ప ప్రణాళికను అడ్డగించడానికి మనం ఏపాటి వారం? కొర్నేలి ఇంటి వద్ద చేరిన వారు పరిశుద్ధాత్మతో నింపబడి బాప్తిస్మం పొందకుండా, క్రైస్తవులతో ఏకం కాకుండా ఎవ్వరూ ఆపలేకపోయారు. ఇది పరిశుద్ధాత్మ నడిపింపు అని గుర్తిస్తూ కొంతమంది మిషనరీలు అన్యుల మధ్యకు సైతం వెళ్లి సువార్త ప్రకటించారు. పాత విధానాలను విడనాడి, ప్రపంచం మొత్తానికీ సువార్త అందించేందుకు వారి విధేయత కొత్త బాటలు వేసింది.

### దేవుని ప్రణాళిక నెరవేర్పుకై విధేయత

ఆధ్యాత్మిక నాయకులకు దాసత్వం,ఆధ్యాత్మిక అణిచివేత యూదుల మానసిక దృక్పథంపై ఎంతో ప్రభావం చూపింది. తమ స్వదేశానికి తిరిగి వచ్చిన యూదులు అన్య దేవతారాధనను విడనాడి మోషే ధర్మశాస్త్రం ప్రకారం, తమ సాంప్రదాయ సాంస్కృతి విధానాలలో దేవుని హత్తుకుని, ఆ ప్రకారమే జీవించడం ప్రారంభించారు.

ఎప్పుడైతే పేతురు శతాధిపతి కొర్నేలీ ఇంటి వద్ద సున్నతి పొందని వారితో కలిసి భోజనం చేయడం ప్రారంభించాడో, అప్పుడు అతను తన క్రియలు దేవుని కృపాసహితమైనవి అని తెలియజేశాడు. పేతురు దేవుని దర్శనం గురించి మాట్లాడుతుండగా అక్కడ వింటున్న వారందరిపై పరిశుద్ధాత్మ నింపుదల కలిగింది, వారు అనేక భాషల్లో మాట్లాడటం ప్రారంభించారు. కొర్నేలి ఇంటి వద్ద జరిగిన కార్యం తన క్రియ కాదనీ, అది పరిశుద్ధాత్మ దేవుని ద్వారా మాత్రమే జరిగిందని పేతురు నొక్కి వక్కాణించాడు. కొంతమంది వ్యక్తులకు సువార్త అందించే భారాన్ని దేవుడు మనకు అనుగ్రహించినప్పుడు, వారి హృదయాలు ఆ సువార్తను స్వీకరించే పని కూడా పరిశుద్ధాత్మ దేవుడే చేస్తారు.

మొదట్లో సువార్తను, పరిచర్యను వ్యతిరేకించిన అనేకమంది ఆ తర్వాత మారుమనస్సు పొందడాన్ని మనం మన మిషన్ ఫీల్డ్‌లలో ఇప్పటికే అనేకసార్లు చూసి ఉన్నాం. పేతురు వలె మనం కూడా పరిశుద్ధాత్మ క్రియలకు విధేయత చూపాలి, అప్పుడు ఫలితాలు అద్భుతంగా ఉంటాయి. "నీ ఆహారమును నీళ్ల మీద వేయుము చాలా దినములైన తరువాత అది నీకు కనబడును" అని ప్రసంగి 11:1 మనకు తెలుపుతుంది.

### దైవచిత్త నెరవేర్పుని,ఆయన భారాన్నీ పంచుకోవడం

దేవునికి ఏ వ్యక్తి, జాతి సంస్థ పైనా పక్షపాతం ఉండదు. అ.కా 10: 34,35లలో పేతురు- "దేవుడు పక్షపాతి కాడని నిజముగా గ్రహించియున్నాను. ప్రతి జనములోను ఆయనకు భయపడి నీతిగా నడుచుకొను వానిని ఆయన అంగీకరించును" అని ప్రకటిస్తున్నాడు. దానితో అన్యుల్ని సైతం రక్షించడం దేవుని చిత్తమై ఉంది అని యూదు విశ్వాసులు గ్రహించవలసిన అవసరం ఏర్పడింది. నేడు, భారతదేశం పట్ల దేవునికి ఉన్న ప్రణాళికను నెరవేర్చడం కోసం స్నేహితుల సువార్తిక ప్రార్థన దళం వారు సుమారుగా 266 నిర్దిష్ట ప్రజా సమూహాలకు సువార్త ప్రకటిస్తోంది.

1 పేతురు 4:10, మనకున్న కృపా వరాలను విశ్వాసంతో దేవుని కృపలో ఇతరులకు ఉపచారం చేయడం కొరకు తప్పక ఉపయోగించాలని సూచిస్తుంది. మన పిలుపు ఏమైనాప్పటికీ, సువార్త అవసరం ఉన్న వారందరికీ సువార్తను తప్పనిసరిగా పంచుకోవాలనే నిబద్ధతను మనం కలిగి ఉండాలి. మన రోజువారీ జీవితంలో దేవుని గురించి తెలియని ప్రజలందరూ మన మిషను క్షేత్రాలై ఉన్నారు, వారికి యేసుక్రీస్తుని పరిచయం చేయటమే మన పని. 2 తిమోతి 4:2 పౌలు-"వాక్యమును ప్రకటించుము. సమయమందును అసమయమందును ప్రయాసపడుము. సంపూర్ణమైన దీర్ఘశాంతముతో ఉపదేశించుచు, ఖండించుము గద్దించుము, బుద్ధి చెప్పుము" అని ఉపదేశిస్తాడు. 1 కొరింథీ 9:16 లో "నేను సువార్తను ప్రకటించుచున్నను నాకు అతిశయ కారణమేమీ లేదు. సువార్తను ప్రకటించవలసిన భారము నా మీద మోపబడి ఉన్నది. అయ్యో! నేను సువార్తను ప్రకటింపకపోయిన యెడల నాకు శ్రమ" అని అంటాడు. ఈ వచనాలు అందరికీ సువార్తను తప్పనిసరిగా ప్రకటించాలి అని మనకి ప్రబోధిస్తున్నాయి.

### సువార్తకు నేను అడ్డుబండగా ఉన్నానా?

అభ్యంతరములు రాకపోవుట అసాధ్యము కానీ అవి ఎవరి వలన వచ్చునో వారికి శ్రమ. లూకా 17:1 . మన భాష, రంగు, కులం లేక సంస్కృతి సాంప్రదాయాలు ఇతరులకు సువార్త అందించడంలో మనకు అడ్డుబండలుగా ఉంటున్నాయా? దేవుడు మనల్ని పరిగణించినట్లు మనము ఇతరులని

పరిగణిస్తున్నామా? అనుదినం మనం దేవుని ప్రేమ, కృప, దయ క్షమాపణలని అనుభవిస్తున్నట్లు మన చుట్టుపక్కల ఉన్న వారు కూడా వాటిని ధారాళంగా అనుభవించేలా చేయగలుగుతున్నామా? క్రైస్తవులమైన మనం మన వ్యక్తిగత జీవితాల్ని, అహాల్ని ఇతరుల ఆత్మీయ ఎదుగుదలకు అడ్డుబండలుగా చేయకూడదు. అంతర్లీనంగా పరిశుద్ధాత్మ శక్తిని పెంపొందించుకోలేనప్పుడు మనం దేవుని కార్యాలను ఏవిధంగానూ పూర్తి చేయలేం. అయితే, దేవుడు మన పట్ల ఎల్లప్పుడూ కఠినంగా వ్యవహరించడు కాబట్టి, క్రీస్తు మనల్ని చేర్చుకున్న ప్రకారం దేవునికి మహిమ కలుగునట్లు మనం కూడా ఒకరినొకరిని చేర్చుకోవాలి (రోమా 15:7). దేవుని పరిచర్యకు మన వ్యక్తిగత ప్రాధాన్యాలు, అలవాట్లు, హోదా లేక స్వనీతి అడ్డుబండగా ఉంటే, పరిశుద్ధాత్ముడు మన ద్వారా పనిచేయరు. మనం, యేసుక్రీస్తుని మాదిరిగా చేసుకుని మన జీవితాల్లోని ప్రతి విభాగంలో అంటే – భాష, నడక, నడత, మన వైఖరులను సరి చేసుకుంటూ అవి ఇతరుల రక్షణకు అడ్డుబండలు కాకుండా చూసుకోవాలి. ప్రియమైన దేవుని బిడ్డలారా, సువార్త ప్రకటిస్తూ, క్రొత్తవిశ్వాసులకు సహాయం చేస్తూ, విశ్వాసంలో బలహీనంగా ఉన్న వారి ఎదుగుదలకు దేవుని హస్తాలలోని ప్రభావంతమైన సాధనాలుగా మనం తప్పక ఉండాలి. దేవుని రక్షణ ప్రణాళిక సుసంపూర్ణంగా నెరవేర్చడం కొరకు మనల్ని మనం దేవునికి సమర్పించుకోవాలి. తద్వారా, ప్రతీ మోకాలు యేసుక్రీస్తు కోసం వంగునట్లు, ప్రతీ నాలుక యేసుక్రీస్తే నిజమైన దేవుడు అని అంగీకరించునట్లు తండ్రియైన దేవుడు మహిమ పరచబడున గాక!

– **రెవ టింగ్యు జెమె,** మిషనరీ జార్ఖండ్.

# మిషన్ ఫీల్డ్‌లో ఉపవాస ప్రార్థన




దేవుని కృపతో 6 సంవత్సరాల తర్వాత తిరుచ్చికి చెందిన 22 మంది ప్రార్థన బృంద సభ్యులం జులై 25 వ తారీఖున మిషన్ ఫీల్డ్ సందర్శనకు బయలుదేరాం. జులై 25వ తారీఖున మేం బర్హర్వ ని చేరుకున్నాం. ఆ రోజు, అమర్‌పద లోని ఫతేహ్‌పూర్ గ్రామంలో "సంఘ ఆధారిత శిక్షణ కేంద్రం"ని దైవ మహిమార్థం ప్రతిష్టించడం జరిగింది. దీన్ని డాక్టర్ గాడ్విన్ ప్రేమ్ సింగ్ గారి కుటుంబం నిర్మించారు. జులై 29 వ తారీఖున, ఆ ప్రాంతంలోని మన హాస్టళ్ళు, డే కేర్ సెంటర్లని సందర్శించి అక్కడి మిషన్ ఫీల్డ్‌లోని పలు ఆత్మీయ కూడికల్లో పాల్గొన్నాం. జులై 30,31 తారీఖుల్లో జార్ఖండ్ మిషనరీలు నిర్వహించిన ఉపవాస ప్రార్థనలో కూడా పాల్గొన్నాం, అది మాకెంతో ఆశీర్వాదకరమయ్యింది. తిరుచ్చికి చెందిన సీనియర్ ప్రార్థనా బృంద నాయకుడైన శ్రీ సాల్మన్ రాజుగారు, వారి భార్య శ్రీమతి ఎస్తేర్ సాల్మన్ రాజు గార్లు కూడా మాతో కలిసి మిషన్ ఫీల్డ్‌లను సందర్శించి అక్కడ జరుగుతున్న పరిచర్యకు సాక్షులుగా నిలిచారు. కఠోర పరిస్థితుల మధ్య మన మిషనరీలు చేస్తున్న నిబద్ధతాభరిత పరిచర్య ను చూసి మేమెంతో చలించిపోయాం. వారికి మరింత ప్రార్థన, ఇతర సహాయ సహకారాలు అందించాలని నిర్ణయించుకున్నాం. ఆగస్టు 3 వ తారీఖు ఉదయం తిరుచ్చి చేరుకున్నాం.

– **రెవ మణి మారన్**, ప్రాదేశిక కార్యదర్శి తిరుచ్చి.

# ఛిల్లి

# ఛిల్లి సంఘ చరిత్ర

## ఘతంపూర్ ఫీల్డు, కాన్పూర్ ప్రాంతం, ఈశాన్య ప్రాదేశిక ఉత్తరభారతం




ఛిల్లి అనే ఈ మధ్యస్థ గ్రామం, ఉత్తరప్రదేశ్ రాష్ట్ర కాన్పూర్ నగర్ జిల్లాలోని ఘతంపూర్ తాలూకాలో ఉంది. ఈ గ్రామ అక్షరాస్యతా శాతం ఉత్తరప్రదేశ్ రాష్ట్ర శాతంతో పోలిస్తే ఎక్కువగానే ఉంది. భారత రాజ్యాంగం పంచా-యతీరాజ్ చట్టం ప్రకారం, ఛిల్లి గ్రామాన్ని ప్రజల చేత ఎన్నుకోబడిన సర్పంచ్ (గ్రామ పెద్ద) పరిపాలిస్తాడు. ఛిల్లి గ్రామంలో షెడ్యూల్ కులాల వారి జనాభా ఎంతో ఎక్కువ గా ఉంటుంది. ఈ గ్రామంలో ప్రస్తుతం షెడ్యూలు తెగలు చెందిన వారు నివసించడం లేదు.

### ప్రారంభ పరిచర్య

1991 మార్చి నెలలో, ఘాతంపూర్ మిషను ఫీల్డు ని పథనిర్దేశక మిషనరీలైన రెవ. అజర్యా రాజ్ కుమార్ గారు, రెవ. రాజా ఎడ్విన్ మోజస్ గార్లు ప్రారంభించారు.1993 ఏప్రిల్ నెలలో పీటర్ హరి రాం గారి ద్వారా ఛిల్లి గ్రామంలో సువార్త విత్తనాలు నాటబడ్డాయి. అయితే ఈ విత్తనాలు 1999 లో, రెవ. సి ఆర్ జార్జ్ గారు మిషనరీగా పరిచర్య చేస్తున్న సమయంలో ఫలభరితమయ్యాయి. ఛిల్లి గ్రామంలో స్థానిక సువార్తికుడైన శ్రీ సురేంద్ర కుమార్ గారు ఔట్రీచ్ పరిచర్య చేస్తూ ఉండేవారు. అలా ఒకరోజు పరిచర్య చేస్తూ ఉన్న సమయంలో ఆయన, ఆ గ్రామంలోని కొంతమంది పిల్లలకు ట్యూషన్ చెప్తున్న శ్రీ రామ్ సాహీ గారి ఇంటి వద్ద ఆగి ఆయనకు యేసుక్రీస్తు గురించిన కొన్ని కరపత్రాలు అందజేయడం జరిగి ంది. శ్రీ రామ్ సాహి గారు ఆ కరపత్రాలను చదివి యేసుక్రీస్తు రక్షణ జ్ఞానాన్ని తెలుసుకున్నారు. ఆ రోజునే అక్కడ కూడి ఉన్న కొంతమంది ఛిల్లీ గ్రామస్తులు కూడా సువార్త విన్నారు.

### మొట్టమొదటి విశ్వాసి శ్రీ రామ్ సాహి గారు

శ్రీ రామ్ సాహి గారిని చిన్ననాటి నుండి ఒక దురాత్మ పట్టిపీడిస్తూ ఉండేది, దాని విడుదల కోసం ఆయన ఎన్నో ప్రయత్నాలు చేయడం జరిగింది. ఆయన సువార్త కరపత్రాలు చదివిన తర్వాత బాప్తిస్మం తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. 2000 సంవత్సరం జనవరి 29వ తారీఖున ఆయన, ఆయన భార్య ఇద్దరూ రెవ. సి ఆర్ జార్జి గారి ద్వారా సూఖాపూర్‌లో బాప్తీస్మం తీసుకున్నారు. ఆ తర్వాత ఆయన ఘాతంపూర్ లో ఉన్న పూరింటిలో జరుగుతున్న చర్చి ఆరాధనకు రావడం ప్రారంభించారు. కొంతకాలం గడిచిన తర్వాత గానీ ఆయనకు ఆ దురాత్మ నుండి విడుదల లభించలేదు. ఇలా జరగటం ద్వారా ఆయన తన తోటి గ్రామస్తులకు తన సాక్ష్యాన్ని పంచుతూ సువార్తను ప్రకటించడం ప్రారంభించారు. ప్రభువు ఆయన జీవితంలో ఎన్నో అద్భుతాలు చేశారు.

అలాగే, శారద అనే మరో మహిళ కూడా 2000 సంవత్సరం సెప్టెంబర్ నెలలో దురాత్మ బారి నుండి విడుదల పొందింది. 2000 సంవత్సరం సెప్టెంబర్ 29వ తారీఖున శారద, బాల గోవింద్ గారు వారి తల్లిగారూ

మరొక 6 గురు ఛిల్లి గ్రామస్తులు ఘూతంపూర్ లోనే శ్రీ జార్జి గారి ద్వారా బాప్తీస్మాలు పొందారు. ఈ విశ్వాసులందరూ ఘూతంపూర్ చర్చి ఆరాధనకి వెళతారు. ఛిల్లి గ్రామ విశ్వాసులందరూ 2000 సంవత్సరం సెప్టెంబర్ నెల నుండి, ప్రతీ ఆదివారం సాయంత్రం మన మొట్టమొదటి విశ్వాసి ఇంటి వద్ద రాత్రి కూడికలకు హాజరయ్యేవారు. విశ్వాసులే అక్కడ రాత్రి కూడికలు నిర్వహించుకుంటూ ఉండేవారు. 2000 సంవత్సరంలో నిర్వహించిన ఆ మొట్టమొదటి ప్రార్థనా కూడికకు 15 మంది హాజరయ్యారు. ఆ తరువాత, ఛిల్లి గ్రామానికి చెందిన 26 మంది గ్రామస్తులు యేసుక్రీస్తుని తమ సొంత రక్షకునిగా అంగీకరించి బాప్తీస్మాలు తీసుకున్నారు.

## సంఘ ఎదుగుదల



**సంఘ పెద్ద శ్రీ రాజేష్ గారు:** మా తల్లి గారు చనిపోయిన తర్వాత నేను తరచుగా జ్వరం బారిన పడుతూ ఉండేవాడిని. చాలా మందులు, చికిత్సలూ తీసుకున్నప్పటికీ నాకు స్వస్థత కలుగలేదు. అప్పుడు నేను, ఈ ప్రపంచంలో నన్ను ఎవ్వరూ స్వస్థపరచలేరు అనే ఆలోచనకు వచ్చేశాను. మా తోటి గ్రామస్తురాలు, విశ్వాసి యైన శ్రీమతి రాణి గారు నాకు ఒక బైబిల్ ని ఇచ్చి దాన్ని చదివి ఆ ప్రకారం జీవించమని తెలిపి ఘూతంపూర్ చర్చికి నన్ను తీసుకుని వెళ్లారు. బైబిల్ పొందిన మొదటి రోజు నేను 3 పేజీలు చదివాను, ఆ రోజు నాకు జ్వరం నుండి కొంత ఊరట లభించింది. అప్పుడు నేను, ఇది పరిశుద్ధ గ్రంథం కాబట్టి దీనికి స్వస్థపరిచే శక్తి కూడా ఉందని నిజంగా విశ్వసించాను. కొంత కాలం తర్వాత నాకు విపరీతమైన జ్వరం వచ్చింది, నా భార్య సలహాతో నేను మరలా బైబిల్‌ను చదవడం ప్రారంభించి, అది నాకు శక్తిని ఇవ్వగలదని నమ్మాను. యేసు గురించి తెలుసుకోవడం కోసం ఒక్క రోజే 40 పేజిలు చదివేశాను. అప్పటికి ఛిల్లి గ్రామంలో సత్సంగ్ ప్రారంభం లేదు కాబట్టి నేను ఘూతంపూర్ లో ఉన్న పూరింటి మందిరానికి వెళ్ళటం ప్రారంభించాను. 2007 సంవత్సరంలో, పాల్ దయాసింగ్ గారి ద్వారా నేను, నా భార్య బాప్తీస్మం పొందాము.

రాంపూర్ గ్రామ విశ్వాసురాలైన శ్రీమతి విజయ్ కాంతి వారి భర్త రజ్జన్ లకు 12 సంవత్సరాలు పాటు పిల్లలు కలగలేదు. ప్రార్థనల ద్వారా శ్రీమతి విజయ్ కాంతి గారు గర్భాన్ని దాల్చి ఒక బాలికకు జన్మనివ్వడం జరిగింది. ఈ సంఘటన ద్వారా అనేకమంది యేసుక్రీస్తు నందు విశ్వాసం ఉంచారు. ఆ తర్వాత ఛిల్లి గ్రామంలో స్థానిక సువార్తికుడైన శ్రీ అనిల్ కుమార్ గారు ఆదివారం ఆరాధనను ప్రారంభించి పరిచర్యను ప్రారంభించారు. 2010లో చర్చిని నిర్మించిన తర్వాత అనేక పాత సంఘాలు ఛిల్లి పాస్టరేటు పరిధిలోకి వచ్చాయి.

## చర్చి స్థలం- నిర్మాణం

2009 జూలై 1 తారీఖున కేంద్ర కార్యాలయ ప్రాంతీయ కార్యదర్శి రెవ రాజాదురై గారి సమక్షంలో, శ్రీ కమలేష్ కుమార్ గుప్తా గారి వద్ద నుండి చర్చి నిర్మాణార్థం స్థలాన్ని కొనడం జరిగింది. ఈ చర్చి పేరు "ప్రభు యేసు మసీహ్ సత్సంగ భవన్". 2010 మార్చి 4వ తారీఖున ఈ చర్చి శంకుస్థాపన ప్రార్థించి ప్రారంభించాము. ఈ చర్చి నిర్మాణం కోసం విశ్వాసులు ఎంతో ప్రయాసపడ్డారు. 2010 అక్టోబర్ 5వ తారీఖున తిరునల్వేలి "ప్రేమ్" కార్యదర్శి గారైన ఇశ్రాయేలు గారి ద్వారా ఈ చర్చి దైవ మహిమార్థం ప్రతిష్టించబడింది. ఆ రోజున నెల్లై గౌరవ మొబిలైజేషన్ కార్యదర్శిగారైన రెవ సెల్వ రాజు గారు దైవ వర్తమానాన్ని అందించారు. ఈ కార్యక్రమానికి- ఎస్ క్రిస్టోఫర్ గారు (యేసు కథ ), వారి బృందం మరియు కేంద్ర కార్యాలయ ప్రాంతీయ కార్యదర్శి గారైన రెవ. రాజదురై గారు వారి కుటుంబీకులు కూడా హాజరయ్యారు. ఈ చర్చి నిర్మాణ సమయంలో ఇక్కడ రెవ పాల్ దయాసింగ్ గారు మిషనరీగా పరిచర్య చేస్తూ ఉన్నారు.

## సంఘం- సమాజం

ఛిల్లి సంఘానికి- మిరన్పూర్, లౌకహ, హుసంగాపూర్, శ్రీనగర్, కమాన్ దాల్పూర్, ఉస్మాన్ పూర్, మధ, బెండ, కుత్బుద్దీన్ పూర్, బెహత, అయోధ్య పూర్, రాంపూర్, నవేది, బంబురాహ, మొగల్పూర్, చౌబేపూర, శివ్దారి, దౌలతాపూర్, ఛిల్లి గ్రామాలకు చెందిన విశ్వాసులు హాజరౌతారు. వీరందరూ పాశ్వాన్, శంఖవార్, చమర్, కోరి, దోబి,పల్ తెగలకు చెందినవారు.




**ఛిల్లి సంఘంలో జరిగిన అద్భుతాలు మరియు ముఖ్యమైన కార్యక్రమాలు.**

- జనవరి 1992- చౌబేపూర్ లో 1992 జనవరి 20వ తారీఖున నిర్వహించిన ఫాలోఅప్ పరిచర్య కు 30 మందికి పైగా హాజరయ్యారు. ఆ ప్రార్థనా కూడిక అనంతరం శ్రీ పరమేశ్వర్ గారు, వారి బంధువులు మన మిషనరీ దగ్గరికి వచ్చి, వారి వద్దనున్న సిగరెట్ పెట్టెలు ఆయనకు అప్పగించి, ఇక ముందు ఎన్నడూ తాము వాటిని ఉపయోగించమని తెలియజేశారు.
- 1996 జనవరి- బాబూరహ గ్రామానికి చెందిన యవ్వనస్తుడైన శ్రీధరంరాజ్ కి మూర్ఛవ్యాధి ఉండేది. ఆ వ్యాధి వల్ల అతను మాటను కూడా కోల్పోయాడు. మన విశ్వాసి శ్రీ బాబూరాం గారు ప్రార్థనకై అతన్ని మన మిషనరీ వద్దకు తీసుకువచ్చారు.అక్కడి వారు ప్రార్థించగా దేవుడు ఆ క్షణమే ఆ యవ్వనస్తునికి మాట అనుగ్రహించారు.
- 2001 ఆగస్టు- స్థానిక సువార్తకుడైన శ్రీ జ్ఞానేంద్ర గారు మరియు మహేందర్ గార్లు మౌగల్పూర్ గ్రామానికి ఔట్రీచ్ కై వెళ్లారు. అక్కడ రాధ 5 సంవత్సరాలుగా పక్షవాతంతో బాధపడుతూ ఉంది. స్థానిక సువార్తికుడు ప్రార్థించగా ఆమె తక్షణమే స్వస్థత పొంది, నడవడం ప్రారంభించింది. దేవునికి స్తోత్రం.
- ఛిల్లి గ్రామానికి చెందిన మన విశ్వాసి శ్రీ రామ్ సాహీ గారి గేదె అస్వస్థతకు గురైంది. అది నోటి నుండి నురగ కక్కుతూ ఉంది. పశువైద్యుడు అక్కడికి రావడానికి ఎంతో సమయం పడుతుంది. ఆ సమయంలో రామ్ సాహి గారు వారి కుమారుడు అర్ధరాత్రి 12 గంటల వరకు ఆ గేదె కోసం ప్రార్థించారు. దేవుడు వారి ప్రార్థనలు విని ఆ గేదెను స్వస్థపరిచారు.
- మార్చి 2003- మన విశ్వాసి పప్పు గారి కుమార్తె కు 4 సంవత్సరాలు వచ్చినా నడవలేకపోతూ ఉండేది. ఒకరోజు ఆ బాలిక ఇక తాను నడవగలనా, లేదా? అని తన తండ్రిని ప్రశ్నించింది. అప్పుడు ఆయన, "-యేసుక్రీస్తు నామంలో నడువు" అని అన్నారు. వెంటనే ఆ బాలిక నడవడం ప్రారంభించింది. దేవునికి స్తోత్రం.
- 2013 ఫిబ్రవరి- మిరన్పూర్ గ్రామానికి చెందిన విజయపాల్ అనే వ్యక్తికి - చేతి, కాలివేళ్ళు వంగిపోయి ఉండేవి. అతనికి మూర్ఛ కూడా వస్తూ ఉండటంతో, అతను సరిగ్గా నడవలేకపోతూ ఉండేవాడు. పైగా అతను చిన్నప్పటి నుంచి చెవిటివాడు కూడా. అంతకు రెండు సంవత్సరాల క్రితం అతను క్రీస్తు ను అంగీకరించి ఛిల్లి గ్రామంలోని ఆరాధనకు క్రమం తప్పకుండా వస్తూ ఉండేవాడు. అతడు చర్చి, చర్చిఆవరణను ఊడుస్తూ, చాపలు పరుస్తూ, చర్చి అంతటిని ఎంతో శుభ్రపరచేవాడు. తన సమ-యాన్ని అంతా చర్చిలోనే గడిపేవాడు. అలా చేస్తూ ఉండగా అతని వంగిపోయిన చేతి, కాళ్ళ వేళ్ళు బాగుపడిపోయాయి. దీని గురించి అతని తల్లి, యేసుక్రీస్తుని అంగీకరించిన నాటి నుండి అతనికి మూర్ఛ వ్యాధి కూడా రావడం లేదని సాక్ష్యం ఇచ్చింది. అతని ద్వారా స్థానిక డాక్టర్ తో సహా మరొక మూడు కుటుంబాలు, యేసుక్రీస్తుని అంగీకరించాయి. దేవునికి స్తోత్రం.

ప్రతి నెలా ఒక బుధవారం రోజున ఛిల్లి చర్చిలో ఉపవాస ప్రార్థన నిర్వహించబడుతుంది, దీన్ని స్థానిక సువార్తికుడు నిర్వహిస్తారు. స్థానిక సువార్తికుడు చేసే ఔట్రీచ్ పరిచర్యలో కొంతమంది స్థానిక విశ్వాసులు కూడా పాల్గొంటారు. ప్రతినెలా మొదటి ఆదివారం బల్లారాధన జరుగుతుంది, దీన్ని స్థానిక సువార్తికుడు లేక మిషనరీ నిర్వహిస్తారు. స్థానిక సువార్తికుడే ఆదివార ఆరాధనను కూడా నడిపిస్తారు. ఛిల్లి గ్రామ చర్చి మొత్తం సభ్యుల సంఖ్య 319. ఈ చర్చిని ఇక్కడ జరిగే కార్యక్రమాలను మీ ప్రార్థనలలో ఎత్తి పట్టుకోగలరు. అలాగే ఈ చర్చి రక్షించబడిన ఆత్మలతో పొంగి పొరల ఎనట్లు కూడా ప్రార్థించగలరు.

# పథ నిర్దేశకులు



## రాబర్ట్ సింక్లైర్

రాబర్ట్ సింక్లైర్ గారు 1883 నవంబర్ 15వ తారీఖున స్కాట్లాండ్ దేశంలోని గ్లాస్గో లో జన్మించారు. అతని తండ్రి శ్రీ జాన్ సింక్లైర్ గారు వృత్తిరీత్యా తాపీ మేస్త్రీ. చిన్న వయస్సులోనే తండ్రిని కోల్పోయిన రాబర్ట్ గారు, ఎన్నో బాధలు సహించి తన తండ్రి వృత్తినే కొనసాగించారు. ఆయన రెండు సంవత్సరాలు పాటు గ్లాస్గో థియొలాజికల్ కళాశాలలో విద్యాభ్యాసం చేశారు. ఆ తర్వాత 1909 మార్చి 3వ తారీఖున ఆయన్ని పాస్టర్ గా నియుక్తుల్ని చేయడం జరిగింది. అదే సంవత్సరం, ఆయన భారతదేశ తమిళనాడులో ఉన్న నాగర్కోయిల్ కు ప్రయాణించడం జరిగింది. 1910లో ఆయన నాగర్కోయిల్ లో ఉన్న తన సంఘంలోనే బెస్సీ గ్రాహం స్మిత్ గారిని వివాహం చేసుకోవడం జరిగింది. ఆ తర్వాత ఆయన్ని మత్తి కోడెకు, ఆ తర్వాత మార్తాడంకు బదిలీ చేయడం జరిగింది. మార్తాడంలో ఆయన 1919 నుండి 1939 వరకు పరిచర్య చేశారు. ఆ సమయంలోనే ఆయన చర్చికి సంబంధించిన అనేక నిర్మాణ బాధ్యతలు చేపట్టారు. అక్కడ ఉన్న ఎల్ఎంఎస్ బాలుర పాఠశాలలోని కొంత భాగాన్ని మరియు బాలికల పాఠశాల మొత్తాన్నీ నిర్మించడంలో ఆయన ఎంతో కీలక పాత్ర పోషించారు. పాఠశాలల సంఖ్య పెరుగుతూ ఉండటంతో, అక్కడ బోధించే ఉపాధ్యాయుల అవసరత కూడా ఎంతో పెరిగింది. అందువలన రాబర్ట్ 1932 మే నెలలో ఉపాధ్యాయ శిక్షణా పాఠశాలను కూడా ప్రారంభించారు. వీరి భార్య అనారోగ్యం పాలవ్వడంతో 1937 జూన్ నెలలో తిరిగి స్కాట్లాండ్‌కు ప్రయాణమయ్యారు. అయితే రెండో ప్రపంచ యుద్ధం కారణంగా ఆయన భారతదేశానికి తిరిగి రాలేకపోయారు. సమర్థుడైన నిర్మాణకుడు శిల్పియైన రాబర్ట్ గారే మార్తాండంలో నిర్మించబడిన "స్టోన్ చర్చి" నిర్మాణ సారథి. ఈ చర్చి, 1933 మే 13న దైవ మహిమార్థం ప్రతిష్ఠించబడింది. ఆయన ఎంతో దయాళుడు మరియు దైవభక్తి గల వ్యక్తి. ఒకానొక సందర్భంలో తన్ను ఎంతో అవమానించిన వ్యక్తిని కూడా క్షమించి, అతనికి ఉద్యోగం ఇచ్చి తన విశ్వాసాన్ని, నిబద్ధతను, దయాళుత్వాన్ని చాటుకున్నారు. ఆయన చర్చి మరియు మార్తాండంలోని సమాజ అభివృద్ధి కోసం ఎంతో అవిశ్రాంతంగా ప్రయాసపడ్డారు. రాబర్ట్ గారు, ఇవాంజెలిస్ట్ బ్యాండ్ మరియు రివైవల్ బ్యాండుల ప్రారంభానికి చొరవ తీసుకుని సువార్త పరిచర్యకు బీజాలు నాటారు. ఆయన అవుట్‌రీచ్ పరిచర్య కోసం ఒక చిన్న బస్సును కూడా కొన్నారు. ఆ బస్సులో ఒక బృందాన్ని ఏర్పరిచి, పులియూన్ విలగం, కాలా చాంతి, అరియాన్ డెన్ను, సెన్నితోతం, కేరళ మొదలైన ప్రాంతాలలో సువార్త పరిచర్య చేశారు. ఆ బృంద సభ్యుల కోసం ఆయన ఒక వయోలిన్‌ను, ఒక మ్యాజిక్ లాంతర్ను కూడా ఏర్పాటు చేశారు. అంతమాత్రమే కాక ఆయన సండే స్కూల్ ను ఏర్పాటు చేసి యవ్వన బిడ్డలకు బైబిల్ కంఠత వచనాలను, నైతిక విలువలను నేర్పించేవారు. మరియు అక్కడ ఒక గాయక బృందాన్ని ఏర్పాటు చేశారు కూడా. ఆయన స్థానిక క్రైస్తవులకు, క్రైస్తవేతరులకు కూడా ఒక గ్రంథాలయాన్ని కూడా ఏర్పాటు చేశారు.

రాబర్ట్ గారి భార్య అయిన బెస్సీ గారు స్థానిక మహిళల స్వయం ఉపాధి సాధనకై వారికి లేసులు అల్లడం నేర్పించారు. అలా అల్లిన లేసులను వివిధ ప్రాంతాలకు ఎగుమతి కూడా చేసేవారు. వాటిని కొన్ని ప్రదర్శనా పోటీలకు పంపించేవారు, అక్కడ అవి అనేక బహుమతులు పొందేవి. స్కాట్లాండ్ కు తిరిగి వచ్చిన తర్వాత రాబర్ట్ గారు స్థానిక సంఘ పాస్టర్ గా వ్యవహరించారు. రాబర్ట్ సింక్లైర్ గారు 1946 సెప్టెంబర్ 12 తారీఖున తన స్వదేశంలోనే మరణించి, ప్రభు సన్నిధిని చేరుకున్నారు.

# మిషనరీ జీవిత చరిత్ర



## పాల్ గోపాలన్
(1961-2004)

### తొలి దినాలు

సహో. పాల్ గోపాలన్ గారు కేరళ రాష్ట్ర త్రివేండ్రంకు దగ్గరలో ఉన్న నెయాట్టిన్ కారా అనే చిన్న పట్టణానికి చెందినవారు. వీరు 1961 ఏప్రిల్ 20వ తారీఖున హైందవ దంపతులకు జన్మించారు. వీరు తన ఇంటి దగ్గర్లోని పాఠశాలలోనే విద్యాభ్యాసం చేశారు. అలాగే, ఆయన తన ఇంటి దగ్గరలో ఉన్న చర్చిలో ఉండే సండే స్కూల్ కు తరచుగా హాజరయ్యేవారు, అక్కడే ఆయన యేసుక్రీస్తు గురించి తెలుసుకున్నారు. ప్రాథమిక, ఉన్నత విద్యను పూర్తి చేసుకున్న తర్వాత ఆయన పాలిటెక్నిక్ కళాశాలలో చేరి రెండు సంవత్సరాల విద్యను పూర్తి చేశారు. ఆ తర్వాత ఆయన ఉద్యోగం నిమిత్తం చెన్నైకి చేరుకున్నారు. చెన్నైలోని పడి లో నివసిస్తూ ఒక ప్రైవేట్ సంస్థలో పనిచేసే తన అన్నగారి ఇంటి వద్ద ఉండేవారు.

### రక్షణ అనుభవం

పాల్ గోపాలన్ గారికి కూడా చెన్నైలోనే ఉద్యోగం లభించడంతో ఆయన అక్కడే నివసించడం ప్రారంభించారు. అక్కడ ఆయనకు కొంతమంది యవ్వన స్నేహితులు పరిచయం కావడంతో, వారితో కలిసి పాపభరిత జీవితాన్ని జీవించడం ప్రారంభించారు. అక్కడ ఆయన్ని అదుపులో ఉంచే తల్లిదండ్రులు లేకపోవడంతో, ఆయన తనకు నచ్చినట్లుగా, ఇష్టానుసారమైన జీవితాన్ని జీవించసాగారు. దానితో నిజమైన సంతోష సమాధానాలు కోల్పోవలసి వచ్చింది. ఈ సమయంలో, ఆ బృందంలో ఉండే ఒక స్నేహితుడు అక్కడి పడి లో ఉన్న సిఎస్ఐ చర్చికి వెళ్లి అక్కడ ప్రార్థనలో పాల్గొంటూ ఉండేవాడు. పాల్ గోపాలన్ గారు కూడా ఆ క్రైస్తవ సహవాసానికి ఆకర్షితులై,అక్కడి ప్రార్థనా కూడికలకు హాజరవ్వడం ప్రారంభించారు. ఆ తర్వాత ఆ సిఎస్ఐ చర్చి ఆదివార ఆరాధనలకు కూడా వెళ్ళడం ప్రారంభించారు. 1984 జులై 29 వ తారీఖున, ఆ చర్చి వారు నిర్వహించిన ఒక ప్రార్థనా కూడిక లో, ఆయన యేసుని తన సొంత రక్షకునిగా అంగీకరించారు.శ్రీ సైమన్ గారు, శ్రీ యోగ రాజు గార్ల సహాయంతో ఆయన ఆత్మీయంగా ఎదిగి, త్వరలోనే సండే స్కూల్ టీచరు అయ్యారు.

### పరిచర్యకు పిలుపు

1985లో ఎఫ్ఎంపిబి వారు చెన్నైలో నిర్వహించిన మిషన్ ప్రార్థనా కూడికలకు హాజరైన గోపాలన్ గారు అక్కడ, మిషను ఫీల్డ్‌లలో ఉండే సవాళ్ల గురించి, సువార్త అంటే ఏమాత్రం తెలియని లక్షలాది మంది భారతీయుల గురించి తెలుసుకున్నారు. ఆ ప్రార్థనా కూడిక వర్తమానికులు ఇచ్చిన పిలుపుకు స్పందిస్తూ లక్షలాది మందికి సువార్త అందించి, వారిని నిత్యత్వం వైపు నడిపించాలని అనేకమంది యవ్వనస్తులు తమ జీవితాలను మిషనరీ పరిచర్యకై సమర్పించుకున్నారు, వారిలో పాల్ గోపాలన్ గారు కూడా ఒకరు. ఈ నిర్ణయం ఆయన జీవితాన్ని ఒక మంచి మలుపు తిప్పింది.

## ఉత్తర భారత దేశ పరిచర్య

ఈ నిర్ణయం తీసుకున్న వెంటనే పాల్ గోపాలన్ గారు 1987 నవంబర్ 3 తారీఖున ఎఫ్ఎంపిబివారు నిర్వహిస్తున్న ఇంటర్వ్యూకు హాజరయ్యారు. అక్కడ ఆయన మిశ్రమ సంస్కృతుల పరిచర్య అభ్యర్థిగా ఎంపికయ్యారు. దానితో ఎఫ్ఎంపిబి వారు ఆయన్ని ఉత్తరప్రదేశ్ రాష్ట్ర అలహాబాద్ దగ్గరలో ఉన్న శివాయత్ మిషనరీ శిక్షణా కేంద్రానికి పంపించడం జరిగింది. శిక్షణానంతరం ఆయన్ని హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రానికి మిషనరీగా పంపడం జరిగింది. ఆ ప్రాంత వాసులు అంతకుముందే ఎన్నడూ సువార్త విని ఉండలేదు. శ్రీ ఎడ్వర్డ్ జ్ఞానముత్తు గారితో కలిసి సహో. పాల్ గోపాలన్ గారు హమీద్ పూర్ ని కేంద్రంగా చేసుకుని తమ పరిచర్యను ప్రారంభించారు. వారు అక్కడ 2 సంవత్సరాలు పాటు పరిచర్య చేసి, అవసరాల్లో ఉన్న వారిని ఆదుకుంటూ, అందరికీ సువార్త అందించారు. పాల్ గోపాలన్ గారు ఎంతో కాలం నుండి అజీర్ణ సమస్యతో బాధపడుతూ ఉండేవారు, అది ఆయనకు తీవ్రమైన కడుపులో నొప్పిని కలిగిస్తూ ఉండేది. రోజురోజుకూ ఆ నొప్పి తీవ్రమవడంతో, ఆయన ఆసుపత్రికి వెళ్లి చికిత్స తీసుకోవడం జరిగింది. అయినా ఆ సమస్య తగ్గకపోవడంతో ఆయన ఆరోగ్యం క్షీణించసాగింది, ఆయన బలహీనమవ్వసాగడంతో, మెరుగైన వైద్యం నిమిత్తం చెన్నైకి తిరిగి రావడం జరిగింది.

## వైవాహిక జీవితం

మంచి ఆసుపత్రిలో చికిత్స తీసుకోవడం వలన, ఆయనకు దేవుని ద్వారా స్వస్థత కలిగింది. ఆయన అనారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని, ఎఫ్ఎంపిబి వారు ఆయన్ని కేరళ రాష్ట్ర త్రివేండ్రంకు బదిలీ చేశారు. అక్కడ ఆయన ప్రమోషనల్ కార్యదర్శిగా బాధ్యతలు స్వీకరించి, ఆ ప్రాంతంలోని క్రైస్తవుల మధ్య ఎఫ్ఎంపిబి దర్శనాన్ని ప్రచురిస్తూ, కొత్త ప్రార్థనా బృందాలను ఏర్పాటు చేయడం ప్రారంభించారు. ఆయన త్రివేండ్రం ప్రాంతంలోని అనేక చర్చిలలో,క్రైస్తవ సమాజాలలో మొబిలైజేషన్ పరిచర్య చేశారు. ఎఫ్ఎంపిబి వారి సహకారంతో ఆయన తల్లిదండ్రులు సహో. పాల్ గోపాలన్ గారికి రెబెక్కాతో వివాహం చేశారు. అప్పటికే ఆమె గుజరాత్ రాష్ట్రంలో మిశ్రమ సంస్కృతుల మిషనరీగా దైవ పరిచర్య చేస్తూ ఉండేవారు. వీరి వివాహం 1993 జూలై 18 వ తారీఖున చెన్నైలో జరిగింది దేవుడు ఈ దంపతుల ను కుమార్తె ఫీబే (లావణ్య) తో ఆశీర్వదించారు.

## చివరి దినాలు

వివాహానంతరం ఈ దంపతులు కొట్టాయంలో ఉన్న మిషనరీ పరిచర్యకు పంపడం జరిగింది. అక్కడ వీరు మిషను పరిచర్యలోని సవాళ్ల గురించి క్రైస్తవ సమాజానికి తెలుపుతూ, అక్కడ ప్రార్థనా కూడికలు నిర్వహిస్తూ, విరాళాలు సేకరిస్తూ ఉండేవారు. ఆ సమయంలో మరలా గోపాలన్ గారికి తీవ్రమైన కడుపు నొప్పి తిరిగి రావడం ప్రారంభమైంది. ఆయన, మరలా చికిత్స తీసుకోవడం మొదలుపెట్టారు. 2004వ సంవత్సరంలో, మెరుగైన వైద్య చికిత్స కోసం ఆయన్ని వెల్లూరులో ఉన్న సీఎంసిలో చేర్చడం జరిగింది. అక్కడ చికిత్స తీసుకుంటూ ఉన్న సమయంలో కూడా ఆయనకు విపరీతమైన కడుపునొప్పి వచ్చేది. అక్కడ చికిత్స అందిస్తున్న డాక్టర్లు, ఆయన రెండు కిడ్నీలూ బాగు చేయలేనంతగా పాడైపోయాయని తెలిపి, తమకు వీలైనంత మంచి చికిత్సను ఆయనకు అందించారు. అయితే ,ఆయన పరిస్థితి ఎంతో దిగజారి పోవడంతో 2024 జూన్ 4వ తారీఖున ఆయన తన భార్యను కుమార్తెను విడిచి ప్రభువు సన్నిధిని చేరుకున్నారు. పునరుత్థాన నిమిత్తమైన ఆయన పార్థివ దేహాన్ని కేరళలో ఉన్న వారి స్వస్థలంలో భూస్థాపన చేయడం జరిగింది. పాల్ గోపాలన్ గారు,ఈ లోకంలో జీవించిన అతి కొద్ది సమయంలోనే దేవుడు తనకిచ్చిన దైవ పరిచర్యని అత్యంత శ్రద్ధాశక్తులతో చేశారు. వీరి భార్య సహోదరి రెబెక్క చెన్నైలో ఉంటూ మొబిలైజేషన్ పరిచర్యను కొనసాగిస్తున్నారు. వీరి కుమార్తె డిగ్రీ పూర్తి చేసి వివాహం చేసుకున్నారు. ఈ కుటుంబాన్ని మీ ప్రార్థనలో జ్ఞాపకం చేసుకోగలరు.

– రెవ. డా. ఈ. రాజన్

# పరిశుద్ధాత్మ



త్రిత్వంలోని తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు (యేసుక్రీస్తు) తో పాటు పరిశుద్ధాత్మను మూడో వ్యక్తిగా పరిగణిస్తాం. క్రైస్తవులుగా, మనం త్రిత్వాన్ని లేక త్రిత్వమైన దేవుణ్ణి ముగ్గురు విశిష్టమైన వ్యక్తులుగాను, ఒకే స్వభావం కలిగిన ఏక దేవునిగాను భావిస్తాం . పేతురు – “మీరు మారుమనస్సు పొంది పాప క్షమాపణ నిమిత్తము ప్రతివాడు సుక్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి. అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు” అని అన్నాడు అ. కా 2: 38.

పరిశుద్ధాత్ముని శక్తి ద్వారా విశ్వాసులు రక్షించబడ్డారు, నింపబడ్డారు, ముద్ర వేయబడ్డారు, పవిత్రీకరించబడ్డారు. పరిశుద్ధాత్ముడు – దేవుని ఆలోచనలను బయలుపరు-స్తాడు, బోధిస్తాడు, సర్వసత్యంలోనికి నడిపిస్తాడు మరియు సంభవించబోయే విషయాల జ్ఞానాన్ని కూడా అందిస్తారు. అలాగే పరిశుద్ధాత్మ, బలహీన సమయాలలో క్రైస్తవులకు సహాయం చేస్తాడు, వారి కొరకు విజ్ఞాపన చేస్తాడు.

**పరిశుద్ధాత్మ దేవుడు:** పరిశుద్ధాత్మ లేక పవిత్రాత్మ, త్రిత్వంలోని మూడో వ్యక్తి . నిత్యత్వంలో తండ్రి ఉండే ఈ ఆత్మ, “బయల ుదేరే”వాడు. యోహాను 15 26. పరిశుద్ధాత్మ, తండ్రి మరియు కుమారులతో సర్వసమానుడు. ఆత్మ (స్పిరిట్) అనే పదం గ్రీకు క్రొత్త నిబంధన పదమైన న్యూమా నుండి అనువదించబడింది.

**పరిశుద్ధాత్ముని క్రియలు:** ఈ పరిశుద్ధాత్మ, ప్రతీ నిజమైన క్రైస్తవునిలో నివసిస్తూ ఉంటారు. సంపూర్ణ విశ్వాసం కలిగిన ప్రతీ క్రైస్తవుని దేహం ఆయనకు ఆలయం( 1 కొరింథి 3:16) . ఆదరణ కర్త లేక సహాయకుడు (గ్రీకు భాషలో,పేరాక్లీట్- సత్యంలోనికి నడిపించువాడు) అని ఆయన వర్ణించబడ్డాడు. ఆత్మ ఫలాలుగా పిలవబడే పరిశుద్ధాత్ముని క్రియా ఫలాలు – ప్రేమ, సంతోషము, సమాధానము, దీర్ఘశాంతము, దయాళుత్వము, మంచితనము, విశ్వాసము, సాత్వికము ఆశానిగ్రహాలు (గలతీ 5: 22). అలాగే పరిశుద్ధాత్ముడు, యేసుక్రీస్తుకు మరియు ఆయన శిష్యులకు ఇచ్చిన రోగాలను స్వస్థపరిచే, మరణించిన వారిని జీవింపజేసిన అనేక సహజ మరియు మానవాతీత ఆత్మ వరాలనూ ఇస్తారు.

ఈ ప్రపంచంలో మరియు విశ్వాసుల జీవితాలలో దేవుని చురుకైన ఉనికి, పరిశుద్ధాత్మ దేవుని ద్వారానే తెలుపబడుతుందని వివరించబడింది. పరిశుద్ధాత్ముడు, వివిధ క్రియలకు ప్రత్యక్ష సంబంధిగానూ మరియు వివిధ పనులకు ముఖ్య భూమిక నూ ఉంటాడు:

**ఆదరణ కర్త / సలహాదారు / సహాయకుడు:** విశ్వాసులకు ఆదరణ మరియు సహాయాన్ని అందించే ముఖ్యమైన కర్త, వనరుగా పరిశుద్ధాత్మ దేవుడ్ని మనం చూడగలం (యోహాను 14:26). కష్టాల్లో లేక అవసర సమయాల్లో విశ్వాసుల పక్కన ఉంటూ, వారికి నడిపింపు, బలం, సహాయాన్ని అందించే వారిగా ఆయన ఉంటాడు.

**బోధకుడు/మార్గదర్శకుడు:** విశ్వాసులు, యేసుక్రీస్తు వారి బోధనల్ని అర్థం చేసుకోవడానికి, వాటి ప్రకారం జీవించడానికి, పరిశుద్ధాత్ముడు వారిని బోధకుడిగాను మార్గనిర్దేశిగానూ ఉంటారు. ఇందుకై ఆయన విశ్వాసులకు వాక్యాన్ని బోధపరు-స్తారు, లేఖన సత్యాలను వారి జీవితాలలో అన్వయింపజేస్తారు.

**పాపపు ఒప్పుదల:** పరిశుద్ధాత్ముడు తరచుగా వ్యక్తులతో వారి పాపాలను ఒప్పించేయడాన్ని మనం తరచుగా చూడగలం. తద్వారా వారిని పశ్చాత్తాపం వైపు నడిపించి దేవునికి దగ్గర చేస్తారు.

**అధికారమిచ్చువాడు:** పరిశుద్ధాత్ముడు, విశ్వాసులైన క్రైస్తవులు, క్రైస్తవ జీవితం జీవించడానికై వారికి ఆత్మవరాలను అనుగ్రహిస్తాడు. తద్వారా వారు దేవుని చిత్త ప్రకారం జీవిస్తూ అందరికీ సేవ చేసేందుకు సన్నద్ధం చేస్తారు.

పరిశుద్ధాత్ముడు మరియు యేసుక్రీస్తు: క్రైస్తవ వేదాంత విజ్ఞానంలో యేసుక్రీస్తు మరియు పరిశుద్ధాత్మ దేవుని మధ్య ఉన్న

బంధమే త్రియేక దేవుని సిద్ధాంతంలో ముఖ్యమైన కేంద్ర భూమికయై ఉంది. దేవుడు, ముగ్గురు విభిన్నమైన వ్యక్తుల ుగా ఉన్నారనీ- వారు తండ్రియైన దేవుడు, కుమారుడైన యేసుక్రీస్తు దేవుడు, పరిశుద్ధాత్మ దేవుడు లుగా ఉన్నప్పటికీ వారు ముగ్గురూ ఒకే దేవుడై ఉన్నారు. ఈ ముగ్గురికీ మధ్య ఉన్న సంబంధాన్ని అర్థం చేసుకోవడంలో బైబిల్ ప్రాథమిక వనరుగా ఉంటూ ఉన్నప్పటికీ, "త్రిత్వం" అనే పదం బైబిల్‌లో ఎక్కడా వినియోగించబడలేదు, ఇది వివిధ లేఖన భాగాల్లో నుండి తీసుకోబడిన అంశం.

**క్రీస్తు బాప్తిస్మం సమయంలో యేసు మరియు పరిశుద్ధాత్ముడు:** పరిశుద్ధాత్మ యేసుక్రీస్తు మధ్య ఉన్న సంబంధబాంధవ్యానికి సంబంధించిన ఎంతో ముఖ్యమైన సన్నివేశం యేసుక్రీస్తు బాప్తిస్మ సమయం. ఈ సన్నివేశంలో, త్రిత్వంలోని ముగ్గురి నీ మనం ఒకేసారి చూడగలం. "యేసు బాప్తిస్మము పొందిన వెంటనే నీళ్లలో నుండి ఒడ్డునకు వచ్చెను. ఇదిగో ఆకాశము తెరవబడెను దేవుని ఆత్మ పావురం వలే దిగి తన మీదికి వచ్చుట చూచెను. మరియు ఇదిగో ఈయనే నా ప్రియ కుమారుడు ఈయన యందు నేను ఆనందించుచున్నానని ఒక శబ్దము ఆకాశం నుండి వచ్చెను" (మత్తయి 3: 16-17).

**పరిశుద్ధాత్మ కై వాగ్దానం:** సిలువ వేయడానికి ముందు యేసు, పరిశుద్ధాత్మ దేవుని రాకడ గురించి తన శిష్యులకు వాగ్దానం చేశారు. "నేను తండ్రిని వేడుకొందును మీ యొద్ద ఎల్లప్పుడూ ఉండుటకై ఆయన వేరొక ఆదరణ కర్తను అనగా సత్య స్వరూపియగు ఆత్మను మీకనుగ్రహించును.. ఆయన మీతో కూడా నివసించును మీలో ఉండును" (యోహాను 14 :16-17).

పరిశుద్ధాత్ముని క్రియలు: తాను పరలోకానికి ఎక్కిన తరువాత పరిశుద్ధాత్ముడు వచ్చి విశ్వాసులకు శక్తిని ఇస్తూ వారిని నడిపిస్తారని యేసు వివరించారు. "నేను మీతో సత్యము చెప్పుచున్నాను. నేను వెళ్ళిపోవుట వలన మీకు ప్రయోజనకరము. నేను వెళ్ళని యెడల ఆదరణ కర్త మీ వద్దకు రాడు. నేను వెళ్లిన యెడల ఆయనను మీ వద్దకు పంపుదును (యోహాను 16:7).


**గొప్ప ఆజ్ఞ:** యేసుక్రీస్తు ఇచ్చిన గొప్ప ఆజ్ఞలో, ఆయన తన శిష్యులకు తండ్రి కుమార పరిశుద్ధాత్మల నామములో బాప్తిస్మం ఇవ్వాలని ఆజ్ఞాపిస్తూ త్రిత్వంలోని ముగ్గురు వ్యక్తుల ఐక్యత గురించీ నొక్కి వక్కాణించారు. "కాబట్టి మీరు వెళ్లి సమస్త జనులను శిష్యులనుగా చేయుడి. తండ్రి యొక్కయు కుమారుని యొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మం ఇవ్వుడి" మత్తయి 28 :19.

**పెంతుకొస్తు:** యేసుక్రీస్తు వారి వాగ్దాన నెరవేర్పు, పెంతెకొస్తు దినాన శిష్యులందరి పైన పరిశుద్ధాత్ముడు శక్తివంతంగా దిగివచ్చారు. పెంతుకొస్తను పండుగ దినము వచ్చినప్పుడు అందరూ ఒకచోట కూడియుండిరి. అప్పుడు వేగముగా వీచు బలమైన గాలి వంటి యొక ధ్వని ఆకాశం నుండి అకస్మాత్తుగా వారు కూర్చుండియున్న ఇల్లంతయు నిండెను. మరి యు అగ్నిజ్వాలల వంటి నాలుకలు విభాగింపబడినట్లుగా వారికి కనబడి, వారిలో ఒక్కొక్కరి మీద వ్రాలగా పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మవారికి వాక్ శక్తి అనుగ్రహించిన కొలది అన్యభాషలతో మాటలాడ సాగిరి (అ.కా. 2:1-4 )

మన జీవితంలో, పరిశుద్ధాత్ముని 10 పాత్రలు

విశ్వాసుల జీవితాలలో పరిశుద్ధాత్ముడు ఈ క్రింది తెలుపబడిన పనులు చేస్తూ 10 ముఖ్యమైన పాత్రలు పోషిస్తారు.

1. పరిశుద్ధాత్ముడు మనకు బోధకునిగా ఉంటూ, మనకు అనేక విషయాల్లో సహాయం చేస్తూ, అనేక అంశాలను జ్ఞప్తికి తెస్తారు ( యోహాను 14:26)
2. ఆయన, లోక పాపాల విషయంలో మనలను పశ్చాత్తాపానికి గురిచేస్తారు (యోహాను 16: 7-8)
3. పరిశుద్ధాత్ముడు, విశ్వాసులలో నివసిస్తూ వారిని నింపుతారు (1 కొరింథీ 3:16).
4. ఆయన, బుద్ధి-జ్ఞాన, శక్తి, భవిష్యత్తు ప్రవచనాలకు కర్త (1 కొరింథీ 2:10-11, అ. కా 1:8, ఎఫెసీ 1:17-20)
5. ఆయన, సర్వసత్యంలోనికి నడిపిస్తారు మరియు భవిష్యత్తులో సంభవించనున్న వాటి జ్ఞానాన్ని మనకు ఇస్తారు (యోహాను 16:13-15,యోహాను 16:13).
6. పరిశుద్ధాత్ముడు, విశ్వాసులకు ఆత్మ ఫలాలను ఇస్తారు (1 కొరింథీ 12:7-11)
7. ఆయన, విశ్వాసుల జీవితాలకు ముద్రయై యున్నారు (ఎఫెసీ 1: 13)
8. ఆయన, మన బలహీనతలలో మనకు సహాయకారిగా ఉంటూ, మన కొరకు విజ్ఞాపనలు చేస్తారు (రోమా 8: 26- 27)
9. ఆయన, విశ్వాసులను నూతనీకరిస్తూ, వారికి నిత్యజీవాన్ని అనుగ్రహిస్తారు (రోమా 8:10-11)
10. పరిశుద్ధాత్ముడు, మనల్ని పవిత్రీకరిస్తూ మనం మన జీవితాలలో మంచి ఫలాలు ఫలించేలా చేస్తారు (గలతీ 5:16-21)


FMPB
NAVODAYA TEAM
EN
FUEGO
Is not this a brand plucked out from the fire? - Zec 3:2
YOUTH CAMP
10th Oct 10 am - 12th Oct 5 pm 2024
MUSIC
GAMES
WORKSHOPS
MISSIONS
SPEAKERS
JAMES EBENEZER
Pastor - One Church - Mumbai
PHILIP CHERIAN
Formations Ministry, Vellore
PRIYA ARISTOTLE
Advocate on Record - Supreme Court - Delhi
RAVI RATHOD
FMPB - Missionary - Bihar
15+
REGISTER
Registration Fee
Rs. 800/-
LOCATION
CONVENERS
P.J. Ramya Raju & Shanti
7708836465, 9444333072
VENUE
Cedar School Campus
(formerly AMG)
Bhimili - Visakhapatnam
For further details Contact
Jacob Raj Kumar 9849340295
Vanya Francis 8142311923
John Jacob 9885226616

1 సెప్టెంబర్ ఆదివారం

పుట్టిన రోజు
విన్సెంట్ ప్రేమరాజ్

# జమ్మూ కాశ్మీర్

## నౌషేరా

### సియాన్లుంతంగ్ జౌ & లింగ్నేయిహోయ్, సాయిక్ శుభాని & ఎమి బ్యాక్యా

ఇద్దరు వ్యక్తులు ప్రభువును రక్షకునిగా అంగీకరించారు. జోగానప్పూర్ మరియు బట్టూ గ్రామాలలో మొదటిసారిగా సువార్త ప్రకటించబడింది . జీసస్ ఫిల్మ్ 20 చోట్ల ప్రదర్శించబడింది. ఆత్మ విజేతల శిక్షణ వల్ల విశ్వాసులు వారి బంధువులకు సువార్త ప్రకటించడానికి సిద్ధపడుతున్నారు. హెర్మగిరి గ్రామంలో నూతన ఆదివారం ఆరాధన కార్యక్రమం ప్రారంభమైంది.

కాన్సర్ నుండి త్రివేందర్ సింగ్, కుడిచేయి పనిచేయకుండా ఉన్న వైత్రిదేవి మరియు తలతిరగడంతో ఇబ్బంది పడుతున్న బోలి దేవి స్వస్థత కొరకు. తప్పుడు బోధకుల కారణంగా విశ్వాసులు తమ విశ్వాసం నుండి జారిపోకుండా. జాజోరీ ఫీల్డ్‌లో సువార్త ప్రకటనను వ్యతిరేకిస్తున్న వారి కొరకు. విశ్వాసుల పిల్లలు అర్చన, కలా, సజన్ మరియు సాక్షికి మంచి జీవిత భాగభవిష్యత్ జీవితాలకు తగిన నమ్మకమైన జీవిత భాగస్వాములను కనుగొనగలరు.

# హిమాచల్ ప్రదేశ్

## నెర్వా

### ఇమ్మాన్యుయేల్ సంగీత

పాన్‌గల్ గ్రామంలో తొలిసారిగా నిర్వహించిన విబిఎస్‌లో 11 మంది పిల్లలు పాల్గొన్నారు. కొంతమంది మతఛాందసవాదులు పరిచర్యకు వ్యతిరకంగా ప్రణాళికలు రచించడానికి సిద్ధపడుతున్న కూడిక అనుకోని విధంగా రద్దు చేయబడింది. మిషనరీ కుటుంబం పరిచర్య ముగించుకుని రాత్రి ఇంటికి తిరిగి వస్తున్నప్పుడు పులి నుండి కాపాడాడు. వ్యతిరేకతల మధ్య నారాయణ్ సింగ్ గృహ ప్రతిష్ట కార్యక్రమాన్ని ప్రభువు నామ మహిమార్థం జరిగించాడు.

నెర్వా గ్రామంలో సువార్త పంచుకుంటున్న స్వతంత్ర మిషన్ కార్యకర్తను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ ప్రాంతంలో పరిచర్య చేస్తున్న చెన్నై నుండి వచ్చిన మిషనరీ కుటుంబాన్ని నిర్బంధించమని పోలీసులకు ఒక పిటిషన్ ఇవ్వబడింది. ఈ పరిస్థితుల్లో ప్రభువు కార్యం కొరకు ప్రార్థించండి. బిప్లా గ్రామానికి చెందిన కిరణ్ భార్య దుష్టశక్తుల నుండి విడిపించబడాలి. డంగ్లాజ్ గ్రామ విశ్వాసులు తమ పాత విశ్వాసంలోకి తిరిగి రావాలని బలవంతచేయబడుతున్నందు ప్రభువు వారిని బలపరచునట్లు. క్రైస్తవ విశ్వాసాన్ని వ్యతిరేకిస్తున్న వారి మారుమనస్సు కొరకు. రాబోయే రోజుల్లో సాపాల్ , జిగ్నివాల్ మరియు గుప్పి గ్రామంలో సువార్త ప్రకటన కోసం. ఈ ప్రయత్నాలు విజయవంతం కావాలని మరియు విశ్వాసులు ఆదివారం ఆరాధనకు హాజరవ్వడానికి ప్రాముఖ్యత ఇవ్వాలని ప్రార్థించండి.

## 2 సెప్టెంబర్
సోమవారం

**పుట్టిన రోజు**

శ్రీమతి అంజనా మసీహ్ సత్యప్రకాష్

## రాంపూర్

### డా జపావో & ఫ్లోరెన్స్ లాంవుంగ్

బౌద్ధ మతానికి చెందిన కన్నారి గ్రామానికి చెందిన తేజ్మిన్ చర్చి ఆరాధనకు వస్తున్నారు. తన సిబ్బంది అకస్మాత్తుగా ఉద్యోగం మానేయడంతో, రెస్టారెంట్ నడుపుతున్న దాల్మియా మూడు రోజులు వ్యాపారాన్ని మూసివేయవలసి వచ్చింది. అయితే కొత్త వనరులను కనుగొని తన వ్యాపారాన్ని కొనసాగించడానికి ప్రభువు అతనికి సహాయం చేశాడు. గొల్తీ గ్రామానికి చెందిన రుంజియా పొలంలో స్పృహ తప్పి పడిపోయినప్పుడు, ఆమె కుమారుడు వెంటనే స్థానిక సువార్తికుని సంప్రదించి ప్రార్థన చేయగా రుంజియా తిరిగి స్పృహలోకి వచ్చింది.

తేజ్మిన్ సోదరుడు రాజేష్ కిడ్నీ వ్యాధి నుండి కోలుకోవాలని. అభిప్రాయబేధాలతో ఉన్న రాంకలి కుటుంబంలో శాంతి నెలకొనాలని. అమాయకులను తన కబంధ హస్తాల్లో ఉంచుకున్న జ్యోతిష్యుడు విల్లిదత్ కోసం. సువార్తను ఇతరులకు పంచుకోడానికి భయపడుతున్న విశ్వాసులను ప్రభువు బలపరచునట్లు.

## థానేదార్

### జెబర్సన్ & గాయత్రి

20 గ్రామాల మీదుగా ప్రార్థన నడక నిర్వహించారు. ఆదివారం ఆరాధన తర్వాత నిర్వహించిన వయోజన అక్షరాస్యత కార్యక్రమానికి గ్రామస్తుల పెద్ద సమూహం హాజరవుతుంది. పల్లపట్టి గ్రామానికి చెందిన ఆయేషా దుష్టశక్తుల నుంచి విముక్తి పొందింది. చర్చి పెద్దల ఆధ్యాత్మిక వృద్ధి శిక్షణ ప్రతి నెల 2 వ మరియు 4 వ వారంలో నిర్వహించబడుతోంది.

పల్లాటి, నమ్మల గ్రామంలో రాత్రి ప్రార్థనా సమావేశాలు ప్రారంభించబడాలి. కొత్తగా విశ్వాసంలోకి వచ్చిన 8 మంది వ్యక్తులు ఆధ్యాత్మికంగా ఎదగడానికి. తమ 6 ఏళ్ల కొడుకును పోగొట్టుకున్న అన్మోల్ కుటుంబం ఓదార్పు కొరకు. సువార్త పరిచర్యకు స్థానిక సువార్తికుల అవసరత కొరకు ప్రార్థించండి.

## రెకాంగ్పియో

### ఎ. శంకర్ & రూత్ మేరి

మీరా ప్రభువును తన రక్షకునిగా అంగీకరించింది. భీమాదేవి, బింద్రా చర్చికి రావడం మొదలపెట్టారు. 4 గ్రామాలలో సువార్త ప్రకటించబడింది మరియు మరో 2 గ్రామాలలో సువార్త పరిచర్య నిర్వహించబడింది. చాలా కాలంగా పక్షవాతంతో బాధపడుతున్న పవన్‌కుమార్‌కు వైద్యం అందినందుకు ఇప్పుడు నడవగలుగుతున్నారు.

రమేష్, రోషన్, కర్మన్‌సింగ్, పూనల్ తమ క్రైస్తవ విశ్వాసాన్ని బహిరంగంగా ప్రకటించునట్లు. హీరా, దినేష్ మరియు బగత్‌సంద్ గుండె జబ్బు నుండి వైద్యం పొందడం కోసం. రాంజీ కుటుంబం పిల్లలతో ఆశీర్వదించబడునట్లు. జేసీబీ మెషిన్ టైరు అతనిపై పడడంతో గాయపడిన ఏడేళ్ల చిన్నారి పూర్తి స్వస్థత కొరకు.

3
సెప్టెంబర్
మంగళవారం

**పుట్టిన రోజు**

కె. ఎగలైవన్ జేమ్స్, శ్రీమతి చింగ్ హోయ్ కిం గిన్ స్వాన్, బెన్ జె. అంతర్యోస్

# పంజాబ్

## అహ్మద్‌ఘర్ మండి

### కృపా రక్షణ షకీనా

ఒక వ్యక్తి క్రీస్తును తన వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించాడు. చాలా కాలంగా ఆస్తమాతో బాధపడుతున్న రోగిడా గ్రామానికి చెందిన లవ్‌ప్రీత్ కొరకు విశ్వాసులు ప్రార్థించినప్పుడు అతని వైద్య నివేదికలు స్వస్థతను ధృవీకరించాయి. తాలూర్ మరియు జాగరా గ్రామాల్లో నిర్వహించిన పిల్లల విహారయాత్రలో అవిశ్వాసులైన తల్లిదండ్రులకు చెందిన 50 మంది పిల్లలు పాల్గొన్నారు. రోగిడ గ్రామంలో కొత్త ఆరాధన బృందం ఏర్పాటు చేయబడింది .

నిర్వహించబడిన రెండు రోజుల విశ్వాసుల సభ ఫలవంతమైంది. చర్చికి రాకుండా అడ్డుకుంటున్న గురుప్రీత్ మరియు నేహాల భర్తల కొరకు. పోలీస్ రిక్రూట్‌మెంట్ పరీక్ష రాసిన హర్జిత్ కౌర్ కొరకు. విశ్వాసంలో నుండి వెనుకకు వెళ్ళిన కనిత, ప్రేమ్‌జీత్, కృష్ణ, జస్‌ప్రీత్ మరియు సీమా కొరకు.

## బుథ్లాడ ప్రాంతం

### నాబా హమెూం & దులాంటి

సువార్త ఔట్రీచ్ ప్రోగ్రాములు మరియు సత్సంగ్ ద్వారా సువార్త 1200 మందితో పంచుకోబడింది మరియు అనేక కరపత్రాలు పంపిణీ చేయబడ్డాయి. ధర్మంసింగ్ మరియు శరంజీత్ కౌర్‌ల కుటుంబాలలో ఉన్న విభేదాలు వారిని విడాకుల వరకు నడిపించిన పరిస్థితులలో ఉపవాస ప్రార్థనల ద్వారా ఇప్పుడు వారు శాంతియుతంగా సామరస్య జీవితాలను గడుపుతున్నారు.

ప్రణాళికాబద్ధమైన సువార్త ప్రచార కార్యక్రమాలు మరియు కరపత్రాల పంపిణీ ఫలవంతం కావడానికి. గత 2 సంవత్సరాలుగా తప్పిపోయిన హర్‌ప్రీత్ సింగ్ క్షేమంగా కనుగొనబడాలని మరియు అతని కుటుంబం యొక్క ప్రార్థనలకు సమాధానం రావాలని. నందగర్, సక్కకోస్, కిల్కులన్ మరియు యాత్రి గ్రామాలలో కొత్త పరిచయాల కోసం. నేహా మరియు రోహిత్ కుటుంబాలు తమ విశ్వాసం యొక్క బహిరంగ ఒప్పుకోలు కోసం ఎదుర్కొన్న అడ్డంకులను ప్రార్థనల ద్వారా అధిగమించడానికి.

ఉపవాస ప్రార్థన దినం

# 4 సెప్టెంబర్
బుధవారం

**పుట్టిన రోజు**

శ్రీమతి మలంగ్‌మై సనలుంగ్ దితుంగ్‌బౌ

## జైతో

### చిత్రరంజన్ టాండీ & తేజస్విత

11 మంది వ్యక్తులు తమ పాత పాపపు జీవితాన్ని విడిచిపెట్టి, క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. దాదాపు 410 మందికి సువార్త ప్రకటించబడింది మరియు కరపత్రాలు పంపిణీ చేయబడ్డాయి. దుష్ట ఆత్మ నుండి హర్ష్ మరియు కరణ్‌లు విడుదల పొందారు. బస్కాన గ్రామంలో చర్చి పెద్దల శిక్షణ జరిగింది.

మిల్కిత్ సింగ్, పప్పు సింగ్, అమన్‌దీప్ మరియు మందర్ సింగ్‌లు తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవడానికి సిద్ధమవుతున్నారు. మద్యపానం మరియు మాదకద్రవ్యాల వ్యసనం కారణంగా వారి ఇళ్లలో పేదరికం మరియు శాంతి లేమిని ఎదుర్కొంటున్న దర్సం సింగ్, కక్కా సింగ్, బితు సింగ్ మరియు రాజి సింగ్ యొక్క పశ్చాత్తాపం కోసం. వందన సుమన్ మరియు కలువ మన విశ్వాసులను తమ పాత విశ్వాసానికి రమ్మని బల వంతం చేస్తున్నారు. ప్రభువు వారిలో మార్పును తెచ్చునట్లు.

## బటాలా

### వల్పీ నేతాజీ & కల్పన

మొదటిసారిగా సువార్త ప్రకటన జరిగిన కల్వి, కొట్లాల గ్రామాలలో దాదాపు 630 మంది సువార్త విన్నారు . గోల్డి అనే 50 ఏళ్ల వ్యక్తి మూడోసారి గుండెపోటుకు గురైనప్పుడు, వైద్యులు అతనికి జీవించడానికి 70 గంటలు మాత్రమే ఇచ్చారు. అయినప్పటికీ, విశ్వాసులు అతని కోసం తీవ్రంగా ప్రార్థించగా ప్రభువు తన దయతో అతని జీవితాన్ని పొడిగించాడు. అంజనా మరియు రోషన్ ప్రార్థనల ద్వారా అంటు వ్యాధి నుండి స్వస్థత పొందారు. చర్చి కమిటీ సభ్యుడు సలీ పెను ప్రమాదం నుంచి రక్షించబడ్డాడు.

చికిత్స పొందుతున్నప్పటికీ ఇంకా జ్వరంతో బాధపడుతున్న సువేదకు దైవిక స్వస్థత కొరకు. కంటి వ్యాధి నుండి షామాకు స్వస్థత కొరకు, సుగిబాయి మరియు అతని కుమారుడు పంజాబ్ సింగ్ మూత్రపిండాల వ్యాధి నుండి వైద్యం కొరకు. తమ విశ్వాసాన్ని విడిచిపెట్టి మద్యానికి బాని సలైన జాన్‌మాలి, కనిమాసి, యుకోబ్ మాసిహ్ పశ్చాత్తాపపడి తిరిగి ప్రభువు వద్దకు రావాలి. కొత్త విశ్వాసులు అనిత, సోనియా, మంజు, సుమన్, దయాళ్ సింగ్ మరియు రఘునాథ్ ఆత్మీయ జీవితం కొరకు.

**5**
**సెప్టెంబర్**
గురువారం

## పుట్టిన రోజు

ఆర్. ఎజ్కియా, దర్మేంద్ర పరిచ్ఛా

# హర్యానా

## జీవన్ నగర్

### అలియాకిం జెనా & దీపిక

మా జీప్ టీమ్ మినిస్ట్రీ ద్వారా 400 మంది వ్యక్తులు సువార్తను విన్నారు మరియు జీసస్ ఫిల్మ్ రెండు ప్రదేశాలలో ప్రదర్శించబడింది. నిరంతర ప్రార్థనల ద్వారా ప్రభువు జయలా సింగ్‌కి కొత్త వస్త్ర దుకాణాన్ని ప్రారంభించేలా సహాయం చేశాడు. అమంజీత్ ప్రార్థనల ద్వారా తీవ్రమైన కడుపు నొప్పి నుండి స్వస్థత పొందాడు. దేవ్‌వలి చర్చిలో ఆరాధన సేవలో పాల్గొనడానికి అనేకులు వస్తున్నారు.

విశ్వాసులు మన స్థానిక సువార్తికునితో కలిసి చురుకుగా పరిచర్య చేయడానికి ముందుకు వచ్చునట్లు. సామాజిక ఒత్తిళ్ల కారణంగా కోరా సింగ్, సంజు, దర్శన్ సింగ్ కుటుంబాలు మరియు బాగీరథి, సురేందర్ మరియు రాజ్‌కుమారర్‌ల తండ్రులు క్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోలేకపోతున్నారు. ప్రభువు వారిని బలపరచునట్లు. రాయ్ సిక్కులు, గుమ్మార్, మాలి మరియు మహాషా ప్రజా సమూహాలలో సువార్త కోసం ప్రభువు తలుపులను తెరుచునట్లు.

# రాజస్థాన్

## టప్పుకర

### జాన్సన్ తమిళ్ సెల్వన్ (రిటైర్డ్) & రాజమ్మాల్, డేనియల్ మార్వెల్‌రాజ్ & జెబసీలీ

9 మంది వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు మరియు బహిరంగంగా తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. సాతాను దాడుల కారణంగా డిప్రెషన్‌లోకి వెళ్లిన బన్సీలాల్ విశ్వాసుల ప్రార్థన ద్వారా విడిపించారు. సునీత తన భూమిలో ప్రార్థనాపూర్వకంగా బోరు బావిని తవ్వినప్పుడు చాలా తక్కువ స్థాయిలో నీరు దొరికింది. కుట్టా , ప్రియాంక కుటుంబీకులు చర్చికి రావడం ప్రారంభించారు.

కొత్త విశ్వాసులు క్రీస్తులో ఎదగడానికి. తను పనిచేసిన సైకిల్ దుకాణం మూతపడడంతో జీవనం కోసం కష్టపడుతున్న మను కోసం. భర్త మద్యానికి బానిసై జీవితంతో పోరాడుతున్న పూనమ్ బెన్ కోసం. అనిత, రేష్మ మరియు రోమాలకు మంచి క్రైస్తవ జీవిత భాగస్వాములు దొరకడం.

## దేవుని ఆత్మ యొక్క ప్రవాహము ఒక గ్రామాన్ని మార్చింది!

మధ్యప్రదేశ్‌లో ధార్ మిషన్ ఫీల్డ్‌లో, భిల్ కమ్యూనిటీలో మునుపెన్నడూ లేనంతగా దేవుని ఆత్మ గొప్ప పనులు చేస్తుంది. గోలు అనే వ్యక్తి మూడు సంవత్సరాల ుగా తనను వెంటాడుతున్న దుష్టశక్తుల బానిసత్వం నుండి విముక్తి పొందాడు. తత్ఫలితంగా, క్రీస్తు సువార్తతో కొత్త గ్రామమైన నిమ్రాని చేరుకోవడానికి మరియు ఆరాధన సమూహాన్ని ప్రారంభించేలా చేసాడు. దేవునికి మహిమ.

## 6 సెప్టెంబర్
శుక్రవారం

**పుట్టిన రోజు**
షేక్ సుభాని

## ఖజువాలా

### వి.కుమార్ & పెట్రిసియా

ఒక వ్యక్తి క్రీస్తును తన వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించాడు. లీనా యొక్క ప్రార్థనలు, ఆమె కళాశాల పరీక్షలలో 76% స్కోర్ చేయడం మరియు ఉద్యోగ ఉపాధి పరీక్షలో మంచి స్కోర్ చేయడంలో విజయం సాధించడం వలన, ఆమె చర్చికి వెళ్లడాన్ని గతంలో వ్యతిరేకించిన ఆమె తల్లిదండ్రులు ఇప్పుడు క్రైస్తవ ఆరాధనకు హాజరవ్వమని ప్రోత్సహిస్తున్నారు. 28 వ కాలనీకి చెందిన జస్వంత్ పరిచర్యలో సహకరించడానికి ముందుకు వచ్చారు. 17 గ్రామాలలో ఫాలో-అప్ మినిస్ట్రీ నిర్వహించబడింది మరియు మమ్మల్ని ఆహ్వానించిన వారి కుటుంబాల ఇళ్లలో ప్రార్థనలు చేశాము.

తమ క్రైస్తవ విశ్వాసాన్ని కాపాడుకోవడానికి మరియు ఉద్యోగం కారణంగా 28 వ కాలనీ నుండి రామ్‌సింగ్‌పూర్‌కు మారిన పరమసిత్‌సింగ్ మరియు సుగుణ కుటుంబాల కోసం. మంచి ఉపాధి కోసం వెతుకుతున్న లీనా మరియు ఇతర విశ్వాసుల కొరకు. తరచుగా మూర్ఛ సమస్యల నుండి రాంసరన్ వైద్యం కోసం. ప్రణాళికాబద్ధమైన యువత, పిల్లలు, మహిళలు మరియు చర్చి పెద్దల శిక్షణా కార్యక్రమాలపై ప్రభువు ఆశీర్వాదం కోసం. సరిహద్దు భద్రతా దళానికి భయపడి చర్చికి రాకుండా ఉండే విశ్వాసులు తమ భయాన్ని అధిగమించడానికి.

## ఖేర్వాడా / బిలాడియా

### దేవ్రూభాయ్ & జాము బెన్

విశ్వాసం యొక్క బహిరంగ ఒప్పుకోలు కార్యక్రమంలో 10 మంది వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. సువార్తికులు ప్రార్థనకు జవాబుగా పిల్లలు లేని విఘ్నేష్ మరియు అతని భార్య బిడ్డతో ఆశీర్వదించబడ్డారు. విషపూరిత పాము కాటుకు గురైన కాళూబాయి కోసం విశ్వాసులు కలిసి ప్రార్థించినప్పుడు ప్రభువు అతన్ని స్వస్థపరిచాడు. టిబితో పోరాడుతున్న కాంతిలాల్ మరియు జయంతిలాల్ విశ్వాసంతో చేసిన ప్రార్థనల కారణంగా ఇప్పుడు కోలుకుంటున్నారు .

సువార్త పట్ల అమితమైన ఆసక్తిని కనబరిచే పారా గ్రామంలో ఆరాధన కేంద్రం ఏర్పాటు చేయబడాలి. హర్వారా, పలాక్రా గ్రామాల్లో నెలకొన్న తీవ్ర వ్యతిరేకతల కొరకు. రక్తాన్ని పుక్కిలించే ఓడా గ్రామానికి చెందిన శంకర్ కొరకు. నారాయణన్ మరియు నాలీనాథ్ కుటుంబాల వారి వైవాహిక జీవితం 15 సంవత్సరాల తర్వాత పిల్లలతో ఆశీర్వదించబడటానికి.

## 7 సెప్టెంబర్ శనివారం

# ఉదయపూర్

### ఆశిష్ & సవిత

29 మంది వ్యక్తులు యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకున్నారు మరియయు ఆయనను తమ ప్రభువుగా మరియు రక్షకుడిగా అంగీకరించారు. 6 కుటుంబాలు చర్చికి కొత్తగా వచ్చాయి. నిర్వహించిన సీకర్స్ క్యాంపులో 150 మంది పాల్గొని సువార్త విన్నారు. సంతానం లేని విమల మరియు నిర్జోదా అనే స్త్రీల హృదయపూర్వక ప్రార్థనలకు జవాబుగా ప్రభువు వారికి బిడ్డలను ప్రసాదించాడు.

దుష్ట ఆత్మ యొక్క బానిసత్వంలో ఉన్న ముఖేష్, పప్పు, మోహన్, ఆనంది మరియు సియంలాల్ విముక్తి కోసం. మద్యపానానికి బానిసలై, తీవ్రమైన అప్పుల బారిన పడిన ప్రభులాల్, సాంబూలాల్, శివ మరియు పామ్‌రాజ్ తమ చెడు మార్గాల నుండి పశ్చాత్తాపపడి ప్రభువు వైపు తిరగడానికి. వాహనం ప్రమాదంలో ఫ్రాక్చర్ అయిన ప్రవీణ్ పూర్తి వైద్యం పొంది తిరిగి పనిలోకి రాగలగాలి.

# ఉత్తరాఖండ్

## బాజ్‌పూర్

### క్రిస్టియన్ ప్రకాష్ & సుమిత్ర

యేసు సువార్తను 3 గ్రామాలలో పంచుకున్నారు మరియు సుమారు 360 మంది సువార్త విన్నారు. సుందర్‌లాల్‌కు అతని వ్యాపారం కారణంగా ప్రయాణం చేస్తున్న సమయంలో ఒక పెద్ద ప్రమాదం నుండి అద్భుతంగా రక్షించబడ్డాడు . దుష్టాత్మ నుండి పుష్పాదేవి విముక్తి పొందింది.

ముక్కులో రక్తస్రావంతో బాధపడుతున్న రొట్టబరియా గ్రామానికి చెందిన 6 ఏళ్ల రితిక్ వైద్యం కోసం. గుండెలో వాపు ఉన్న పైరియా గ్రామానికి చెందిన 7 ఏళ్ల యువరాజ్ వైద్యం కోసం. కాలేయ వ్యాధి నుండి లాల్మాన్ యొక్క వైద్యం కోసం. రామకాళికి తన భూమి సమస్యకు పరిష్కారం లభించేలా. విశ్వాసుల శిబిరం మరియు సువార్త కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించడం కోసం.

# ఉత్తర ప్రదేశ్

## హసేరన్

### సురేష్ మాల్టో & ప్రేమలత

8 గ్రామాలలో షాలోమ్ పరిచర్య నిర్వహించబడింది మరియు చాలా మంది వ్యక్తిగత సువార్త ద్వారా సువార్తను విన్నారు. రెండు చోట్ల నిర్వహించిన ఉపవాస ప్రార్థనలకు విశ్వాసులు ఆసక్తిగా హాజరై ప్రజల రక్షణ కొరకు ప్రార్థించారు. విశ్వాసుల ఆధ్యాత్మిక పునరుజ్జీవన శిబిరాన్ని విజయవంతంగా నిర్వహించడం కోసం. బైబిల్ స్టడీలు మంచిగా జరుగుతున్నాయి.

తన విశ్వాసంలో వెనక్కి వెళ్ళిన మోటగాపూర్ గ్రామానికి చెందిన ఉబేష్ ప్రభువు వైపుకు తిరిగి రావాలని. సర్వేష్ టిబి నుండి స్వస్థత కోసం. పక్షవాతం నుంచి మాంజిల్లా గ్రామానికి చెందిన అనురాగ్ స్వస్థత కొరకు. హసేరాన్ గ్రామంలో తాత్కాలిక చర్చిని నిర్మించడం కోసం. తగిన స్థానిక సువార్తికుల అవసరత కొరకు.

**8**
**సెప్టెంబర్**
ఆదివారం

## గోండా చిల్డ్రన్స్ హోం

### ఓంప్రకాష్ గుప్తా & తుంపా చౌదరి

15 మంది పిల్లలు కొత్తగా వచ్చారు. గింజ సమాజానికి చెందిన ఇద్దరు వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. గోండా హోం కు సంబంధించిన భూమికి సంబంధించిన కేసులో ప్రతిపక్ష పార్టీ ఎలాంటి ఆధారాలు సమర్పించనందున, 2019లో కోర్టు మాకు అనుకూలంగా జారీ చేసిన మధ్యంతర స్టే ఆర్డర్ ఇప్పటికీ కొనసాగుతోంది. మంచి ఉద్యోగంలో ఉన్న పూర్వ విద్యార్థి కేతన్ కుమార్ ప్రస్తుతం ఒక బిడ్డను స్పాన్సర్ చేయడానికి ముందుకు వచ్చారు. 10వ తరగతిలోని మా విద్యార్థులు – ఆశిష్, అన్మిత్ , మోహిత్ మరియు 12 వ తరగతి విద్యార్థులు – అభిషేక్ మరియు శివం బాగా చదివి విజయం సాధించాలని. దుష్టాత్మ ఆధీనంలో ఉన్న విధాదర్ తల్లి విముక్తి కోసం. నట్ కమ్యూనిటీ ప్రజలు పెద్ద సంఖ్యలో క్రీస్తులో రక్షణను అనుభవించడానికి. మన మిషనరీ యొక్క తోబుట్టువులు మరియు తల్లిదండ్రులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించాలి.

## బస్తీ

### పాల్ శ్రీనివాసన్ & షీబా

ఇద్దరు వ్యక్తులు క్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకున్నారు మరియు చర్చిలో చేరారు. చాలా మంది సత్సంగ్‌లో పాల్గొన్నారు. నైకావ్ గ్రామంలో మరియు పట్వోన్ గ్రామంలో బస్తీ దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించారు. మా మిషనరీ కూతురు సిఎంసి కాలేజీలో నర్సింగ్ సీటు సంపాదించింది. చాలా తక్కువ రక్త గణనతో బాధపడుతూ, చనిపోయే అంచున ఉన్న జల నియా గ్రామానికి చెందిన సీమ కోసం విశ్వాసులు ప్రార్థించడంతో తిరిగి కోలుకుంది.

మా బుధవారం ఉపవాస ప్రార్థనలోకి ప్రవేశించి, సమావేశాన్ని ఆపమని విశ్వాసులను బెదిరించిన మతపరమైన మతోన్మాదుల పశ్చాత్తాపం కోసం. చంద్రాపూర్‌కు చెందిన చిన్న బాలిక షీబాకు మధుమేహం 500 పాయింట్లు పైగా ఉన్నందున తన స్వస్థత కొరకు. రాజి, దిలీప్ మరియు రాజేంద్రర్‌ల కుటుంబానికి సంతానం కలగాలి. బన్సియా గ్రామానికి చెందిన పోలియో బారిన పడి అమ్మన్ కోసం.

9
సెప్టెంబర్
సోమవారం

### పుట్టిన రోజు

శ్రీమతి యేసురేతినం త్యాగరాజన్, అనిల్ కుమార్ బిసోయ్, శ్రీమతి రాణి సుకాంతో సింగ్, జీవనందన్, రూబెన టుడు, శ్రీమతి రాంథే నైనాబెన్ దేవిభాయ్

## ఘటంపూర్

### జంఘోలున్ తౌతాంగ్ & నైథియాంచింగ్

గతంలో మూసివేయబడిన ఫుట్టంపూర్, జగనాబాద్ మరియు వవన్ చర్చిలలో నిర్వహిస్తున్న ఆరాధనలను బట్టి. సిర్సువల్‌లోని చర్చి స్థాపన దినోత్సవాన్ని విశ్వాసుల ప్రమేయంతో ఘనంగా జరుపుకున్నారు. జయ మరియు రీటా పాము కాటు నుండి మరియు వినోద్ ప్రమాదం నుండి రక్షింపబడ్డారు. ప్రభువు దయ మరియు హృదయపూర్వక ప్రార్థనలు రామ్ వెసా ద్విచక్ర వాహనం, నరేష్ ఆటో మరియు జవాల్ నాలుగు చక్రాల వాహనం కొనుగోలు చేయగలిగారు.

ఒకసారి మూసి ఉన్న చర్చిలు ఆరాధన కోసం తిరిగి తెరవబడినప్పటికీ, పవిత్రాత్మ విశ్వాసులలో ఉన్న భయాన్ని తొలగించి, వారిలో ధైర్యాన్ని నింపాలి. చర్చిల మూసివేతకు వ్యతిరేకంగా కోర్టులో కొనసాగుతున్న కేసు క్రైస్తవులకు అనుకూలంగా తీర్పు రావడానికి. వేదప్రకాష్ వివాహ వేడుక క్రైస్తవ పద్ధతిలో సజావుగా జరగడానికి.

## బర్ధానా

### రాజన్ & జెబమలర్

3 గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. సంధ్యకు ఐదేళ్లుగా తను చేస్తున్న ప్రార్థనకు ఫలితగా బిడ్డను బహుమతి పొందింది. యాసిడ్ ట్యూబ్ పేలుడు సంభవించి స్వల్ప గాయాలతో బయటపడ్డ సుమిత్ కుమార్. ఐదేళ్లుగా మాట్లాడలేకపోయిన రిషబ్ కుమార్ ప్రార్థనలకు సమాధానంగా మాట్లాడగలిగారు. దీపు ప్రార్థన చేసినప్పుడు తలకు తగిలిన గాయం నుండి వైద్యం పొందింది. రాజ్‌కుమార్ మరియు రిహాన్సు దుష్టాత్మ నుండి విముక్తి పొందారు.

మెహనా చర్చిపై కేసు కోర్టులో విచారణకు వచ్చినప్పుడు దేవుని మార్గదర్శకత్వం కోసం. నాప్లగ పూర్వ గ్రామంలో ఆగిపోయిన ఆరాధన కార్యక్రమాలు పునప్రారంభించాలి. మా స్థానిక సువార్తికుని భార్య సురక్షిత నిర్బంధం కోసం. స్వచ్ఛంద కార్యకర్త స్వప్న తన ఆరోగ్యాన్ని తిరిగి పొందడానికి ఆమె గర్భాశయంలో శస్త్రచికిత్స తర్వాత బలహీనపడింది. మమత, అనురాధ మరియు సుదీష్ భార్యకు దేవుడు బిడ్డలను అనుగ్రహించునట్లు. వెన్నెముక క్యాన్సర్‌తో బాధపడుతున్న 15 ఏళ్ల ప్రియ, కిడ్నీలో రాళ్ల నుంచి సురేశ్, ఆమె గర్భాశయంలో కణితి నుంచి ఆర్తి మరియు వివిధ వ్యాధులతో బాధపడుతున్న ఇతర విశ్వాసుల స్వస్థత కోసం.

**10**
**సెప్టెంబర్**
మంగళవారం

**పుట్టిన రోజు**
శ్రీమతి సప్నా ఓం ప్రకాష్

## జలౌన్

### రాకేష్ రతీలాల్ & రేష్మా మారుతి

2 గ్రామాలలో 50 మంది వ్యక్తులు సువార్తను విన్నారు. ముగ్గురు ప్రభువును రక్షకునిగా అంగీకరించారు. నేపురా గ్రామంలో కొత్త ఆరాధన బృందం ప్రారంభమైంది. 3 నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న మా స్థానిక సువార్తికుని స్వస్థత కోసం. విశ్వాసుల ఆత్మీయ సమావేశం విజయవంతంగా జరిగింది.

లాల్పురా గ్రామంలో సువార్తకు అనుకూల పరిస్థితుల కొరకు. కొత్త విశ్వాసులు తమ విశ్వాసంలో బలపడాలి. గత రెండు నెలలుగా అనారోగ్యంతో బాధపడుతున్న జాకోలి గ్రామానికి చెందిన సోనమ్ వైద్యం కోసం. పార్వతి టైఫాయిడ్ నుండి కోలుకునేటట్లు.

## నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మిషన్

### ఎన్ రాజదురై & ప్రేమ

10 మంది మిషనరీలు తమ శిక్షణను పూర్తి చేసారు మరియు వివిధ మిషన్ ఫీల్డ్‌లకు పంపబడ్డారు. ట్రైనీలు ఝూన్సీ చిల్డ్రన్స్ హెూమ్ పిల్లలకు వారి విద్య మరియు ఆధ్యాత్మిక వృద్ధిలో సహాయం చేస్తున్నారు. మిషనరీ ట్రైనీల గ్రాడ్యుయేషన్ వేడుకలో పాల్గొన్న ఒక నర్సు సంపూర్ణకాల పరిచర్యకు వచ్చునట్లు సిద్ధపడింది. పుతేవర, కోమట్, సిమిరియా, కేవత్‌దేరా మరియు నగర్‌దేరా గ్రామాలలో సువార్త ప్రకటన జరిగింది.

సువార్త విన్న పుత్వారా గ్రామానికి చెందిన రజనీస్ కమనీయ మారుమనస్సు కొరకు. కల్తీ మద్యం తయారు చేసి విక్రయిస్తున్న నరగరదొర గ్రామస్తుల రక్షణ కోసం. సువార్త వినడానికి అత్యుత్సాహం చూపే మోహన్ కేవత్ కుటుంబీకుల రక్షణ కోసం. స్థానిక భాష మరియు సంస్కృతిని నేర్చుకోవడానికి మరియు వారి పరిచర్యను సమర్థవంతంగా ప్రారంభించడానికి వివిధ మిషన్ రంగాలలో నియమించబడిన మిషనరీల కోసం. బోన్ టిబితో బాధపడుతున్న విద్యార్థి కమలేష్‌కి వైద్యం కొరకు. అనాస్ త్రివేది, ఆకాష్, ఆశిష్, అంకిత్, సచిన్, హెూమ్ష్యిండ్ మరియు ఒక పోలీసు – ధిరేంద్ర సింగ్‌లు పోక్రాయాన్ చర్చికి వ్యతిరేకంగా కార్యకలాపాలు సాగిస్తున్నందున వారిలో మార్పు కొరకు.

## యేసును ఎదుర్కొన్నారు రోడ్డు మీద!!

జార్ఖండ్‌లోని చందోపన్ని ఫీల్డ్‌కు చెందిన శ్రీమతి మహాదేవి మద్యం విక్రయిస్తుంది. మిషనరీలు ఒక గ్రామ రహదారిలో ఆమెను కలిసినప్పుడు సువార్త పంచుకున్నారు. సువార్త విన్నప్పుడు ఆమె దేవుని ఆత్మచే దోషిగా నిర్ధారించబడింది మరియు రోడ్డుపై ఏడ్వడం మరియు ఒప్పుకోవడం ప్రారంభించింది. ఆమె మరియు ఆమె కొడుకు కన్నీరుమున్నీరుగా రోడ్డుపై ప్రభువును ప్రార్థించి ఆయనను తమ రక్షకుడిగా అంగీకరించారు. మిషనరీలు ఆమెకు ప్రత్యామ్నాయ వ్యాపారాన్ని సిఫార్సు చేశారు. యేసు నామమునకు మహిమ కలుగును గాక!

ఉపవాస ప్రార్థన దినం

11 సెప్టెంబర్ బుధవారం

పుట్టిన రోజు

శ్రీమతి కషేలి సెమా యాక్టో చోపి, మెర్సీ ఎం.హెచ్. చౌజి

# మధ్యప్రదేశ్

## ధుల్కోట్

### గోపీకృష్ణన్ & మేనక

కడుపు ఉబ్బరం మరియు ఏమీ తినలేక బాధపడిన సిత్తియం గ్రామానికి చెందిన జితిన్ అనేక రకాల వైద్యం ప్రయత్నించినా ఏదీ ఫలించలేదు. చివరగా, అతను విశ్వాసులచే ప్రార్థించటానికి చర్చికి వచ్చినప్పుడు ప్రభువు అతనిని స్వస్థపరిచారు. ఓడి గ్రామానికి చెందిన అనిత దుష్టశక్తుల బారిన పడినప్పుడు, ఆమెను బంధించి చర్చికి తీసుకొచ్చారు. విశ్వాసులు ఆమె కొరకు ప్రార్థించినప్పుడు విడుదల పొందింది. ఉపవాస ప్రార్థనలో 84 మంది పాల్గొని ప్రజల రక్షణ కొరకు ప్రార్థనలు చేశారు. సత్సంగాలు , మహిళా సమ్మేళనాలు ఘనంగా నిర్వహించారు.

జయరాం తన కుటుంబంలోని సమస్యలకు పరిష్కారం పొంది ప్రశాంతంగా జీవించాలని. ధోన్ గ్రామంలో సత్సంగ్ విజయవంతంగా నిర్వహించడం కోసం, పండరి మరియు దండా గ్రామంలో మహిళల సమావేశం మరియు డొమినియా గ్రామంలో సోల్ విజేతల శిబిరం కొరకు. అంబా గ్రామానికి చెందిన ప్రంసింగ్ మరియు అతని భార్య దుష్టశక్తుల నుండి విముక్తి కోసం.

## ఖర్గోన్

### బినిత్ ప్రసాద్ & అమోజిత

15 మంది వ్యక్తులు యేసుక్రీస్తుపై తమ విశ్వాసాన్ని ఒప్పుకున్నారు. సిలోతియా మరియు కరోడి గ్రామాల్లో 2 రోజుల పాటు నిర్వహించిన ఉపవాస ప్రార్థనలో 140 మంది పాల్గొన్నారు. చర్చి పెద్దల శిక్షణ కార్యక్రమంలో 15 మంది పాల్గొని ఆశీర్వదించబడ్డారు. 20 గ్రామాల్లో ఫాలోఅప్ నిర్వహించాము. శిక్షణ పొందిన చర్చి పెద్దలు ఈ కార్యక్రమాలలో ఆనందంగా పాల్గొన్నారు. తుల్య , గెర్వాం గ్రామాల్లో నూతనంగా ఆరాధన బృందాల ను ప్రారంభించాము.

సిల్కటియా గ్రామానికి చెందిన మోహిందీ బెన్ పిల్లలు జైలులో ఉన్నారు మరియు ఆమెను విడిచిపెట్టిన భర్త కోసం, ఆమె జీవించడానికి దేవుని సహాయం కోసం. లోక్రి గ్రామంలో ఇప్పటివరకు ఆగిపోయిన ఆరాధన కార్యక్రమాలు మళ్లీ ప్రారంభమయ్యాయి. దుష్టశక్తుల నుండి లీనా మరియు లక్ష్మిల విముక్తి కోసం.

12
సెప్టెంబర్
గురువారం

**పుట్టిన రోజు**

శ్రీమతి మాబెల్ క్రిస్టోఫర్, శ్రీమతి ఇర్గర్ రేష్మా మారుతి

# బీహార్

## తూర్పు గంగానది ప్రాంతం

### బాబు పుష్పరాజ్ & రేచల్ జాయిన్

కట్లు, షియాంపూర్, తక్కరగోరి, హాలిడిపడి, పలియపర గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. సత్తాపూర్ ఫీల్డ్‌లోని అరహా గ్రామంలోని విశ్వాసులు ఐక్యంగా ఉంటూ వ్యతిరేకతలను ఎదిరించేందుకు ప్రభువు సహాయం చేస్తున్నారు. వాసుదేవ్ సదా కుమార్తె పాము కాటు నుండి రక్షించబడింది. కాజల్ కుమారి చెవులలోకి ప్రవేశించిన కీటకం వలన నొప్పికి గురైనప్పుడు విశ్వాసులు ఆమెపై నూనె రాసి ప్రార్థించినప్పుడు ప్రభువు ఆమెను స్వస్థపరిచాడు. 11 నెలల పాప రీణు శరీరమంతా మంట నుండి స్వస్థత పొందింది. హెమటోసిస్ నుండి స్వస్థత పొందిన గీతా దేవి క్రీస్తుపై తన విశ్వాసాన్ని ఒప్పుకుంది.

క్రైస్తవ విశ్వాసాన్ని స్వీకరించినందున మా విశ్వాసులను ఉమ్మడి మార్గంలో నడవకుండా నిరోధించే మహదీపూర్ గ్రామ గ్రామస్తుల పశ్చాత్తాపం కోసం. ఐదేళ్ల క్రితం మహారాష్ట్రకు ఉద్యోగానికి వెళ్లిన మహేశ్ కుమార్ ఇప్పటికీ ఒక్కసారి కూడా ఇంటికి తిరిగి రాకపోవడంతో, క్షేమంగా ఉండేందుకు, కుటుంబసభ్యులతో తిరిగి కలుసుకొనేట్లు. తన ప్రియమైన తల్లిని కోల్పోయిన మా మిషనరీ ఆనందన్ మరియు అతని కుటుంబ సభ్యులకు దైవిక ఓదార్పు కోసం. విశ్వాసి రాజా తనతో పని నిమిత్తం పంజాబ్‌కు తీసుకెళ్లి ఇద్దరిలో ఒకరు మద్యానికి బానిసైన ఒకరు చనిపోవడంతో గ్రామస్థుల నుంచి ప్రాణహాని ఉన్న పరిస్థితులలో అతని రక్షణ కొరకు.

## అరారియా

### జెన్నిస్ & సుగంథి పుష్పం

రక్షణ పొందిన గీతాదేవి మరియు కృష్ణ కుమార్‌ను బట్టి. పని వెతుక్కుంటూ ఇతర రాష్ట్రాలకు వలస వెళ్లిన కియాన్ రిషిదేవ్, బల్వీర్ కుమార్, ముందన్ రిషిదేవ్ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నా క్షేమంగా ఇంటికి తిరిగి రాగలిగారు. మా విశ్వాసి మమత కూతురు పూజ అర్ధరాత్రి ప్రసవ వేదనకు గురైతే, విశ్వాసులు గుమిగూడి ఆమె కోసం ప్రార్థించారు మరియు ప్రభువు ఆమెను సురక్షితమైన కాన్పును దయచేశారు.

సునీల్, సంజయ్, మహేష్, కాజల్, రాణికుమారి, మంథోన్ , రిషిదేవ్, అశోక్, సూరజ్, రాజేష్, రింకీ, శ్యామ్ సుందర్‌లు తమకు ఎదురయ్యే అడ్డంకుల ను అధిగమించి , క్రీస్తుపై తమ విశ్వాసాన్ని ధైర్యంగా ఒప్పుకోవాలని. తమ జీవితాల్లో ప్రభువు మంచితనాన్ని అనుభవించిన నారాయణ్ సదా కుటుంబం కోసం విశ్వాసం నుండి వెనుకకు జారి పోయారు. మాదకద్రవ్యాల బానిసత్వంలో ఉన్న ముషాహర్ కమ్యూనిటీ ప్రజలు క్రీస్తు యేసులో మోక్షాన్ని కనుగొనడానికి. ప్రభుత్వం అందించే రాయితీలను గ్రామస్తులు అందుకునేందుకు ఉన్న అడ్డంకులను తొలగిపోవునట్లు.

13
సెప్టెంబర్
శుక్రవారం

# జార్ఖండ్

## గోపీఖందర్

### జాన్ దినేష్ & బిన్ని జ్ఞానం

76 కొత్త గ్రామాలలో కొత్తగా సువార్త ప్రకటన జరిగింది. 2 కొత్త గ్రామాల్లో రాత్రి సమావేశాలు, 4 చోట్ల ఉపవాస ప్రార్థనలు నిర్వహించారు. 9 మంది వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. ప్రాణాంతకమైన ప్రమాదం నుండి పాల్ హెన్రీ అద్భుతంగా రక్షించబడ్డాడు. కామెర్లు నుండి సతీష్, డెఫ్రీ మరియు మీకా కుమారి స్వస్థతను బట్టి. వర్షాకాలంలో ఈ ప్రాంతంలో ఎక్కువగా ఉండే పాములు మరియు తేళ్ల నుండి మన విశ్వాసులకు ప్రభువు రక్షణను బట్టి.

డెఫ్రీకి వ్యతిరేకంగా చేసిన చేతబడి కారణంగా అతను నడవలేకపోవడం నుండి స్వస్థత కోసం. పక్షవాతం నుండి చోటా స్వస్థత కొరకు. డెఫ్రీ కామెర్లు నుండి పూర్తి స్వస్థత కొరకు. చర్చి పెద్దలు బాబులాల్ మరియు వీరేందర్ వారికి ఇచ్చిన బాధ్యతలను చిత్తశుద్ధితో నిర్వర్తించాలి. వారి ఆధ్యాత్మిక ఎదుగుదల కొరకు. పరిచర్యను వ్యతిరేకించే మోహన్, కాలు, అజయ్, పుతునా, అనిల్ కార్తీక్, కేబు, లక్కీరాం మరియు కయల్ యొక్క పశ్చాత్తాపం కోసం. ఇటీవల విశ్వాసంలోకి వచ్చిన సోనియా మరియు లక్ష్మి తమ మద్యపాన వ్యసనం నుండి విడుదల కొరకు మరియు వారి జీవనోపాధి కొరకు. ముర్గా, సోలాపత్తర్ , సిరుడి , ఓర్సు, గుండపహాడి మరియు కమలకోచ గ్రామాలలో సువార్త కోసం ప్రభువు ద్వారాలను తెరుచునట్లు.

## రాజమహల్ ప్రాంతం

### ఆల్బర్ట్ ప్రభాకరన్ & మురుగమ్మాల్ ఎస్తేర్

4 కొత్త గ్రామాలలో సువార్త ప్రకటించబడింది. జీసస్ చిత్రాన్ని 34 గ్రామాల్లో ప్రదర్శించారు. 4 గురు వ్యక్తులు క్రీస్తును తమ వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించారు. జిక్తియా గ్రామంలోని విశ్వాసులు తమ సొంత నిధులను సేకరించి చర్చి కోసం భూమిని కొనుగోలు చేశారు. పాము కాటుకు గురైన సిబు పహాడియాకు దేవుడు రక్షణ కల్పించాడు. క్రైస్తవ విశ్వాసం కోసం విస్తృత స్థాయిలో హింస ఉన్న అల్వార్ గ్రామంలో మా విశ్వాసి వివాహం సజావుగా జరిగింది. రింకూ దేవి తన బిడ్డకు జన్మనిచ్చే సమయంలో సమస్యల ను ఎదుర్కొన్నప్పటికి ప్రభువు ఆమెను సురక్షితంగా కాపాడారు.

క్రైస్తవ పరిచర్యకు ఆటంకం కలిగించే మంత్రగాళ్ళ పశ్చాత్తాపం కోసం. మరణశయ్యపై ఉన్న సునీల్‌పై కోసం. పుత్తర్గామ గ్రామంలోని క్రైస్తవులకు వారి ఉపయోగం కోసం క్రైస్తవ శ్మశానవాటికను సేకరించేందుకు. మాల్టో ప్రజలు తమలో అధిక ప్రాబల్యం ఉన్న బాల్య వివాహాల దుష్ప్రభావాలకు వ్యతిరేకంగా జ్ఞానోదయం పొందేందుకు. సువార్త వినడానికి ఆసక్తి చూపే 6 కుటుంబాల వారి విశ్వాసం పెరగడానికి. రూపసంధ్ మరియు సునీల్ పక్షవాతం నుండి వైద్యం పొందడం కోసం.

14
సెప్టెంబర్
శనివారం

## పుట్టిన రోజు
ఎం. జాన్ డేవిడ్

## పథర్గామ

### క్రిషన్ కుమార్ & శాంతిలాల్

కాసిసక్ గ్రామంలో కొత్తగా రాత్రి సమావేశం ప్రారంభమైంది. తాతసర్య , మలాని, నాగపురో మరియు పౌసి గ్రామాలకు కరపత్రాలను పంపిణీ చేయడంతో పాటు సువార్త పంచుకోడానికి ప్రభువు మాకు సహాయం చేశారు.

మాయంకంజ్ గ్రామానికి చెందిన విశ్వాసి సంపురాయ్ కుమారుడు 8 ఏళ్ల మనీష్ కిడ్నీ వ్యాధి నుండి స్వస్థత కొరకు. గర్భస్రావం కారణంగా పూనం తన డిప్రెషన్ నుండి బయటపడటానికి. ప్రేమానంద్ దాస్ దుష్టశక్తుల నుండి విడిపించబడడానికి. సాజీ, ప్రియాంక మరియు శాంటో సురక్షితమైన ప్రసవం కొరకు. కాసిసక్ గ్రామ ప్రజలు చర్చికి క్రమంగా చర్చికి వస్తూ ప్రభువును ఆరాధించడానికి.

## హన్స్దిహా

### తిమోతి సెంథిల్ & ముత్తు సెల్వి

మా చర్చి పెద్ద లఖోన్ యొక్క ఎద్దులు భూమిని దున్నడానికి నిరాకరించడంతో, వెంటనే లఖోన్ పొలంలో మోకరిల్లి ప్రార్థించగా అద్భుతంగా ఎద్దులు శాంతియుతంగా భూమిని సాగు చేయడం ప్రారంభించాయి. ఒక విశ్వాసి కుమారుడికి విషసర్పం వల్ల హాని జరిగినప్పుడు, విశ్వాసులు తీవ్రంగా ప్రార్థించగా ఆ బాలుడు రక్షించబడ్డాడు.

శ్రీమతి ముర్ము అనే యువతి అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరింది. వైద్య ఖర్చుల నిమిత్తం ఇంట్లో ఉన్న అనేక వస్తువులను విక్రయించారు. అయినప్పటికీ ఆమె కోలుకునే పరిస్థితుల్లో లేదు. ప్రభువు ఆమెను స్వస్థపరచునట్లు. సుభారం గ్రామంలోని విశ్వాసులకు ప్రభువు సహాయంతో చర్చిని నిర్మించాలనే ప్రగాఢమైన కోరిక కలిగి యున్నారు, ప్రభువు సహాయం కొరకు. ప్రభువు మన మిషన్ లక్ష్యాలను ఆశీర్వదించడానికి మరియు ఆయన రాజ్య విస్తరణలో ముందుకు సాగడానికి.

## ఆజ్ఞాపించినవాడు ప్రభువు మార్గాన్ని కాపాడటానికి దేవదూతలు!

హిమాచల్ ప్రదేశ్ నౌషేరా మిషన్ ఫీల్డ్‌లో పనిచేస్తున్న మా మిషనరీ దంపతులు సాయంత్రం అటల్ అనే గ్రామంలో ఆదివారం సేవను ప్రారంభించారు. సాధారణం కంటే ఎక్కువ మంది ప్రార్థనకు రావడంతో ప్రార్థన పూర్తి కావడానికి చాలా సమయం పట్టింది. మరుసటి రోజు ఉదయం వారు పరిచర్య కోసం మరొక గ్రామానికి వెళ్ళవలసి వచ్చింది, కాబట్టి వారు రాత్రికి ఇంటికి తిరిగి రావాలని నిర్ణయించుకున్నారు మరియు విశ్వాసులకు వీడ్కోలు పలికి తమ ద్విచక్ర వాహనంలో తిరిగి వస్తున్నారు. కొండ దారి చీకటిగా ఉంది, హెడ్ లైట్లు తప్ప వేరే వెలుతురు లేదు. వారు పరిచర్య గురించి మాట్లాడుకుని తిరిగి వస్తుండగా, వారి వాహనం ముందు దాదాపు 20 అడుగుల దూరంలో రోడ్డు వంపు వద్ద ఒక పులి నిలబడి ఉంది. ఇద్దరూ వెంటనే వాహనం ఆపి మౌనంగా ప్రార్థించారు. పులి దాదాపు ఐదు నిమిషాల పాటు అక్కడే ఉండి, ఆపై పర్వత వాలుపైకి వెళ్లింది. వారు సురక్షితంగా ఇంటికి చేరుకున్నారు.

## 15 సెప్టెంబర్

ఆదివారం

### పుట్టిన రోజు

ఎ.వై. పాల్ దయాసింగ్, శ్రీమతి సావిత్రి కుమార్, వసావ భాన్‌సింగ్ మౌల్యా, ఎమిమల్ తిలక్, సలోమి మాల్తో

## లాల్మాటియా

### అమరేంథిరన్ & గౌరమ్మ

10 మంది వ్యక్తులు తమ పాత పాపపు జీవితాన్ని విడిచిపెట్టి, క్రీస్తులో కొత్త జీవితాన్ని అంగీకరించారు. టెప్పై బస్రా ప్రమాకరమైన విషసర్పం కాటు నుండి రక్షించబడ్డాడు. దాదాపు 5 సంవత్సరాలుగా నిద్రలేమితో బాధపడుతున్న సునీల్ మరాండీ చర్చికి వచ్చి ప్రార్థన చేయగా, ప్రభువు అతన్ని స్వస్థపరిచాడు. బ్రెయిన్ మలేరి యాతో బాధపడుతున్న లకన్ ముర్ము కోసం విశ్వాసులు ప్రార్థన చేసినప్పుడు, ప్రభువు అద్భుతమైన స్వస్థతను అందించాడు.

మా స్థానిక సువార్తికుని భార్య సోన్మయి హన్స్‌డా మానసిక కుంగుబాటు నుండి విముక్తి పొందేందుకు. ఎక్కరీ ప్రాంతంలోని అనేకులు సువార్తను వినడానికి ఆసక్తిని కనబరుస్తున్నప్పుడు, సువార్తను వ్యతిరేకిస్తూ వచ్చిన సిజీ గ్రామానికి చెందిన కొంతమంది ప్రముఖులు తమ కార్యకలాపాలను విరమించుకొని దేవుని ప్రేమతో హత్తుకునేటట్లు. సిజ గ్రామానికి చెందిన ప్రదీప్‌కు టిబి నుంచి స్వస్థత కొరకు. కాలు విరగడంతో మంచాన పడిన కట్టంపూర్‌కు చెందిన ప్రధాన్ మరాండీ సంపూర్ణ స్వస్థత కొరకు.

## గంగుపాడు బాలికల వసతి గృహం

### సుషాజితా సేనాపతి, సావిత్రి, ఎవెలిన్ బ్యాక్యా

6 మంది పిల్లలు జిఎన్ఎం కోర్సును అభ్యసించే అవకాశాన్ని పొందారు. టిబితో బాధపడుతున్న అన్నా, సోనాలియా వైద్యం పొందారు. గ్రామస్తులకు ప్రభుత్వ వైద్యశాల సహకారంతో వైద్య శిబిరం నిర్వహించారు. వర్షం కారణంగా పాఠశాల నుంచి విద్యార్థులు ఇంటికి వెళ్లే మార్గంలో పెద్ద గుంటలో నీరు చేరడంతో తీవ్ర ఆందోళన నెల కొంది. గ్రామస్తులు సమన్వయంతో మా పిల్లల భద్రత కోసం గుంతను పూడ్చారు.

నిర్మాణంలో ఉన్న నూతన భవనాన్ని చక్కగా పూర్తి చేయాలని. రూత్ తన నర్సింగ్ చదువును విజయవంతంగా పూర్తి చేయడానికి. మన విద్యార్థినుల తల్లిదండ్రులు తమ చెడు అలవాట్లను విడనాడి తమ పిల్లల కోసం ప్రార్థించేందుకు ముందుకు రావాలి. నిరంతరం ఇబ్బంది పెట్టే పాలోస్ పశ్చాత్తాపం కోసం. జరగబోయే మా ఇంటి పిల్లల పూర్వవిద్యార్థుల సమావేశం విజయవంతం కావడానికి.

16
సెప్టెంబర్
సోమవారం

**పుట్టిన రోజు**
శ్రీమతి హెనా కుమారి గంసాల్వేస్

# పశ్చిమ బెంగాల్

## గంగారాంపూర్

### దిహే & చరణి

5 గురు యేసుక్రీస్తును తమ రక్షకునిగా అంగీకరించారు. 17 గ్రామాలలో సువార్త ప్రకటన జరిగినప్పుడు అనేకమంది ప్రజలు సువార్తను విన్నారు. జీసస్ ఫిల్మ్‌ను 9 గ్రామాల్లో ప్రదర్శించారు. ఒక కొత్త ఆరాధన కేంద్రం ఏర్పాటు చేయబడింది.

సుజిత్ కిస్కు, మొగిలాల్ తుడు, తోపాస్ ముర్ము, మంగళ్ హన్స్‌డక్ సువార్త వినడానికి ఆసక్తిని కనబరుచునట్లు, రక్షణ పొందునట్లు. చర్చి పెద్దలు - సువప్పన్ మార్డి, శామ్యూల్ హెమ్రాన్ మరియు దినేష్ ముర్ము ఆధ్యాత్మికంగా ఎదగడానికి మరియు తదనుగుణంగా చర్చిని నడిపించడానికి. పనపోగర్ గ్రామంలో చర్చి నిర్మాణానికి అనువైన స్థలాన్ని సేకరించాలి.

## బాలూర్ఘాట్

### కింగ్స్‌లే లివింగ్‌స్టన్ & డెల్ఫిన్, రంజన్

బెలిన్ గ్రామ ప్రజలు చాలా ఉత్సాహంగా సువార్తను వింటున్నారు. 15 గ్రామాలలో, సువార్త ప్రకటన జరిగినప్పుడు అనేక మంది విన్నారు మరియు వారి కోసం ప్రార్థించమని మిషనరీలను కోరారు. అహ్మద్‌పూర్ గ్రామంలో కొత్త ఆరాధన బృందాన్ని ఏర్పాటు చేశారు. సీతా నత్పట్ కామెర్ల నుండి, డోలాసోరన్ పాము కాటు నుండి మరియు లోబోని కిస్కు వైరల్ జ్వరం నుండి స్వస్థత పొందారు.

కోపర్డ మరియు ఎక్మాలి గ్రామాలలో సువార్త ప్రబలంగా ఉండటానికి. కొంగి, సక్రానిమా, రంధే నగర్ మరియు డోన్నీ గ్రామాలలో చర్చిల నిర్మాణానికి ప్రభువు సహాయం కొరకు. లతిక హెమ్రోమ్, జామిన్ కిస్కు, పుతు టుడు మరియు రాజ్‌కుమార్ సోరెన్‌లు అన్ని అడ్డంకులను అధిగమించి, క్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవాలి. యువత చర్చి ఆరాధన కార్యక్రమాల్లో పాల్గొనేందుకు.

## యెహోవా షాలోమ్!

మహారాష్ట్రలోని ఇగత్‌పురి ఫీల్డ్‌లో మనీషా పడిపోవడంతో ఇంట్లో ఏ పని చేయలేక, రెండో బిడ్డను కనలేక నిత్యం భర్తతో గొడవ పడుతూ అశాంతితో జీవితం గడుపుతోంది. ఆమె కోసం నిరంతరం ప్రార్థనలు చేయబడినప్పుడు, ఆమె బిడ్డతో ఆశీర్వదించబడింది మరియు ఆమె తన భర్తతో శాంతియుతంగా జీవిస్తుంది. దేవునికి ధన్యవాదాలు!

# 17 సెప్టెంబర్
మంగళవారం

## పకుహాట్

### రామకృష్ణ & అంజలి

6 గురు వ్యక్తులు క్రీస్తు రక్షకునిగా అంగీకరించారు. మరియం తుడు క్లిష్ట పరిస్థితిలో ప్రభువు వైపు చూసినప్పుడు సురక్షితమైన ప్రసవం జరిగింది. విశ్వాసి సపోల్ భూస్థాపనకు గ్రామస్తులు రాని పరిస్థితుల్లో విశ్వాసులు సపోల్ యొక్క భూస్థాపనను క్రైస్తవ పద్ధతిలో నిర్వహించారు.

రావ్ంగా మరియు తల్లిక్కత్ గ్రామాలలో జరుగుతున్న ఆరాధన సమూహాలు క్రమంగా సమ్మేళనాలుగా మరియు చివరికి చర్చిగా మారడానికి. ఉత్తర కర్మ, సల్కోనా గ్రామాల విశ్వాసులు ఆదివారం ఆరాధన కార్యక్రమాలకు ప్రాముఖ్యతనిచ్చి, చర్చికి రావాలి. ఉలంధర్, నిమ్దంగా, ఉతర్ కర్మ మరియు సల్కోనా సమ్మేళనాలకు చెందిన చర్చి పెద్దలు తమ చర్చిల ను ప్రభావవంతమైన రీతిలో నడిపించడం కోసం. సామూహిక ప్రార్థనలకు ప్రతిస్పందనగా గర్భం దాల్చిన సుమితకు సురక్షితమైన ప్రసవం కొరకు.

## ఇతాహార్

### అస్తబన్ ఆదిత్య & మణిని కుమారి

6 గురు వ్యక్తులు క్రీస్తును తమ రక్షకునిగా స్వీకరించారు. జీసస్ ఫిల్మ్ స్క్రీనింగ్ ద్వారా 10 గ్రామాల్లో మొదటిసారిగా సువార్త ప్రకటించబడింది. గుమిగూడిన వారికి సువార్త కరపత్రాలు కూడా పంపిణీ చేయబడ్డాయి. రాత్రి సమయంలో నిర్వహించిన సత్సంగ్‌లలో పలువురు పాల్గొన్నారు . చిన్న ప్రార్థన సెల్ గ్రూప్ లీడర్స్ శిక్షణ నిర్వహించాము.

సత్సంగ్‌లకు హాజరైన 63 మంది మరియు జీసస్ చిత్రాన్ని వీక్షించిన 165 మంది వ్యక్తుల జీవితాలను ప్రభువు స్పృశించాలని. మా స్థానిక సువార్తికుడు సుజన్ హేమ్బ్రోమ్ మరియు జిరామనే మార్టి కుటుంబాలకు ప్రభువు బిడ్డను అనుగ్రహించునట్లు. 26 మంది వ్యక్తులు తమ సందేహాలను దేవుని వాక్యం సహాయంతో నివృత్తి చేసుకోవడానికి తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవడానికి సిద్ధమయ్యారు.

## ప్రార్థనలకు సమాధానం ఇచ్చే దేవుడు!

గుజరాత్‌లోని సూరత్ మిషన్ ఫీల్డ్‌లో గణేష్ నగర్‌కు చెందిన పుష్పా బెన్ మంచి క్రైస్తవ విశ్వాసి. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నందున ఉచితంగా ప్రభుత్వ గ్యాస్ సిలిండర్ ఇవ్వాలని కోరింది. గ్రామానికి ఉచిత గ్యాస్ సిలిండర్ అందజేసినప్పుడు ఆమె పేరు మొదటి స్థానంలో ఉన్నప్పటికీ ఇప్పటికీ సిలిండర్ రాలేదు. 13 రోజుల పాటు నిరంతర ప్రార్థనల తర్వాత, దేవుడు ఆమెకు సిలిండర్ అందుకోవడానికి సహాయం చేశాడు.

18

సెప్టెంబర్

బుధవారం

ఉపవాస ప్రార్థన దినం

## పుట్టిన రోజు

వై. జాన్ స్టీఫెన్

## మాల్దా

### ఉదీప్త కుమార్ & సూర్యకాంతి

జీసస్ ఫిల్మ్‌ను 2 గ్రామాల్లో ప్రదర్శించారు. 57 మంది వ్యక్తిగతంగా సువార్తను విన్నారు. విషసర్పం కాటుకు గురై ప్రాణాలతో పోరాడుతున్న సజోతి బహరియా కోలుకున్నాడు. శరీరంలో విపరీతమైన బలహీనత కారణంగా ఏ పనీ చేయలేని సువాన్ బహారియా ప్రార్థన వల్ల స్వస్థత పొంది ఆరోగ్యం బాగానే ఉంది.

పరిచర్యలను వ్యతిరేకిస్తున్న సర్జా బహారియా మరియు అతని కుటుంబం మారుమనస్సు కొరకు. జలగుండి చర్చి నిర్మాణం విజయవంతంగా పూర్తి కావడానికి. పైనాచి చర్చి విశ్వాసులు ఆదివారం ఆరాధన సేవ యొక్క ప్రాముఖ్యతను అర్థం చేసుకోవడానికి పక్షవాతం నుండి రోప్‌సంధ్ మరియు సునీల్ స్వస్థత కొరకు. స్వచ్ఛమైన తాగునీరు అందక రోగాల బారిన పడుతున్న పిచ్చమల గ్రామ ప్రజలకు మంచినీటి సరఫరా కోసం.

## జంబాని

### ఎఫ్రాయిం మల్లి & ప్రసోంసిత

రోగిడా గ్రామంలో ఒక వ్యక్తి క్రీస్తును రక్షకునిగా అంగీకరించాడు. అక్వాబాద్, కుసుమ్‌కట్లి, అంకర్‌గునియా, పినాసోల్ మరియు సంగరం గ్రామాలలో సువార్త ప్రకటించగలిగాము. పినాసోల్ గ్రామంలో ప్రతి ఇంటిలో వ్యక్తిగత సువార్త ద్వారా సువార్తను పంచుకోగలగడానికి ప్రభువు సహాయం చేశారు. సువార్త కరపత్రాలు పంపిణీ చేయబడినప్పుడు, ప్రజలు మిషనరీలను ప్రార్థించడానికి వారి ఇళ్లకు ఆహ్వానించారు.

ప్రతిగ హన్స్‌డా చర్చికి వెళ్లడాన్ని వ్యతిరేకించే ఆమె కుటుంబం నుండి వచ్చిన వ్యతిరేకత కోసం మరియు ఆమె కుటుంబం మన ప్రభువు ప్రేమను అనుభవించడానికి. రాంనగర్ చర్చికి సంబంధించిన భూ సమస్య శాంతియుతంగా పరిష్కరించబడాలి రామ్‌రాస్ హేమ్బ్రోమ్ మరణం వల్ల బాధపడుతున్న కుటుంబ ఆదరణ కొరకు. . అనారోగ్యంతో చాలా కాలంగా మంచాన పడిన బ్యూటీ బుసాన్ వైద్యం కోసం.

19
సెప్టెంబర్
గురువారం

**పుట్టిన రోజు**

శ్రీమతి గోర్ల రాబర్ట్ విలియం, , ప్రత్యూష్ నాయక్

## తపన్

### హరమోహన్ & సుసామా

11 మంది వ్యక్తులు యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. గతంలో తన కుటుంబాన్ని చర్చికి రాకుండా నిషేధించిన శామ్యూల్ సోరెన్, తన అనారోగ్యానికి ప్రార్థనల ద్వారా స్వస్థత పొందడంతో పరివర్తన చెంది క్రీస్తుపై తన విశ్వాసాన్ని ఒప్పుకున్నాడు. రక్తస్రావంతో బాధపడుతున్న పుల్మాని మరాండి స్వస్థత కొరకు. దాస్పి, అంటోల్ మరియు పొనహర్ గ్రామాలలో తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవడానికి సిద్ధంగా ఉన్నారు.

నెగంబ గ్రామంలోని సండే స్కూల్ టీచర్‌యైన సావిత్రి గుండెలో కణితితో బాధపడుతుంది మరియు 12 ఏళ్ల జయదేవ్ మెడలో కణితి నుండి స్వస్థత కొరకు. జస్వాన్ సోరెన్ వినికిడి సమస్య నుండి, రాజి మరాండీకి ప్రభువు బిడ్డను అనుగ్రహించునట్లు.

# ఛత్తీస్‌ఘర్

## టప్కారా

### అరుణ్‌కుమార్ సారథి

4 గ్రామాలలో సుమారు 50 మందికి సువార్తను పంచుకోగలిగాము. కేర్జి గ్రామానికి చెందిన మధు క్రీస్తు యేసుపై విశ్వాసాన్ని ఒప్పుకున్నాడు. కాకట్టా, పున్నెరా మరియు బెర్జీ ప్రాంతాలలో రాత్రి సత్సంగ్‌లు నిర్వహించారు. ఉమాన్సియా ప్రాంతంలో జరిగిన ఆరాధన కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు. సెమ్‌మార్‌సర్ గ్రామంలో నిలిచిపోయిన ఆరాధన కార్యక్రమాలు పునరుద్ధరించబడి దేవుని మహిమ కోసం పునప్రారంభించబడ్డాయి.

విశ్వాసి బజన్ భార్య మానసిక కుంగుబాటు నుండి విముక్తి పొందాలి. భరత్‌పర, పున్నెర, మహదేవ్‌ముడ గ్రామ చర్చిలలో మరమ్మత్తుల కొరకు. దబ్గారా ప్రాంతంలో యువత క్రీస్తు తెలుసుకునేటట్లు. ప్రతిమ మరియు శశి డిప్రెషన్ నుండి కోలుకోవడానికి.

## వడ్రాఫ్ నగర్

### భూపతి & పౌలిన్ మేరీ

సువార్త 26 గ్రామాలలో ప్రకటించబడింది. ఒక సంవత్సరం విరామం తర్వాత లమెరి గ్రామంలో ఆరాధన సేవను పునప్రారంభించేలా దేవుడు మాకు సహాయం చేశాడు. కోయివా గ్రామంలో కొత్తగా ప్రారంభించిన ఆరాధన కార్యక్రమాలు నిరంతరం పురోగమిస్తున్నాయి. ఈ ఆరాధన సేవలో పాల్గొనే 20 మంది వ్యక్తుల విశ్వాసంలో ఎదుగుతున్నారు.

ప్రదాపూర్, రాజ్‌పూర్ మరియు వడ్రాఫ్ నగర్‌లోని ప్రజలందరికీ సువార్త ప్రకటించబడాలి. సువార్తకు వ్యతిరేకంగా వ్యవహరించే వారి పశ్చాత్తాపం కోసం. విశ్వాసులు హింసల మధ్య తమ విశ్వాసంలో స్థిరంగా ఉండేందుకు. వెనుకబడిన విశ్వాసులు ప్రభువు వైపు తిరిగి వచ్చునట్లు. ప్రభువు మా మిషనరీ భార్యకు సురక్షితమైన ప్రసవాన్ని అనుగ్రహించునట్లు.

**20**
**సెప్టెంబర్**
శుక్రవారం

**పుట్టిన రోజు**
జోహాన్ మాల్టో

# ఒడిస్సా

## బాసుదేవ్ మాల్టో & బసంతి మాల్టో, అబ్రహం, సురేష్ మాల్టో

18 మంది వ్యక్తులు తమ పాత పాపపు అల వాట్లను విడిచిపెట్టి, యేసుక్రీస్తును తమ ప్రభువు మరియు రక్షకునిగా ఒప్పుకున్నారు. నిర్వహించిన మెగా గాస్పల్ ఔట్రీచ్ మీట్‌లో 12 గ్రామాల నుండి 3896 మంది సువార్త విన్నారు మరి యు సుమారు 9100 కరపత్రాలు పంపిణీ చేయబడ్డాయి. 250 కొత్త నిబంధనలు ప్రజలకు అందించాము. దొండా చర్చిలో నిర్వహించిన సమావేశానికి అనేక మంది ప్రజలు పాల్గొని దేశ క్షేమం కొరకు ప్రార్థించారు. దట్టమైన అడవి ప్రాంతాలలో ఉన్న జోజోకుట్టు గ్రామానికి చెందిన లక్ష్మణ్‌కు సువార్త ప్రకటించబడింది. అతడు ప్రభువును తెలుసుకోవాలని ఆసిక్త చూపిస్తున్నాడు. రేపల్దువ, ప్రజాముడ మరియు మహాదిస చర్చిల సమ్మేళనాలు ఫలవంతం కావడానికి సువార్త ప్రచార కార్యక్రమాలు నిర్వహించబడ్డాలి. చర్చి పెద్దల శిక్షణ కోసం, యూత్ అండ్ సోల్ విన్నర్స్ శిబిరం ఫలవంతం కావడానికి. రేపల్దువ, జములి, దుర్గైసాయి , పరాజముడ మరియు పురుషాయిలలో సమ్మేళనాలు నిర్వహించాలని ప్రణాళిక చేయబడింది . సునీల్ పరి మరియు బాసుదేవ్ బిస్వా దురాత్మ ప్రభావం నుండి నుండి విడుదల పొందాలి. టిబితో బాధపడుతున్న జగ్‌మోహన్ స్వస్థత కొరకు.

# దెంకనల్

## అశోక్ నాయక్ & సురభి

10 మంది వ్యక్తులు క్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకున్నారు. కాళ్లు వాచిపోయిన తాళ్ల ముండా విశ్వాసుల ప్రార్థనల కారణంగా కోలుకుంటున్నాడు. మమతా హేంపేజ్ దుష్ట ఆత్మ నుండి విముక్తి పొందింది. జమాలి, అల్కపట్నా, కుతుకట్టు మరియు అలన్స్ గ్రామాలలో సువార్త పరిచర్య మంచిగా జరిగింది.

ధుర బుర్తీ , లక్ష్మణ్ బుర్తీ, బజారా ముండా, పంకజ్ ముండా, రాజీ ముండా మరియు జయంతి ముండా కుటుంబాల రక్షణ కొరకు. కాలు విరిగిన బాలన్ ఎక్రా త్వరగా కోలుకోవడం కోసం. టిబి నుండి పంగల్ ముండా స్వస్థత కొరకు.

## 21 సెప్టెంబర్ శనివారం

### పుట్టిన రోజు

కె. ప్రశాంతకుమార్, ఎబినేజర్ శామ్యూల్

## జాషిపూర్

### శామ్యూల్ & హవిలా,
### అరవింత్ కుమార్ & హెలెన్

13 మంది వ్యక్తులు ప్రభువును అంగీకరించారుర. మనోజ్ సిర్కా యొక్క మేకలు అడవిలోకి వెళ్ళినప్పటికి సురక్షితంగా తిరిగి వచ్చాయి. మా స్థానిక సువార్తికుడు తన స్వంత మోటర్ బైక్ కొనడానికి మరియు మొదట్లో అతనిని వ్యతిరేకించిన తల్లిదండ్రులు ఇప్పుడు అతని పరిచర్యలో అతని సహచరులుగా మారారు. మొదట నడవలేని స్థితిలో ఉన్న రామకి వైద్యం అందింది. లంబుగడ గ్రామంలో నూతనంగా ఆరాధన సంఘం ఏర్పాటు చేశారు. సుగంటి సాయి గ్రామంలోని మా జెసిపూర్ గర్ల్స్ హెూమ్ విద్యార్థిని 10 వ తరగతి పరీక్షల్లో తన పాఠశాలలో ప్రథమ స్థానంలో నిలిచింది.

పంగీలా బుర్టీ మరియు రామచంద్ర బుర్టీలు రక్షణ పొందాలి. సువార్తను వ్యతిరేకించే బంధువు హరి బర్తీ జీవితాన్ని ప్రభువు తాకడం కోసం. కంటి జబ్బు నుండి సురుకు మునికి వైద్యం కొరకు, తీవ్రమైన మెడనొప్పితో బాధపడుతూ మెడ కూడా తిప్పుకోలేకపోతున్న గురువారికి స్వస్థత కొరకు. విద్యార్థినీలు ఆత్మీయంగా మరియు లౌకికంగా ఎదగడానికి.

## రిములి

### శంకర్ పి & జెలిన్

3గురు వ్యక్తులు యేసుక్రీస్తును తమ ప్రభువుగా మరియు రక్షకునిగా అంగీకరించారు. నోయిబంగా గ్రామానికి చెందిన మన విశ్వాసి ముండా ఇంటిని కొందరు మత ఛాందసవాదులు చుట్టుముట్టి 4 రోజులపాటు చేతబడి చేసి అతని విశ్వాసాన్ని విడనాడాలని బెదిరించినప్పటికీ, ముండా తన విశ్వాసంలో దృఢంగా మరియు స్థిరంగా నిలిచాడు. నోయిబంగా గ్రామంలోని అజయ్ ముదా తాత చనిపోయినప్పుడు భూస్థాపన క్రైస్తవ పద్ధతిలో ఎటువంటి అవాంతరాలు లేకుండా జరిగాయి. లోగినిపేసి గ్రామంలో హింసల మధ్య విశ్వాసులు తమ విశ్వాసంలో స్థిరంగా ఉన్నారు.

జాముతి మరియు గుండానియా గ్రామంలో చర్చి నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలి. వేసవిలో నీటి కొరతతో ఆగిపోయిన నిర్మాణ పనులన్నీ మళ్లీ ప్రారంభమయ్యాయి. పిల్లల మధ్య చేసిన క్రైస్తవ పరిచర్య అంతా ఫలించటానికి. చదువుకున్న యువతులు పరిచర్యకు సహకరించడానికి. జంపూరా గ్రామంలో ఆరాధన కార్యక్రమాలు నిర్వహించడం కోసం, కొత్త గ్రామాల్లో పరిచర్యకు మిషన్ కార్యకర్తల అవసరం కోసం. స్వస్థత పొందిన వెంటనే యేసుక్రీస్తును మరచిపోయే వ్యక్తులు, వారి కోసం దేవుని మంచితనాన్ని గుర్తుంచుకొని ప్రభువును రక్షకునిగా అంగీకరించాలి.

**22 సెప్టెంబర్ ఆదివారం**

## రాయ్‌రంగ్‌పూర్

### కూన చంద్ర పైక్ & కృతాంజలి

దుంగరపాణిలో విశ్వాసుల కోసం ఒక రోజు సమావేశం మరియు లుకానియాలో ఒక రోజు ఆత్మ విజేతల శిబిరం నిర్వహించారు. వెహా సంఘంలో విశ్వాసులు పరిచర్యకై ఆసక్తి చూపుతున్నారు. మా మిషనరీ కొడుకు కమలేష్ సీఏ పరీక్షల్లో మంచి మార్కులు సాధించి చార్టర్డ్ అకౌంటెన్సీ కోర్సుకు అర్హత సాధించాడు.

11 కుటుంబాలు తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోడానికి సిద్ధంగా ఉన్నందున ప్రభువు వారికి సహాయం చేయునట్లు. ఒక సం॥ము బాలుడికి శస్త్రచికిత్స విజయవంతంగా పూర్తి చేయడం కోసం. కూచిపాల్ మరియు సునపాడు గ్రామాలలోని విశ్వాసులు మరియు అవిశ్వాసుల మధ్య శాంతియుత సయోధ్య జరగడానికి . చర్చి పెద్దల ప్రణాళికా సమావేశాన్ని విజయవంతంగా నిర్వహించడం కోసం.

# గుజరాత్

## చోరంబ & కదోడ్

### పుష్పరాజ్ ఆర్ & జోతి నిర్మల

కదోడ్‌లో కొత్త ఆరాధన కేంద్రం స్థాపించబడింది. జాత్‌పూర్‌లో తొలిసారిగా నిర్వహించిన రాత్రి సమావేశంలో దాదాపు 25 మంది పాల్గొన్నారు. రాగిపుర,సెరిమా గ్రామాల్లో నిర్వహించిన మహిళా ప్రత్యేక సమావేశాల్లో పలువురు మహిళలు పాల్గొన్నారు. పొలంలో పనిచేస్తున్నప్పుడు సంథిల్ బెన్ విషపూరితమైన పాము నుండి రక్షింపబడింది.

కేన్సర్ వ్యాధితో బాధపడుతున్న కస్వార్ గ్రామానికి చెందిన సావిత్రి బెన్ వైద్యం కోసం . హరిపురా గ్రామానికి చెందిన కిరణ్‌బాయి రాత్రి మీటింగ్‌ల నిర్వహణకు స్థలం ఇచ్చేవారు, మత ఛాందసవాదుల బెదిరింపుల కారణంగా వారు ఇప్పుడు నిరాకరిస్తున్నందుకు ప్రభువు జోక్యం కొరకు. చనిపోయిన వారిని పాతిపెట్టే విషయంలో విశ్వాసులకు - అవిశ్వాసులకు మధ్య ఏర్పడ్డ సమస్యలు శాంతియుతంగా పరిష్కరించబడాలి. కింపురా గ్రామంలో జరిగే ఆరాధన సేవకు వృద్ధులు మాత్రమే కాకుండా యవ్వనస్థులు కూడా హాజరు కావాలి.

## అద్భుతాలు చేయు దేవుడు

చన్‌పహార్ గ్రామానికి చెందిన డులెల్లే పహారిన్ గర్భవతి మరియు చాలా బలహీనంగా ఉన్నందున మా చర్చి విశ్వాసులు వెళ్లి ఆమె కోసం ప్రార్థించినప్పుడు, ప్రభువు తన ఇంట్లోనే ఆడపిల్లను సురక్షితంగా ప్రసవించేలా చేశాడు. ఇప్పుడు ఆమె మరియు ఆమె కుటుంబం ప్రభువును అంగీకరించారు. ఈ అద్భుతాన్ని చూసిన తర్వాత, ఆమె పొరుగున ఉన్న రెండు కుటుంబాలు కూడా మా ఆదివారం మందిరానికి ఆరాధనకు హాజరవుతున్నారు.

23
సెప్టెంబర్
సోమవారం

**పుట్టిన రోజు**

డానియేల్ విజయరాజ్, శ్రీమతి లౌర్దు మేరి గిరి బాబు, శ్రీమతి జాస్మిన్ కవితా దెన్‌సింగ్

## బోడోలి

### యేసుబాబు & ఉష

వెరమాత గ్రామంలో నిర్వహించిన మహిళా సమ్మేళనంలో పాల్గొని తమ పొరుగువారి రక్షణ కోసం ప్రార్థించిన 50 మంది మహిళలకు. ప్రార్థనా సమావేశాన్ని నిర్వహించడానికి సనోలి గ్రామం నుండి ఆహ్వానం కోసం. 3 గ్రామాల్లో ఫాలోఅప్ పరిచర్య జరిగింది.

సోనాల్ బెన్, పార్థిబెన్, పజ్రీ బెన్‌లను వ్యతిరేకించే కుటుంబ సభ్యులు హృదయాన్ని మార్చుకుని, యేసుక్రీస్తు ప్రేమను అనుభవించడానికి. రజ్వీ తన పొలం నుండి కూరగాయల లోడుతో తిరిగి వస్తుండగా దారిలో పాము ఎదురైంది. అతను భయాందోళనతో కూరగాయలను విసిరి ఇంటికి పరిగెత్తాడు. ఆ రాత్రి తన మంచం అడుగున పాము చుట్టుముట్టడం గమనించి, అతను భయంతో వణికిపోయాడు. అతని భయం నుండి విముక్తి పొందడం కోసం. ప్రమాదంలో తలకు గాయమైన అశ్విన్ వైద్యం కోసం.

## విజయనగరం

### విజయకుమార్ & సుశీల

ఈ సంవత్సరం ఇప్పటివరకు క్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకున్న 66 మంది వ్యక్తులు. సువార్త పట్ల చాలా సంవత్సరాల నిరంతర వ్యతిరేకత తర్వాత, ఇప్పుడు సిక్కారి గ్రామంలో చర్చి నిర్మించబడుతోంది. అమృత్ బాయి దురాత్మ దాడుల నుండి విముక్తి పొందింది.

సిక్కారి చర్చి దాని పురోగతికి ఎటువంటి అవాంతరాలు లేకుండా పూర్తి చేసి, దేవుని మహిమ కోసం ప్రతిష్ట చేయబడింది. క్రైస్తవ సువార్తను వ్యతిరేకించే సోవ్ు గ్రామానికి చెందిన హిందాలాల్ మరియు బత్రిలాల్ మనసు మార్చుకుని వారి మతోన్మాద కార్యకలాపాలకు స్వస్తి చెప్పాలి. క్రైస్తవ్యానికి వ్యతిరేకంగా గ్రామస్తుల ను రెచ్చగొడుతున్న పుష్మి గ్రామానికి చెందిన కమలేష్ కోసం. గత 5 సంవత్సరాలుగా దుష్టశక్తుల వేదనలో ఉన్న గోకిలా బెన్ విడుదల కొరకు.

## ఎఫ్ఫాతా – తెరవబడు

రాజస్థాన్‌లోని ఖేర్వాడా ఫీల్డ్‌లోని హంజా ఖరాడీకి చెందిన ఓబాడా చర్చి పెద్ద బిందాస్ అవినాష్ కూలీ పనిలో నిమగ్నమై ఉండగా అకస్మాత్తుగా విద్యుత్ షాక్‌కు గురయ్యాడు. పైకప్పు మీద నుంచి కింద పడి స్పృహ కోల్పోయాడు. అతని సహోద్యోగులు అతన్ని ఆసుపత్రికి తీసుకువెళ్లారు మరియు అతని కోసం ప్రార్థన చేయమని చర్చికి సమాచారం అందించారు. అతను స్పృహలోకి వచ్చాడు, కానీ 6 రోజులు మాట్లాడలేకపోయాడు. చర్చి అతని కోసం హృదయపూర్వకంగా ప్రార్థించింది. ప్రభువు అతనిని హత్తుకున్నాడు మరియు అతను చివరకు మాట్లాడగలిగాడు. ప్రస్తుతం కంప్యూటర్ కోర్సు చదువుతున్నాడు.

## 24 సెప్టెంబర్
మంగళవారం

**పుట్టిన రోజు**

శ్రీమతి నిర్మల మిత్రన్, శ్రీమతి శాంతిలాల్ కృష్ణన్ కుమార్

## నస్వాది

### హెన్రీ సొలొమన్ &ఏంజెల్ జెబా

ఇద్దరు వ్యక్తులు యేసుక్రీస్తును రక్షకునిగా అంగీకరించారు. జోగానస్వార్ మరియు బట్టా గ్రామాలలో మొదటిసారిగా సువార్త ప్రకటించబడింది. జీసస్ ఫిల్మ్ 20 చోట్ల ప్రదర్శించారు. విశ్వాసులకు సోల్ విజేతల శిక్షణను అందించారు. హెర్మగిరి గ్రామంలో నూతన ఆదివారం ఆరాధన కార్యక్రమం ప్రారంభమైంది. చుట్టుపక్కల సమాజానికి ఉపయోగపడే చిల్డ్రన్స్ హోం నిర్మాణానికి అనువైన స్థలం సర్వే ప్రారంభమైంది.

సుక్లీబెన్ మరియు సంధియాబాయి కుటుంబాలు సువార్త పట్ల ఆసక్తిని కనబరుస్తూ, క్రీస్తుపై విశ్వాసాన్ని కాపాడుకొనేటట్లు. పక్షవాతంతో బాధపడుతున్న కరోడి గ్రామానికి చెందిన సుమన్‌కు స్వస్థత కొరకు. ధత్వి కమ్యూనిటీ ప్రజలలో ప్రభువు రక్షణ కార్యం కొరకు. రాబోయే యువజన శిబిరం ఫలవంతం కావడానికి.

## సెలంబ

### యువనేష్ & ఝాన్సీ రాణి

సవేని గ్రామానికి చెందిన రవిదాస్ కిడ్నీలో ఇన్ఫెక్షన్ నుండి ప్రార్థన ద్వారా వైద్యం పొందారు. ఈశ్వర్ బాయి పొలంలో పని చేస్తున్నప్పుడు దాడి చేసిన పాము నుండి అద్భుతంగా తప్పించుకున్నాడు. 110 మందికి సువార్త ప్రకటించబడింది మరియు కోరుకున్న వారికి 7 బైబిళ్లు మరియు 8 కొత్త నిబంధనలు అందించబడ్డాయి. ప్రభువు తన దయతో సమృద్ధిగా వర్షాలను కురిపించారు.

పరిచర్యకు కట్టుబడి ఉన్న ఆశిష్ మరియు దిలీప్ కోసం. కొంతమంది మధ్య ఉన్న వ్యక్తిగత శత్రుత్వం కారణంగా, సులి సంఘంలోని చర్చిలో విశ్వాసుల మధ్య ఐక్యత లోపించింది. ఓవ్లాన్ మరియు కొలివాడ గ్రామంలో చర్చి నిర్మాణానికి అనువైన భూమిని సేకరించాలి. ప్రభువు మన విశ్వాసుల పొలాల్లో పంటను ఆశీర్వదించడానికి.

## కావంత్

### అఖిలేష్ & కిరణ్ దేవి

26 మంది వ్యక్తులు తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవడానికి సిద్ధంగా ఉన్నారు. 10 కొత్త కుటుంబాలు విశ్వాసంలోకి వచ్చాయి. దుష్టాత్మ నుండి విముక్తి పొందిన నవీజీ బాయి మరియు సైనా బెన్. కంటి చూపు తగ్గిపోతున్న శాంతి బెన్ ప్రార్థనల వల్ల స్వస్థత పొందింది. రోగనిర్ధారణ చేయబడని వ్యాధి కారణంగా మంచాన పడిన విశ్వాసి సూరజ్ కోసం విశ్వాసులు ప్రార్థన చేసినప్పుడు, ప్రభువు తన దయతో స్వస్థతను అందించాడు.

సాంఘిక హింసల కారణంగా తమ విశ్వాసం నుండి వైదొలిగిన 13 కుటుంబాలు ప్రభువు వద్దకు తిరిగి వచ్చునట్లు. గత 9 నెలలుగా డయేరియాతో బాధపడుతున్న రమతియా బాయి కొరకు. ఆదివారం పాఠశాల తరగతులకు బోధించడానికి మరియు ఈ ఉపాధ్యాయ నియామకాల శిక్షణ కోసం ఉపాధ్యాయుల అవసరం కోసం.

ఉపవాస ప్రార్థన దినం

25 సెప్టెంబర్

బుధవారం

**పుట్టిన రోజు**

ఎన్. ఆల్బర్ట్ ప్రభాకరన్

# దాద్రా నగర్ హవేలి

## ఖాన్వేల్

### అరుల్ అసీర్ & సుగుణ

గొంతులో ఇన్ఫెక్షన్ నుండి సిస్తా గ్రామానికి చెందిన యస్వంత్ స్వస్థత పొందుకున్నాడు. అన్వీర్ గ్రామానికి చెందిన నవసు బాయి కాళ్ల వాపు మరియు వాపుతో సంబంధం ఉన్న మంట నుండి స్వస్థత పొందింది. సురంగి గ్రామానికి చెందిన దినేష్ కిడ్నీ వ్యాధికి వైద్యం పొందాడు. సిక్కాల్దా గ్రామంలో నివాసముంటున్న సోనియాబాయి చాలా రోజులుగా నడవలేని స్థితిలో ఒక ఆవు ఉంది. ప్రార్థనల తరువాత, ఇప్పుడు లేచి నడవ గలుగుతుంది.

వాసున గ్రామానికి చెందిన దిలీప్ ఉబ్బిన పేగు సమస్య నుండి వైద్యం పొందేందుకు. పురుగుల కాటుతో ముఖం వాచిపోయిన కన్నోలికి చెందిన సుమన్‌కు వైద్యం అందేందుకు. చాలా కాలంగా రుతుక్రమ సమస్యలతో బాధపడుతున్న ధక్షణా బెన్ వైద్యం కొరకు. సిస్తా గ్రామానికి చెందిన రోనక్ చర్మ ఇన్ఫెక్షన్ నుండి వైద్యం పొందడం కోసం.

# మహారాష్ట్ర

## చోప్డా

### భంగ్‌సింగ్ వసవ & యెమెన్ బెన్

కంధిలి గ్రామంలో నూతనంగా ఆరాధన కేంద్రాన్ని ప్రారంభించారు. అంబ్నేర్ మరియు రాంపూర్ గ్రామాలలో పనిచేసే ప్రార్థనా కూటాలు దేవుని మహిమ కొరకు చర్చిలుగా మారాయి. మహదేవ్ గ్రామంలో ఒక కొత్త కుటుంబం విశ్వాసంలోకి వచ్చింది. మా ఇంటి నుండి తప్పించుకున్న కిరణ్ అనే యువకుడు హైవేలో ప్రమాదం నుండి అద్భుతంగా రక్షించబడ్డాడు.

గత రెండు సంవత్సరాలుగా తనను వేధిస్తున్న దుష్టాత్మ నుండి సురేష్ విముక్తి పొందాలి. రాందాస్‌ను టిబి నుంచి స్వస్థత పొందాలి. డిప్రెషన్‌తో బాధపడుతున్న బిందు కోల ుకునేటట్లు. కాల్షియం లోపం కారణంగా కాళ్లు వంచలేకపోయిన రోహిత్ వైద్యం పొందేందుకు

## తలసరి

### గెడ్డం శ్రీనివాసరావు & రాజ్యలక్ష్మి

సన్సోరి గ్రామానికి చెందిన ఆర్తిని ఆసుపత్రికి తీసుకెళ్లగా అక్కడ ఆమెకు మెదడులో రక్తస్రావం ఉన్నట్లు నిర్ధారణ అయింది మరియు శస్త్రచికిత్సకు సలహా ఇవ్వబడింది. విశ్వాసులు ప్రార్థన చేసినప్పుడు, ఆమె శస్త్రచికిత్స అవసరం లేకుండా ఆసుపత్రి నుండి డిశ్చార్జ్ చేయబడింది. రాంపూర్, కడోత్రా మరియు కాంద్రా సమ్మేళనాలలో విశ్వాసుల శిబిరం నిర్వహించబడింది.

6 సంవత్సరాల వయస్సు గల అరుష్ దినేష్ గుండె జబ్బు నుండి పూర్తి స్వస్థత కోసం. కంజాట్ మరియు సాల్నీ చర్చిలలో వెనుకబడిన విశ్వాసులు ప్రభువులో సహవాసానికి తిరిగి రావడానికి. మహిళల ప్రార్థనా కూటాలు సజావుగా సాగేందుకు. చర్చి పెద్దల శిక్షణా కార్యక్రమాన్ని ఫలవంతంగా నిర్వహించునట్లు.

## 26 సెప్టెంబర్ గురువారం

**పుట్టిన రోజు**

శ్రీమతి రెబకమ్మ పాల్, సీఖక్షతంగ్ జౌ

## మోల్గి

### బిద్యుత్ కుమార్

8 కొత్త గ్రామాలలో దాదాపు 2688 మంది వ్యక్తులు సువార్తను విన్నారు. 14 మంది యేసుపై విశ్వాసం ఉంచారు. 6 కొత్త కుటుంబాలు యేసును రక్షకునిగా అంగీకరించాయి. రసీలీబాయికి సురక్షితమైన నిర్బంధం కోసం. పాము కాటుకు గురైన లీలాకు దేవుని రక్షణ. బ్రెయిన్ ట్యూమర్ నుండి 2 సంవత్సరాల పాప పొందిన వైద్యాన్ని బట్టి.

సువార్తను వ్యతిరేకించే కాజర్గడి గ్రామానికి చెందిన జగనగాని పశ్చాత్తాపం కోసం. చేతులు, కాళ్లు వైకల్యంతో బాధపడుతున్న 5 ఏళ్ల రమేష్ వైద్యం కోసం. మోల్గి, నర్మదా మరియు వట్పలి మిషన్ ఫీల్డ్‌ల విశ్వాసులలో ఆధ్యాత్మిక పునరుద్ధరణ కోసం. విశ్వాసులు సువార్త పరిచర్యలో పాల్గొనడానికి.

## పాల్

### వెంకటేష్ వద్దర్ & షీబా

2 కొత్త గ్రామాలలో ప్రకటించిన సువార్తను 523 మంది విన్నారు. 7 గురు వ్యక్తులు వారి జీవితాల్లో ప్రభును రక్షకునిగా అంగీకరించారు. మహిళా శిక్షణ కోసం 6 గ్రామాల్లో చర్చి పెద్దలకు 13 చోట్ల శిక్షణ ఇచ్చారు. పాము కాటుకు గురై రక్తం కారుతున్న ఓ విశ్వాసి భర్త సీతారాం ప్రార్థనలకు సమాధానంగా కోలుకున్నాడు. నడవలేని స్థితిలో ఉన్న నిమ్మదేయ కోసం, విశ్వాసులు అతని కోసం ప్రార్థించినప్పుడు దుష్టాత్మ యొక్క హింస నుండి స్వస్థత పొందాడు. ప్రార్థన ద్వారా 11 ఏళ్ల తర్వాత సీమాకు పాప పుట్టింది.

4 నెలల పాప రాధ తన శరీరమంతా చర్మపు దద్దుర్లతో బాధపడుతున్న స్థితి నుండి వైద్యం పొందింది. చాలా ఏళ్లుగా డిప్రెషన్‌తో బాధపడుతున్న సునీల్ కోలుకోనున్నాడు.

# కర్ణాటక

## కోలార్

### జోహన్ మాల్టో

సువార్త ప్రకటన, మహిళల సమావేశం విజయవంతంగా నిర్వహించబడుతుంది. పలువురికి కరపత్రాలు పంపిణీ చేశారు. విశ్వాసి శారతమ్మ అంత్యక్రియలు సజావుగా జరిగేందుకు మరియు వచ్చిన వారికి రాబోయే శాశ్వత రాజ్యం గురించిన శుభవార్తను పంచుకునే అవకాశం లబించింది. ఎన్నో ఏండ్లుగా అనారోగ్యంతో మంచాన పడిన లక్ష్మి వైద్యం పొంది ఇప్పుడు ఆరాధన కార్యక్రమాలకు రాగలుగుతోంది.

సత్తరపల్లి గ్రామంలో చర్చి నిర్మాణానికి అనువైన స్థలం సేకరణ కోసం. ప్రస్తుతం సత్తరపల్లి గ్రామ చర్చికి వచ్చి ప్రభువును ఆరాధించే ముత్రావళి, పంజ్రపాలు, డింగ్‌నాక్ మరియు అమ్రోసుల్లు గ్రామాల విశ్వాసులకు ఆరాధన కార్యక్రమాలు ప్రారంభించబడతాయి.

**27**
**సెప్టెంబర్**
శుక్రవారం

**పుట్టిన రోజు**
కొలిన్ హిల్డా గ్రేస్

## మలూర్

### కిషాంత లిమ్మ & ప్రమీల

సంతోష్ తన పాత పాపపు జీవితాన్ని విడిచిపెట్టి, క్రీస్తులో కొత్త జీవితాన్ని స్వీకరించాడు. తన భూమిలో సమృద్ధియైన పంటతో చర్చి పెద్ద మరియు మిషన్‌లో స్వచ్ఛంద సహాయకుడు లోకేష్‌ను ప్రభువు ఆశీర్వదించారు. అలంపాడి చర్చిలోని కావేరమ ఇల్లు లేకుండా వీధుల్లో నివసించవలసి వచ్చినప్పుడు, చర్చి విశ్వాసులు ఆమె బస చేయడానికి అద్దె స్థలాన్ని తమ బాధ్యతగా తీసుకున్నారు. ప్రార్థన ద్వారా వేదానికి మంచి ఉద్యోగం వచ్చింది.

తీవ్రమైన అప్పుల నుండి వెంకటప్పను మరియు అతని కుటుంబాన్ని ప్రభువు రక్షించునట్లు. స్వాతి దుష్టాత్మ నుండి విముక్తి పొందడం కోసం. అంబిక భర్త ఆమెను సంతోషంతో చర్చికి పంపునట్లు. క్రీస్తుపై తమ విశ్వాసాన్ని బహిరంగంగా ఒప్పుకోవడానికి సిద్ధంగా ఉన్న వలస కార్మికుల కోసం. విశ్వాసులను చర్చికి హాజరు కాకుండా నిరోధించే సామాజిక అవరోధాలను అధిగమించడానికి.

## షిరాహట్టి

### ఆషా ప్రాప్త & దీనా

సునీత మరియు ఆమె భర్త విడాకుల అంచున ఉన్నప్పుడు వారి మధ్య సయోధ్య అద్భుతంగా జరిగింది. ఇద్దరు వ్యక్తులు యేసుక్రీస్తును తమ రక్షకుడిగా బహిరంగంగా ఒప్పుకున్నారు. ఎన్నో ఏళ్లుగా బిడ్డలు లేని విజయలక్ష్మికి ప్రభువు బిడ్డను అనుగ్రహించాడు. లక్ష్మి యొక్క విశ్వాసం మరియు ప్రార్థనల కారణంగా, 20 లక్షలకు కోట్ చేయబడిన భూమిని 11 లక్షలకు కొనుగోలు చేయడానికి ప్రభువు ఆమెను అనుమతించాడు.

తపాలా సేవలో ఉద్యోగం కొరకు నిరంతరం ప్రార్థించే గీత కొరకు. చర్మ వ్యాధితో బాధపడుతున్న అభిమానేష్‌కి వైద్యం కొరకు. మద్యానికి బానిసైన భర్త మరియు అనారోగ్యంతో ఉన్న కొడుకుతో జీవిస్తున్న ఎల్లమ్మ ప్రభువులో బలపడటానికి. వితంతువైన జెమీలా తన బ్రతుకు కోసం జీవనోపాధిని వెతుక్కోవడానికి, రుక్మ మానసిక కుంగుబాటు నుండి విముక్తి పొందేందుకు.

## యెహోవా రాఫా – స్వస్థపరిచే దేవుడు

ఉత్తరాఖండ్‌లోని ముల్తాంగులర్‌లో విజయ్ అనే వ్యక్తి నోటి క్యాన్సర్‌తో బాధపడుతున్నాడు, గత ఆరు నెలలుగా సరిగ్గా మాట్లాడలేడు, తినలేడు లేదా నీరు త్రాగలేడు. అతని సోదరి అతనిని తన ఇంటికి తీసుకువచ్చి, అతని కోసం ప్రార్థించమని మా మిషనరీలను అభ్యర్థించింది. వారి ప్రార్థనల తరువాత, విజయ్ తన మాట్లాడే సామర్థ్యాన్ని తిరిగి పొందాడు. అతని కణితిని పూర్తిగా నయం చేయమని దేవుని ప్రార్థిస్తూనే ఉన్నాం.

28
సెప్టెంబర్
శనివారం

# ఆంధ్ర ప్రదేశ్

## కొత్తచెరువు

### దేశాయ్ దిలీప్ & లక్ష్మీబెన్

కొత్తచెరువు, బ్రాహ్మణపల్లి రీజియన్లలో సువార్త కరపత్రికలు పంపిణీ చేశారు. పెన్నకోట ప్రాంతానికి వెళ్లిన బృందం ద్వారా సువార్త పంచుకున్నారు. చర్చి పెద్దల శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించబడింది. ముత్యాలమ్మలకు మంచి ఉద్యోగం లభించింది.

ప్రభావతి మరియు తిరుపతి చర్చికి రాకుండా అడ్డుకునే కుటుంబ సభ్యులు పశ్చాత్తాపపడి మన ప్రభువైన యేసు ప్రేమను రుచి చూడాలని. సాయినగర్‌లో చర్చి నిర్మాణానికి అనువైన భూమిని సేకరించడానికి మరియు గ్రామస్తుల సహకారం కొరకు. ఆంజనేయుడి భూమిని కొందరు మోసగాళ్లు ఆక్రమించుకున్నందున వారి తిరిగి దానిని అప్పగించునట్లు. అనారోగ్యం మరియు వ్యతిరేకత కారణంగా చర్చికి హాజరుకావడం మానేసిన అంజప్ప మరియు నారాయణమ్మ తిరిగి చర్చికి తిరిగి రావడానికి.

## దామలచెరువు

### జాన్ డేవిడ్ రాజ్ (రిటైర్డ్) & జ్ఞానశేఖరి

మన విశ్వాసి పవిత్ర సాయి ఆవు తన కడుపులో ఉన్న దూడ చనిపోవడంతో కడుపు ఉబ్బిపోయినప్పుడు, అతను ప్రార్థించగా తల్లి ఆవు సురక్షితంగా ఉంది. అన్నమ్మ ఇంట్లో పాము ఉన్న స్థితిలో దేవుని కాపుదలను బట్టి. దివ్య తన మద్యపాన వ్యసనానికి గురైన భర్త కోసం ప్రార్థించినప్పుడు అతను తన చెడు అలవాటును విడిచిపెట్టాడు మరియు ఉద్యోగం కూడా పొందగలిగాడు. విశ్వాసి ఎస్తేరమ్మ నాలుకలో ఉన్న కణితి కాన్సర్ కాకుండా ప్రభువు కాపాడారు.

తలలో కణితిని తొలగించడానికి శస్త్రచికిత్స చేయడం వల్ల అతని శరీరం యొక్క ఒక వైపు పక్షవాతానికి గురైన శ్రీ గణేష్ కొరకు. మెర్సీ డేనియల్ ప్రసవం సమయంలో తన కోడలు చనిపోవడంతో విశ్వాసం నుండి వెనక్కి తగ్గింది, తిరిగి ప్రభువు వైపుకు వచ్చునట్లు. లావణ్య మరియు పవన్‌లకు మంచి క్రైస్తవ జీవిత భాగస్వాములు దొరకడం కొరకు. సుమలత దురాత్మ బారి నుండి విడుదల కొరకు. వెన్నుముక నొప్పి మరియు భయము నుండి అబ్రహం యొక్క వైద్యం కోసం, నీలావతి తన శరీరమంతా పుండ్లు నుండి స్వస్థత కొరకు. ప్రభువు శ్రీవాణి మరియు రెబెక్కలను పిల్లలతో ఆశీర్వదించడానికి.

29
సెప్టెంబర్
ఆదివారం

పుట్టిన రోజు
సుషాజిత సేనాపతి

## పలమనేరు

### పాల్ కుప్పుసామి & శైల

కొలసానాంపల్లి చర్చిలో జరిగిన యువజన శిబిరంలో పాల్గొన్న 30 మంది యువకులు. మిషనరీలకు మద్దతు ఇవ్వడానికి ప్రతి నెలా తమ దశమ భాగంలో కొంత భాగాన్ని ఇస్తానని వాగ్దానం చేసిన అప్పినపల్లి సమాజానికి చెందిన ఇద్దరు విశ్వాసులను బట్టి. అప్పినపల్లి చర్చిలో అంధ విశ్వాసి ఎస్తేర్‌కు కాలులో పెద్ద కురుపు నుండి ప్రార్థన ద్వారా వైద్యం పొందింది. డెంగ్యూ కారణంగా తెల్లరక్తకణాలు తీవ్రంగా క్షీణించడం వల్ల మరణం అంచున ఉన్న చంద్ర మరియు బాల కృష్ణన్ ప్రార్థనల కారణంగా అద్భుతం ద్వారా కోల ుకున్నారు.

వెనుకబడిన విశ్వాసులు మంజు, సుబ్రమణి, గంగమ్మ, ఆనంద్ మరియు వరలక్ష్మి ప్రభువు సహవాసానికి తిరిగి రావాలి. సెంగమ్మ భూమిని లాక్కోవాలని ప్రయత్నించే వారి కొరకు. మన మిషనరీల పనిని వ్యతిరేకించే బాస్కర్ రెడ్డి గారి కి పశ్చాత్తాపం కొరకు.

# తమిళనాడు

## మేచేరి

### ధర్మరాజ్ మార్ & మరియసెల్వి

సువార్త 4 గ్రామాలలో ప్రకటించబడింది. 1500 కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రార్థనలకు ప్రతిస్పందనగా దురాత్మ దాడుల నుండి తంగమ్మాళ్‌ను విడిపించాడు. తీవ్ర భారాలు మరియు మానసికంగా కృంగిపోయిన లక్ష్మి కుటుంబం ఆ స్థితి నుండి కోలుకుని ప్రశాంతంగా జీవిస్తున్నారు.

ప్రార్థించండి: సువార్త కరపత్రాలను చదివేవారి హృదయాలలో పరిశుద్ధాత్మ పనిచేయడానికి. శ్రీనివాసన్ మరియు ప్రియ పిల్లలతో ఆశీర్వదించబడాలి. మరియప్పన్, ముత్తులక్ష్మి, పుష్పరాజ్, తమిళన్, ధనలక్ష్మి, పళనిస్వామి, మురుగేశన్ మరియు ఆండియప్పన్ కుటుంబాల రక్షణ కోసం. శరణ్యకి తగిన ఉద్యోగం దొరుకునట్లు. మణి యేసును తన వ్యక్తిగత రక్షకునిగా అంగీకరించి తగిన జీవిత భాగస్వామిని కనుగొనగలగాలి.

## ప్రభువు ఆదుకునే హస్తం!!

తమిళనాడులోని వేప్పనపల్లి ఫీల్డ్‌కి చెందిన విశ్వాసి శ్రీ మునిరాజ్ కూతురు సత్య మరియు అతని కుమారుడు ఘోర బైక్ ప్రమాదానికి గురయ్యారు. వారిని ఐసీయూలో చేర్చారు. అయితే ప్రార్థనల కారణంగా వారు మంచి ఆరోగ్యంతో డిశ్చార్జ్ అయ్యారు. యేసు నామానికి మహిమ!

30
సెప్టెంబర్
సోమవారం

**పుట్టిన రోజు**
శ్రీమతి తుంపా చౌదరి ఓం ప్రకాష్

## అంచెట్టి

### డేవిడ్ నికెల్సన్ & ఐవీ

3 గ్రామాలలో ఫాలోఅప్ పరిచర్య సమర్థవంతంగా నిర్వహించబడింది. రాత్రంతా ఉపవాస ప్రార్థనలో 11 మంది పాల్గొన్నారు. దేవుడు విశ్వాసి గౌరమ్మను వాహన ప్రమాదం నుండి కాపాడాడు. కొత్త గ్రామాలలో సువార్త కోసం తెరిచిన తలుపుల ను బట్టి. మా విశ్వాసులకు మంచి ఆరోగ్యాన్ని బట్టి. వ్యవసాయం కొరకు ప్రభువు తగినంత వర్షపాతాన్ని అందించాడు.

రాబోయే జీసస్ ఫిల్మ్ స్క్రీనింగ్ మినిస్ట్రీ, కొత్త గ్రామాలలో సువార్త ప్రకటన, మహిళల సమావేశం, రాత్రిపూట ప్రార్థనలు సమర్థవంతంగా నిర్వహించడం కోసం. కర్ణాటకలోని ఉంసానహళ్లి, ఒతిపురం, అర్తకల్, పాసపట్టణ, సమందిపురా మరియు తమిళనాడులోని ఇందిరా నగర్, పయిల్‌కాడు, సింగోట్టై, మరియాలం మరియు వన్నత్తుపట్టి గ్రామాలలో సువార్త ప్రబలంగా ప్రకటించబడడానికి. మద్యానికి బానిసలైన రవి, అశోక్, సెల్వకుమార్, నాగరాజ్, రీగన్, మత్తు, సురేశ్బాబు, అనూష్, అప్పిదేవి, మువేంద్రన్‌ల విడుదల కొరకు.

## బైబిల్ అనువాదం

## వర్లీ అనువాద పరిచర్య

### అబ్రహాం & జి హేమ

యెషయా గ్రంథం నుండి మూడు అధ్యాయాలు అనువదించబడ్డాయి. 2వ సమూయేలు గ్రంథం నుండి 22 అనువాద అధ్యాయాలు ముద్రించబడ్డాయి. ఎస్తేరు మరియు ఆదిరకాండం పుస్తకాలలో కనిపించే ముఖ్యమైన సూత్రాలు అనువదించబడి ముద్రించబడ్డాయి. మత్తయి, మార్కు, అపోస్తలుల కార్యాలు అనువదించబడి మరియు ముద్రించబడ్డాయి.

2 సమూయేలు మరియు యెషయా అనువాదాల ప్రూఫ్ రీడింగ్ కోసం. బైబిల్ పఠన సహాయాల అనువాదాలు ప్రూఫ్ రీడింగ్ కొరకు. మన మిషనరీల మంచి ఆరోగ్యం కోసం.

## ఇంటిని నిర్మించువాడు ప్రభువే

హిమాచల్ ప్రదేశ్‌లోని బంగ్లీ గ్రామంలో నారాయణ సింగ్ అనే వ్యక్తి తన పొదుపు మొత్తాన్ని తీసుకుని ఇల్లు కట్టుకోవడం ప్రారంభించాడు. ఊరి సంప్రదాయం ప్రకారం ఇల్లు కట్టాలంటే గ్రామస్తులకు మద్యం పార్టీ పెట్టాలి. అయితే అలాంటి దుర్మార్గం చేయనని నారాయణ సింగ్ మద్యం సేవించేందుకు నిరాకరించాడు. ఇంటి నిర్మాణం ప్రారంభించిన రోజున గ్రామస్తులు ఎవరూ రాకపోవడంతో విశ్వాసుల ఐక్య ప్రార్థనతో ఇంటి నిర్మాణం ప్రారంభించాడు. ఆ ఇల్లు మధ్యలోనే ఆగిపోతుందని గ్రామస్తులు చెబుతుండగా, ఆ ఇంటి నిర్మాణం పూర్తి చేసేందుకు సహకరించి ప్రార్థనతో ప్రతిష్ట చేసి గ్రామస్థులకు తన సాక్ష్యాన్ని పంచుకున్నారు. దేవునికే మహిమ కలుగును గాక


అందుకు రాజుమిక్కిలి అల్పులైన
యీ నా సహోదరులలో ఒకనికి మీరు చేసితిరి
గనుక నాకు చేసితిరని నిశ్చయముగా
మీతో చెప్పుచున్నానని వారితో అనును. మత్తయి 25:40
FMPB వైజాగ్
కార్నివల్
7 సెప్టెంబరు 2024
శనివారం - ఉ॥ 9.00 నుండి రా॥ 8.00 గం॥ల వరకు
@
విశ్వనాథ్ స్పోర్ట్స్ క్లబ్
పోర్ట్ స్టేడియం, అక్కయ్యపాలెం మెయిన్ రోడ్,
విశాఖపట్నం 530016
ఆశీర్వాదముగా ఉండండి
ఆశీర్వదించబడండి
మాల్తో పిల్లల ప్రాథమిక విద్యకు సహకరించే సదుద్దేశంతో నిర్వహించబడే ఈ ఘనమైన కార్యక్రమంలో
వాలంటీర్లుగా మరియు స్టాల్స్ ఏర్పాటు చేసేవారిగా పాలుపంచుకొనండి. మరిన్ని వివరములకు సంప్రదించండి:
98852 26616, 98492 81666, 98483 49024, 0891-2703345






# మిషనరీ ప్రతిష్టాపన

దేవుని మహా కృప, మీ అందరి ప్రార్థనల ఫలితంగా 2024 జనవరి 28వ తేదిన (ఆదివారం) జరిగిన ఆరాధన కార్యక్రమంలో క్రైస్ట్ లూథరన్ చర్చి బలుసుముడి లో శ్రీమతి మెలోడీ  డింసోంటింగ్  అనే పశ్చిమ బెంగాల్‌లో కరెన్ డాగి మిషను ఫీల్డ్‌కు చెందిన మిషనరీని మరియు శ్రీమతి ఉంగ్ ధాంగ్ చిన్ లియోన్ అనే ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర భయాన్తాన్ మిషను ఫీల్డు కు చెందిన మిషనరీని పరిచర్యకై ప్రతిష్టించడం జరిగింది. శ్రీమతి మెలోడీ డింసోంటింగ్ గారికి భీమవరానికి చెందిన శ్రీమతి టిడికె మార్త రాజ్యం గారు మరియు  శ్రీమతి ఉంగ్ ధాంగ్ గారికి భీమవరానికి చెందిన శ్రీ. పి జె ఎస్ మార్టిన్ గారి కుటుంబం స్పాన్సర్స్‌గా ఉన్నారు. ఈ మిషనరీల  ప్రతిష్టాపన కార్యక్రమాన్ని గుంటూరుకు చెందిన రెవ. కె. ప్రశాంత్ కుమార్ గారు నిర్వహించారు. దాదాపు  200 మంది ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.

# 398 మిషనరీ ఆల్బం

సహో. ఏ. సెల్వరాజ్ గారు 1979 మార్చి 17వ తారీఖున తిరుచిరాపల్లి లో నివసించే క్యాథలిక్ కుటుంబమైన శ్రీ ఆంథోనీ సామి - శ్రీమతి మేరీ దంపతులకు జన్మించారు. వీరు 1997లో యేసుక్రీస్తుని తమ సొంత రక్షకునిగా అంగీకరించారు. పాఠశాలలో చదివే రోజుల్లో, సెల్వరాజ్ గారు దైవ పరిచర్యలో పాల్గొంటూ ఉన్నప్పటికీ, పాపపు అలవాట్లతో కొట్టుమిట్టాడుతూ ఉండేవారు. ఒకరోజు అక్కడి దైవ సేవకుడు ఇచ్చిన దైవవర్తమానంలోని మత్తయి 11: 28 ద్వారా దేవుడు మాట్లాడటంతో ఆయన ఎంతో చలించిపోయారు. ఆ రోజే ఆయన యేసుక్రీస్తుని తన సొంత రక్షకుడిగా అంగీకరించి, పరిశుద్ధ లేఖనాలు అనుసరిస్తూ సంఘానికి క్రమం తప్పకుండా హాజరవ్వ సాగారు. అలాగే ఆయన, స్థానిక పాస్టర్ గారిని నిత్యం వెన్నంటి నడుచుకుంటూ ఉండేవారు. ఆ సమయంలో ఆయన తన స్నేహితుల ద్వారా “స్నేహితుల సువార్తిక ప్రార్థన దళం” (ఎఫ్ఎంపిబి) గురించి, వారి కార్యకలాపాల గురించి తెలుసుకున్నారు. 2003లో ఆయన తన పిలుపుకు అనుగుణంగా ఎఫ్ఎంపిబిలో చేరి, మన అనుభవజ్ఞులైన మిషనరీ శ్రీ నవనిధర్ అన్నన్ గారితో కలిసి  సువార్త రథం పరిచర్యలో పాల్గొనే అవకాశాన్ని పొందారు. అలా ఆయన 4 సంవత్సరాలు పాటు ఉత్తర భారత దేశంలో సువార్త రథం పరిచర్యలో పాల్గొంటూ నశించిపోయే ఆత్మల పట్ల భారాన్ని పొందారు. పరిశుద్ధాత్మ దేవుని ప్రేరణకు స్పందిస్తూ ఆయన 2007 జూన్ 13వ తారీఖున ఎఫ్ఎంపిబిలో సంపూర్ణ కాల పరిచారకునిగా చేరారు. ఒక సంవత్సర శిక్షణానంతరం, ఆయన రాజస్థాన్ లోని వివిధ ప్రాంతాలలో దైవ పరిచర్య చేశారు.

సహోదరి సెల్వమ్మాళ్ గారు 1987 జూన్ 9వ తారీఖున నేవేలిలో నివసించే శ్రీ. తంగరాజ్ - శ్రీమతి లైలా మేరీ దంపతులకు పెద్ద కుమార్తెగా జన్మించారు.  ఉపాధ్యాయ శిక్షణ తీసుకుంటున్న సమయంలో వారి సంఘం వారు నిర్వహించిన ఒక ప్రార్థనా కూడికలో యేసుక్రీస్తును తన సొంత రక్షకునిగా అంగీకరించారు. ఆ తర్వాత ఆమె గౌరవ మొబలైజేషన్ కార్యదర్శి శ్రీ శేఖర్ మోర్రిస్ గారికి సహాయకురాలిగా ఉంటూ, ఒక సంవత్సరం పాటు  పరిచర్య చేశారు. అనంతరం 2008 జూన్ 11వ తారీఖున ఎఫ్ఎంపిబిలో సంపూర్ణ కాల పరిచారుకురాలిగా చేరారు. ఒక సంవత్సర శిక్షణానంతరం ఆమె గుజరాత్ రాష్ట్రంలోని సేలంబ పరిచర్యకు పంపబడ్డారు. సహోదరుడు సెల్వరాజ్, సహోదరి సెల్వమ్మాళ్ గార్ల వివాహం 2009 డిసెంబర్ 14వ తారీఖున జరిగింది. కుటుంబంగా వీరు రాజస్థాన్ రాష్ట్ర పీలీపంగన్ లో పరిచర్య చేయడం ప్రారంభించారు. ప్రస్తుతం వీరు రాజస్థాన్ లోని ఖైర్తాల్ దైవ పరిచర్య చేస్తున్నారు. దేవుడు ఈ కుటుంబాన్ని ఇద్దరు కుమారులతో ఆశీర్వదించారు. 2010 డిసెంబర్ 25న జన్మించిన సేరుబ మెల్బిన్ రాజ్ ప్రస్తుతం 9వ తరగతి చదువుతున్నాడు.  2014 జనవరి 23న జన్మించిన స్మిత్ మార్టిన్ రాజ్ 6వ తరగతి చదువుతున్నాడు. వీరిద్దరూ దోహ్నాపూర్ లో ఉన్న సంతోష విద్యాలయ లో విద్యాభ్యాసం చేస్తున్నారు. ఈ మిషనరీ కుటుంబాన్ని మీ ప్రార్థనల్లో జ్ఞాపకం చేసుకోండి.



సహో. ఏ. సెల్వరాజ్ &
శ్రీమతి సెల్వమ్మాళ్  కుటుంబం

# Wanted

**ARE YOU**

- HAVING THE BORN AGAIN EXPERIENCE?
- CALLED FOR MISSIONARY WORK?
- ENTHUSIASTIC TO ACHIEVE SOMETHING FOR GOD?
- HAVING +2 AS BASIC EDUCATIONAL QUALIFICATION?
- WITHIN 28 YEAR OF AGE, IF MAN, 24 YEARS, IF WOMAN?

*We cordially invite you to work with us as Field Missionaries, Teachers, Doctors, Nurses, Para Medical Staff, Engineers, Computer Operators, Journalists & Mobilization Missionaries.*

For further details:
The Secretary - HRD, FMPB 29, High School Road, Ambattur, Chennai 600 053.

**Ph: 8073130527 / Email. jebarajsamuel@fmpb.org / hrd@fmpb.org**

***Published by:*** S. John Berlin on behalf of Friends Missionary Prayer Band from 29, High School Road, Ambattur, Chennai 600 053. Tel. 044-2657 0404 E-mail: info@fmpb.org ***Printed by:*** Rasi Graphics (P) Ltd. No. 40, Peters Road, Royapettah, Chennai - 600014. ***Editor: S. John Berlin***